RNI TELTEL/2024/89620

నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDIA

ప్రచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 01, సంచిక 356, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -10, శనివారం - 05 - ఏప్రిల్ - 2025 , వెల రూ.5/-

ట్రంప్ పై ఐక్య పోరాటానికి సిద్ధమవుతున్న పెంగ్విన్ లు..

పెంగ్విన్ లు మాత్రమే నివసించే దీవిపైనా ట్రంప్ టాక్స్

మా వ్యాపారం వేరే చోటుకు మార్చుకుంటామని పెంగ్విన్ లు చెబుతున్నట్లు మీమ్

ఉక్రెయిన్ ప్రెసిడెంట్, కెనడా ప్రధానిలతో పోల్చుతూ వ్యంగ్యంగా పోస్టులు

తమిళనాడులో ఎలా అడుగుపెడతావో చూస్తాం

-రాజ్యసభలో నిర్మలాసీతారామన్ కు వార్నింగ్..!

వక్ఫ్ చట్ట సవరణ బిల్లు చర్చలో ఎంపీల మధ్య వాడీవేడీ సంవాదాలు

న్యూఢిల్లీ : రాజ్యసభలో వరకూ సాగిన వివాదాస్పద వక్ఫ్ చట్ట సవరణ బిల్లు చర్చలో ఎంపీల మధ్య వాడీవేడీ సంవాదాలు సాగాయి. ఇందులో వక్ఫ్ బిల్లుకు మద్దతుగా పలువురు కేంద్రమంత్రులు రాజ్యసభలో మాట్లాడారు. అలాగే వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ విపక్ష ఎంపీలు ఘాటుగా స్పందించారు. మిగతా..2లో

కంచ గచ్చిబౌలి భూముల వివాదంలో కీలక పరిణామాలు..

- కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సుప్రీంలో కీలక పరిణామాలు
- కంచ గచ్చిబౌలి భూ సమస్యల పరిష్కారం దిశగా ఈ కమిటీ
- చెట్ల తొలగింపు ఆపాలని సుప్రీం కోర్టు ధర్మాసనం ఆదేశించింది
- దాఖలైన కేసులో అన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాలు 30రోజుల్లో కమిటీలను ఏర్పాటు చేయాలి
- కంచ గచ్చి బౌలి సర్వే నంబర్ 25లోని 400 ఎకరాలు ప్రభుత్వానికి చెందాయి
- కమిటీలు ఏర్పాటు చేయకపోతే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగత బాధ్యత వహించాలి
- 400 ఎకరాల భూమిని సుప్రీంకోర్టు తీర్పు తర్వాత రెవెన్యూ నుంచి టీజీ ఐఐసీకి బదిలీ

సుప్రీం కోర్టు జోక్యంతో మంత్రులతో కమిటీ ఏర్పాటు..

హైదరాబాద్ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ పరిధిలో ఉన్న 400 ఎకరాల భూమును ఏపీఐఐసీకి అప్పగించే వ్యవహారంలో గురువారం కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. కంచ గచ్చిబౌలిలో జరిగిన పరిణామాలపై హైకోర్టు రిజిస్ట్రార్ ఇచ్చిన నివేదికతో తక్షణం చెట్ల తొలగింపు ఆపాలని సుప్రీం కోర్టు ధర్మాసనం ఆదేశించింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ భూముల వ్యవహారం మిగతా..2లో

ఎమ్మెల్సీగా నాగబాబు తొలి అధికారిక కార్యక్రమం...

పోటాపోటీగా నినాదాలు చేసిన టీడీపీ, జనసేన కార్యకర్తలు

- గొల్లప్రోలులో అన్న క్యాంటీన్ ప్రారంభించిన నాగబాబు
- ఫ్లెక్సీలో టీడీపీ నేత వర్మ ఫొటో లేకపోవడంతో టీడీపీ శ్రేణుల రచ్చ
- జై వర్మ, వర్మ నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదాలు

అమరావతి : జనసేన ఎమ్మెల్సీ నాగబాబు తన తొలి అధికారిక కార్యక్రమంలో పాల్గొన్నారు. పిఠాపురం నియోజకవర్గంలోని గొల్లప్రోలు మండలంలో మిగతా..2లో

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం.. ఉన్నతాధికారులతో భట్టివిక్రమార్క భేటీ

- చెట్ల తొలగింపు పనులను తక్షణం నిలిపివేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు
- ముగ్గురు మంత్రులతో కమిటీని ఏర్పాటు చేసిన ప్రభుత్వం
- భూముల వ్యవహారంపై ఉన్నతాధికారులతో భట్టివిక్రమార్క చర్చ

న్యూఢిల్లీ : కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చెట్ల తొలగింపు పనులను తక్షణమే నిలిపివేయాలని సుప్రీంకోర్టు ఆదేశించిన మిగతా..2లో

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ముందు డీఎంకేకు షాక్

న్యూఢిల్లీ : : తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ముందు నీట్ పరీక్ష విషయంలో డీఎంకే ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. నీట్ పరీక్ష నుంచి తమిళ నాడును నుంచి మినహాయించాలని గత కొన్నేళ్లుగా స్టాలిన్ సర్కారు డిమాండ్ చేస్తుంది. అయితే, తమిళనాడు పంపిన నీట్ వ్యతిరేక బిల్లును రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తిరస్కరించారు. ఈ విషయాన్ని సీఎం స్టాలిన్ రాష్ట్ర శాసనసభలో వెల్లడించారు. "ఈ అంశంపై తమిళనాడు సర్కారు అన్ని వివరణలు ఇచ్చినప్పటికీ.. నీట్ నుంచి మన రాష్ట్రాన్ని మినహాయించేందుకు కేంద్రం తిరస్కరిస్తోంది.

బంధాలు బలహీనపడ్డ వేళ...

మోదీతో భేటీ అయిన బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మొహమ్మద్ యూనస్

హసీనా దిగిపోయిన తర్వాత బలహీనపడ్డ భారత్-బంగ్లాదేశ్ బంధాలు

చైనా, పాకిస్థాన్ కు దగ్గరవుతున్న బంగ్లాదేశ్

బ్యాంకాక్ లో భేటీ అయిన మోదీ, యూనస్

న్యూఢిల్లీ : బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా గద్దె దిగిపోయిన తర్వాత భారత్-బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు పూర్తిగా దిగజారిపోయాయి. చైనా, పాకిస్థాన్ కు అనుకూలంగా బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మిగతా..2లో

నిరుద్యోగులకు న్యాయం చేసే ఏకైక ప్రభుత్వం.. ఇందిరమ్మ రాజ్యం



హైదరాబాద్ : యాదాద్రి పవర్ ప్లాంట్ లో ఇళ్ళు కోల్పోయిన వారికి శుక్రవారం టీజీజెన్కో లో ఉద్యోగ నియామక పత్రాలు అందించారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క . %పవర్ ప్లాంటులో ఇళ్ళు, భూములు కోల్పోయిన వారిని అన్ని విధాలా ఆదుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి , తాను బాగా ఆలోచించి.. అర్హులైన 112 మందికి నియామక పత్రాలు అందిస్తున్నామని అన్నారు.

తెలంగాణలో మళ్లీ అకాల వర్షాలు.. మంత్రి తుమ్మల కీలక ఆదేశాలు



హైదరాబాద్ : తెలంగాణలోని పలు జిల్లాల్లో అకాల వర్షాలు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పంటలను దెబ్బతీశాయని అధికారులు శుక్రవారం తెలిపారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను పొలాలను సందర్శించి వర్షాల వల్ల జరిగిన నష్టంపై నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. మార్కెట్ యార్డులకు రైతులు అమ్మకానికి తెచ్చిన ఉత్పత్తులను రక్షించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ శాఖను కోరారు. సేకరించిన నిల్వలను వెంటనే గిడ్డంగులకు తరలించాలని కూడా అధికారులను కోరారు. గురువారం ఉత్తర, దక్షిణ, మిగతా..2లో

తల్లిపై కేసు వేసిన కొడుకుగా, మేనల్లుడు, మేనకోడలు ఆస్తులు కాజేసిన మేనమామగా జగన్ నిలిచిపోతారు షర్మిల

- సరస్వతి పవర్ షేర్ల ఎంవోయూపై జగన్ సంతకాలు చేశారన్న షర్మిల
- సరస్వతి పవర్ షేర్లను విజయమ్మకు గిఫ్ట్ డీడ్ గా ఇచ్చాడని వెల్లడి
- తనకు ఒక్క ఆస్తి కూడా ఇవ్వలేదన్న షర్మిల

అమరావతి : తన సోదరుడు, వైసీపీ అధినేత జగన్ పై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సరస్వతి పవర్ షేర్ల ఎంవోయూపై జగన్ స్వయంగా సంతకాలు చేశారని చెప్పారు. ఇప్పటి వరకు ఒక్క ఆస్తి కూడా తనకు జగన్ ఇవ్వలేదని తెలిపారు. తమ తల్లి విజయమ్మకు సరస్వతి పవర్ షేర్లను జగన్ గిఫ్ట్ డీడ్ కింద ఇచ్చారని... ఇచ్చిన షేర్లు మళ్లీ తనకే కావాలని పట్టుబడుతున్నారని మండిపడ్డారు.

పది నెలల్లోనే ఇళ్ల పట్టాల హామీని నిలబెట్టుకున్నా...

సులభంగా పరిష్కరించే ప్రభుత్వ భూములను మొదటి విడతగా అందిస్తాం

నన్ను గెలిపించిన మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుంటానన్న మంత్రి

నియోజకవర్గ ప్రజల కోసం 26 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడి

ఏప్రిల్ 13న వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన

సరిగ్గా ఏడాది తర్వాత ప్రారంభోత్సవం చేస్తామని హామీ

అమరావతి : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రజా ప్రభుత్వం ఏర్పడిన పది నెలల్లోనే నిలబెట్టుకున్నట్లు మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం మంగళగిరిలో నిర్వహించిన 'మన ఇల్లు- మన లోకేశ్' కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. పేదలకు ఇళ్ల పట్టాలు అందజేసిన మిగతా..2లో

ట్రంప్ పై ఐక్య పోరాటానికి సిద్ధమవుతున్న పెంగ్విన్ లు..

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ ల దెబ్బకు పెంగ్విన్ లు వలస వెళుతున్నాయట.. ఇంతే సి పన్నులు వేస్తే తమ వ్యాపారం ఏంకావాలని ఆందోళన చెందుతున్నాయని, తమ వ్యాపారాలను వేరే ఎక్కడికైనా తరలిస్తామని ట్రంప్ తో తెగేసి చెప్పాయట. తాజాగా సోషల్ మీడియాలో వైరల్ గా మారిన మీమ్ లలో ఇదొకటి. ట్రంప్ టారిఫ్ లపై మీమర్స్ ఇలా ఫన్నీ మీమ్ లతో వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. ఇటీవల రష్యాతో యుద్ధం నిలువరించేలా చూడాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ను ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ కలిసిన విషయం తెలిసిందే. అయితే, ఆ సమావేశం రసాభాసగా మారింది. తాము ఆయుధాలు, క్షిపణులు అందించి సహాయం చేసినా జెలెన్ స్కీ అమెరికన్లకు ఒక్కసారి కూడా ధన్యవాదాలు చెప్పలేదని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ విమర్శించారు. ఈ విషయాన్ని టారిఫ్ లకు అన్వయిస్తూ.. ట్రంప్, వాన్స్ లతో పాటు కుర్చీలో కూర్చున్న పెంగ్విన్ తో ఓ మీమ్ క్రియేట్ చేశారు. ట్రంప్ తో భేటీకి సదరు పెంగ్విన్ సూట్ వేసుకుని వెళ్లినా టారిఫ్ లు విధించారంటే బహుశా ఆ పెంగ్విన్ అమెరికన్లకు థ్యాంక్స్ చెప్పలేదేమోనంటూ సెటైర్ వేశారు.ప్ప

పెంగ్విన్ ల ప్రస్తావన ఎందుకంటే..?

ఆస్ట్రేలియా ఆధీనంలో ఉన్న మెక్ డొనాల్డ్స్ దీవిలో కేవలం పెంగ్విన్ లు మాత్రమే నివసిస్తున్నాయి. గత ఇరవై ఏళ్లలో ఆ దీవికి ఎవరూ వెళ్లలేదు. అలాంటి ప్రాంతానికి కూడా టారిఫ్ లు వర్తిస్తాయని ట్రంప్ చెప్పారట. ఆ దీవి ఆస్ట్రేలియాకు చెందినది కాబట్టి 10 శాతం పన్ను చెల్లించాల్సిందేనని ఆయన అన్నారు. దీంతో మీమర్లు సోషల్ మీడియాలో ట్రంప్ పై విమర్శలు గుప్పిస్తున్నారు. పెంగ్విన్ లు అన్నీ ఐక్యంగా ట్రంప్ పై పోరాటానికి సిద్ధమవుతున్నట్లు మీమ్ లు తయారుచేసి సోషల్ మీడియాలో పెడుతున్నారు.

తమిళనాడులో ఎలా అడుగుపెడతావో చూస్తాం

మొదటి పేజి తరువాయి

ఇదే క్రమంలో తమిళనాడుకు చెందిన ఇద్దరు ఎంపీల మధ్య వాగ్వాదం ఉద్రిక్తతలకు కారణమైంది. తమిళనాడుకు చెందిన ఎండీఎంకే పార్టీ ప్రధాన కార్యదర్శి వైగో వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా గళం విప్పారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అంతకు ముందు చేసిన ప్రసంగంలో వక్ఫ్ బిల్లుకు మద్దతుగా చేసిన వ్యాఖ్యలపై వైగో మండిపడ్డారు.ఈ క్రమంలోనే ఆయన వక్ఫ్ బిల్లుకు మద్దతిచ్చి తమిళనాడులో ఎలా అడుగు పెడతారో చూస్తామంటూ నిర్మలా సీతారామన్ ను తీవ్రస్థాయిలో హెచ్చరించారు. దీంతో సభలో ఉద్రిక్త వాతావారణం ఏర్పడింది. దీనిపై వెంటనే నిర్మలా సీతారామన్ ఘాటుగా స్పందించారు. తమిళనాడులో ఎలా అడుగుపెడతారంటూ నన్నే హెచ్చరిస్తారా అంటూ ఎండీఎంకే ఎంపీ వైగోపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వార్నింగ్ లు తనను అడ్డుకోలేవంటూ కౌంటర్ ఇచ్చారు. వైగో చేసిన వ్యాఖ్యల్ని వెనక్కి తీసుకోవాలని, వాటిని సభా రికార్డుల నుంచి తొలగించాలని రాజ్యసభ ఛైర్మన్ జగ్ దీప్ ధన్ కర్ ను నిర్మల కోరారు. అయితే ధన్ కర్ మాత్రం వక్ఫ్ బిల్లుపై ఆయన మీ నుంచి హామీ కోరుతున్నారని ఆమెకు నచ్చజెప్పారు. దీంతో నిర్మలా సీతారామన్ కాసేపటికి శాంతించారు.

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం.. ఉన్నతాధికారులతో భట్టివిక్రమార్క భేటీ

మొదటి పేజి తరువాయి

నేపథ్యంలో, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు. పాల్గొన్నారు ఈ భూ వివాదాన్ని పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముగ్గురు మంత్రులతో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) ఎగ్జిక్యూటివ్ కమిటీ, విద్యార్థుల ప్రతినిధులు, జాయింట్ యాక్షన్ కమిటీ, సివిల్ సొసైటీ గ్రూపులు సహా భాగస్వాములైన ప్రతి ఒక్కరితోనూ చర్చిస్తుంది. కమిటీలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సభ్యులుగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే మల్లు భట్టివిక్రమార్క ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు.

ఎమ్మెల్సీగా నాగబాబు తొలి అధికారిక కార్యక్రమం... పోటాపోటీగా నినాదాలు చేసిన టీడీపీ, జనసేన కార్యకర్తలు

మొదటి పేజి తరువాయి

ఆయన పర్యటించారు. గొల్లప్రోలు మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అన్న క్యాంటీన్ ను నాగబాబు ప్రారంభించారు. అన్న క్యాంటీన్ ప్రారంభం సందర్భంగా అక్కడ కొంత ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. టీడీపీ, జనసేన కార్యకర్తలు పోటీపోటీగా నినాదాలు చేశారు. జై వర్మ అంటూ టీడీపీ శ్రేణులు, జై జనసేన అంటూ జనసేన శ్రేణులు నినదించాయి. అన్న క్యాంటీన్ దగ్గర ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో టీడీపీ నేత వర్మ ఫొటో లేదు. దీంతో ఆయనకు మద్దతుగా టీడీపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఎవరి పార్టీ జెండాలతో ఆ పార్టీ కార్యకర్తలు హడావుడి చేశారు. మరోవైపు ఈ కార్యక్రమానికి వర్మను ఆహ్వానించినప్పటికీ ఆయన దూరంగా ఉన్నారు. వేరే కార్యక్రమాలు ఉండటం వల్ల క్యాంటీన్ కార్యక్రమానికి తాను రావడం లేదని వర్మ తెలిపారు. మరోవైపు కార్యక్రమం ముగిసిన తర్వాత నాగబాబు కారు ఎక్కుతుండగా... జై వర్మ, వర్మ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ టీడీపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. అయితే, నాగబాబు ఇవేమీ పట్టించుకోకుండా వెళ్లిపోయారు.

నిరుద్యోగులకు న్యాయం చేసే ఏకైక ప్రభుత్వం.. ఇందిరమ్మ రాజ్యం

మొదటి పేజి తరువాయి

అదేవిధంగా ఆర్థికశాఖలో వర్క్స్ అండ్ అకౌంట్స్ లో 51 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఒక ముఖ్య సందేశాన్ని అభ్యర్థులకు తెలపమన్నారని.. అది ఏమిటంటే, తెలంగాణ ఉద్యమంలో ముందుండి కొట్లాడిన విద్యార్థులకు, నిరుద్యోగులకు సరైన న్యాయం చేయడానికే ఇందిరమ్మ రాజ్యం ఉందని సీఎం అన్నట్టు తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఒక్క ఏడాదిలోనే 59 వేల నియామక పత్రాలు ఇచ్చింది తామేనని తెలియజేశారు. ఉద్యోగ నోటిఫికేషన్ల ద్వారా మాత్రమే కాకుండా నిరుద్యోగ యువతీ యువకుల సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ కోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశ పెట్టిన ఘనత తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వానిది పేర్కొన్నారు. రాజీవ్ యువ వికాసం ద్వారా లక్షలాది మంది నిరుద్యోగులకు ఆర్థిక చేయూత అందించేందుకు రూ.6000 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు తెలిపారు. అంతేకాకుండా ప్రైవేట్ కంపెనీలు, ఐటీ సెక్టార్లలో లక్షలాది ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. హైటెక్ సిటీకి పునాది వేసింది నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి, రాజీవ్ గాంధీ అని.. ఇప్పుడు ఈ ప్రాంతం లక్షలాది ఉద్యోగాల కల్పనకు నెలవైందని భట్టి విక్రమార్క తెలియజేశారు.

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ముందు డీఎంకేకు షాక్

మొదటి పేజి తరువాయి

ఇది దక్షిణాది రాష్ట్రాన్ని అవమానించడమే. అయితే, వారు (కేంద్రం) మన అభ్యర్థనను తిరస్కరించొచ్చు కానీ.. మన పోరాటాన్ని ఆపలేరు. ఈ నిర్ణయాన్ని సవాల్ చేసేందుకు చట్టబద్ధమైన న్యాయ మార్గాలను వెతుకుతాం. న్యాయ నిపుణులను సంప్రదిస్తాం" అని స్టాలిన్ అసెంబ్లీలో తెలిపారు. తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకోవడానికి అఖిలపక్ష సమావేశం కోసం స్టాలిన్ పిలుపునిచ్చారు. దీనిపై సమగ్రంగా చర్చించేందుకు ఏప్రిల్ 9న అఖిలపక్ష భేటీ నిర్వహిస్తామన్నారు.

నీట్ వివాదం

మరోవైపు, నీట్ పరీక్ష కారణంగా తమిళనాడులో విద్యార్థుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తంచేస్తోంది. ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయస్థాయిలో నిర్వహించే అర్హత పరీక్ష నీట్ పరిధి నుంచి తమిళనాడును శాశ్వతంగా మినహాయించాలంటూ అక్కడి ప్రభుత్వం ఓ బిల్లును తీసుకొచ్చింది. ధనిక కుటుంబాలకు చెందిన విద్యార్థులు పరీక్షలో ఉత్తీర్ణత సాధించడానికి అవసరమైన ఇంటెన్సివ్ కోచింగ్, ప్రిపరేషన్‌ను తీసుకోగలరు. దీని వల్ల వారికి ప్రయోజనం ఉంటుంది. కానీ, 12వ తరగతి మార్కులను అడ్మిషన్ ప్రమాణాలుగా తీసుకోవడం వల్ల సామాజిక న్యాయం జరుగుతుందని తమిళనాడు రాష్ట్రం వాదిస్తోంది. ఈ బిల్లును ఇప్పటికే 2021, 2022లో రెండుసార్లు తమిళనాడు అసెంబ్లీ ఆమోదించింది. ఆ తర్వాత గవర్నర్‌కు పంపగా.. పలుమార్లు తిరస్కరణకు గురైంది. దీంతో బిల్లులో కొన్ని మార్పులు చేసి రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించారు. మరోవైపు, నీట్ కు వ్యతిరేకంగా తమిళనాడు మాత్రమే కాదు.. పశ్చిమబెంగాల ప్రభుత్వం కూడా గళమెత్తింది. గతేడాది జులైలో నీట్ పరీక్షకు వ్యతిరేకంగా తీర్మానం తీసుకొచ్చింది.

కంచ గచ్చిబౌలి భూముల వివాదంలో కీలక పరిణామాలు..

మొదటి పేజి తరువాయి

అనూహ్య మలుపు తిరిగింది. సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవడం, మూడ్రోజుల్లో వంద ఎకరాల్లో చెట్లను నరికి వేశారనే నివేదిక నేపథ్యంలో సుప్రీం కోర్టు ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. కోర్టు ధిక్కరణకు పాల్పడినట్టు తేలితే చీఫ్ సెక్రటరీ జైలుకు వెళ్లాల్సి ఉంటుందని ధర్మాసనం హెచ్చరించింది.

సుప్రీం కోర్టులో లేవనెత్తిన న్యాయవాది..

సుప్రీం కోర్టులో అటవీ పర్యావరణ అంశాలకు సంబంధించిన గోదా వర్మన్ తిరుమల్ పాడ్ కేసులో సుప్రీం కోర్టుకు విచారణలో అమికస్ క్యూరీగా వ్యవహరిస్తున్న సీనియర్ అడ్వకేట్ పరమేశ్వరన్.. కంచగచ్చిబౌలి భూముల వ్యవహారంపై పత్రికల్లో వస్తున్న కథనాలను జస్టిస్ గవాయి, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం ఎదుట ప్రస్తావించారు. పర్యావరణ విధ్వంసం, చెట్ల తొలగింపును కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో సాయంత్రం మూడున్నరలోగా ఈ వ్యవహారంపై పూర్తి నివేదిక ఇవ్వాలని తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్‌ను సుప్రీం కోర్టు ఆదేశించింది. సాయంత్రానికి నివేదిక సుప్రీం కోర్టుకు చేరింది. హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన ఫోటోలు, చెట్ల నరికివేతపై విద్యార్థుల ఆందోళనలు, చెట్ల నరికివేత ఫోటోలను పరిశీలించిన ధర్మాసనం తక్షణం చెట్లు నరకడాన్ని ఆపాలని ఆదేశించింది. ఒక్క చెట్టు నరికినా పర్యావసానాలు తీవ్రంగా ఉంటాయని తెలంగాణ ప్రభుత్వాన్ని ధర్మాసనం హెచ్చరించింది.

ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరి..

కంచ గచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీం కోర్టులో జరిగిన పరిణామాలతో ప్రభుత్వం తదుపరి కార్యాచరణ కోసంమంత్రుల బృందంతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా ప్రకటించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు.కంచ గచ్చిబౌలి భూ సమస్యల పరిష్కారం దిశగా ఈ కమిటీ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కార్యనిర్వాహక కమిటీతో, జేఏసీ మరియు పౌర సమాజ సమూహాలతో, విద్యార్థుల ప్రతినిధి బృందంతో, అలాగే సంబంధిత స్టేక్ హోల్డర్లు అందరితోనూ సంప్రదింపులు జరుపుతుందని ముఖ్యమంత్రి గారు లో పేర్కొన్నారు.

తెలంగాణ ప్రభుత్వ కోర్టు ధిక్కరణ..

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వ వ్యవహారం కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందని సీనియర్ న్యాయవాది గోపాల్ శంకర్ నారాయణన్ కోర్టుకు వివరించారు. హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన నివేదిక ధర్మాసనం ముందుకు వచ్చిన సమయంలో తెలంగాణ ప్రభుత్వ తీరును కోర్టు దృష్టికి తీసుకు వెళ్లారు. అటవీ హక్కుల చట్టం 1980కు చేసిన సవరణల్ని సవాలు చేస్తూ దాఖలైన కేసులో అన్ని

రాష్ట్రాల్లో ప్రభుత్వాలు 30రోజుల్లో కమిటీలను ఏర్పాటు చేయాలని ఈ ఏడాది మార్చి 4 సుప్రీం కోర్టు ఆదేశించింది. తెలంగాణలో మాత్రం కమిటీ ఏర్పాటు కాలేదని కమిటీ ఏర్పాటయ్యాక ఆర్నెల్లలో గోదావర్మన్ కేసును అనుసరించి అటవీ ప్రాంతాలను గుర్తించాల్సి ఉంటుందని కమిటీ ఏర్పాటు చేయక ముందే చెట్ల నరికివేత కుట్రలో భాగమని గోపాల్ శంకర్ నారాయణన్ పేర్కొన్నారు.

న్యాయమూర్తి ఆగ్రహం..

కమిటీలు ఏర్పాటు చేయకపోతే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగత బాధ్యత వహించాలని సూచించినా పట్టించుకోలేదని కోర్టుకు వివరించారు. దీనిపై జస్టిస్ గవాయ్ తెలంగాణ ప్రభుత్వ తీరుపై తీవ్రంగా స్పందించారు. ఈ విషయం నిజమని తేలితే సీఎస్ చెరువు పక్కన తాత్కాలికంగా నిర్మించే జైలుకు వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. తెలంగాణలో దాఖలైన పిల్‌ను సుప్రీం కోర్టుకు బదిలీ చేయాలని సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి కోరగా కంచ గచ్చిబౌలి భూముల విచారణ సుప్రీం కోర్టు చేపట్టిందని, పిల్ బదిలీ చేసినా, చేయకపోయినా సుప్రీంలో విచారణ జరుగుతుందని చెప్పారు.

అది ప్రభుత్వ భూమేనంటోన్న సర్కారు..

కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని ఇటీవల టీజీఐఐసీకి ప్రభుత్వం అప్పగించగా.. అక్కడ అభి వృద్ధి పనులకు ఆ సంస్థ శ్రీకారం చుట్టడంతో విద్యార్థులు ఆందోళనలు ప్రారంభించారు. 1975లో సెంట్రల్ యూనివర్శిటీకి కంచ గచ్చిబౌలిలో ప్రభుత్వ భూమిని కేటాయించారు. కానీ భూ యాజమాన్య హక్కులు వర్సిటీకి బదిలీ చేయలేదు. రెవెన్యూ, అటవీ రికార్డుల ప్రకారం.. సర్వే నంబరు 25లోని భూమిని ఏనాడూ అటవీ భూమిగా వర్గీకరించలేదని ఆ భూమి ఎప్పుడూ యూనివర్శిటీలో అంత ర్భాగం కాదని ప్రభుత్వం చెబుతోంది. గతంలో ఉన్న వివాదంపై హైకోర్టు తీర్పు అనంతరం.. ప్రభుత్వం ఆ భూమిని టీజీఐ ఐసీ అభ్యర్థన మేరకు ఆ సంస్థకు కేటాయించినట్టు పేర్కొంటోంది. ఈ వాదనను విద్యార్థులతో పాటు విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యా దులు కూడా చేశారు. దీంతో కేంద్ర అటవీశాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని నివేదిక కోరింది. గురు వారం సుప్రీంకోర్టు కూడా ఈ భూముల్లో చెట్ల నరి కివేత సహా అన్ని పనులను తక్షణం నిలిపివేయాలని ఆదేశించింది.

యూనివర్సిటీ పరిధిలోనే భూమి..

సెంట్రల్ యూనివర్శిటీ భూమి ఏర్పాటై ఐదు దశాబ్దాలు గడుస్తోంది. ఇప్పటికీ భూమిని ఆ విశ్వవిద్యాలయం పేరుతో బదలాయించలేదు. ప్రస్తుతం కంచ గచ్చిబౌలి భూముల వివాదంతో ఈ అంశం తెరపైకి వచ్చింది. యూనివర్శిటీ ప్రారంభమైనప్పుడు 1975 లో సుమారు 2300 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. ప్రభుత్వం భూమి కేటాయించడంతో యూనివర్సిటీ పేరుతో రిజిస్ట్రేషన్ లేకపోయినా ఎలాంటి సమస్య ఉండదని భావించారని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఆ తర్వాత కాల క్రమేణా విశ్వవిద్యాలయం చుట్టూ ఎనిమిది కిలోమీటర్ల మేర ప్రహరీ కూడా నిర్మించారు. వివాదాస్పద 400 ఎకరాలతో పాటు విశ్వవిద్యాలయం ఉన్న మొత్తం భూములన్నీ ఇప్పటికీ ప్రభుత్వ అధీనంలోనే ఉన్నాయి. 2004 ఫిబ్రవరిలో జిల్లా కలెక్టర్ ఉత్త ర్వుల మేరకు 534 ఎకరాల 24 కుంటలు శేరిలింగంపల్లి మండల కార్యాలయ అధికారికి హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం నుంచి బదలాయింపు జరిగినట్లు రికార్డు చేశారు. ఇందులో యూనివర్సిటీ రిజిస్ట్రార్ సంతకం చేశారు.

ఐఎంజీకి కేటాయించి వెనక్కి తీసుకుని..

అంతకు ముందే ఐఎంజి ఇండ్ భారత్ సంస్థకు క్రీడల్ని ప్రోత్సహించడానికి ఈ భూముల్ని కేటా యించారు. 2004లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం ఓడిపోయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. వైఎస్ ప్రభుత్వం 2006లో ఐఎంజీకి చేసిన భూ కేటాయింపును రద్దు చేయడంతో వివాదం కోర్టులకె క్కింది. గత ఏడాది సుప్రీంకోర్టు తీర్పు తర్వాత.. కంచ గచ్చి బౌలి సర్వే నంబర్ 25లోని 400 ఎకరాలు ప్రభుత్వానికి చెందాయి. కోర్టు తీర్పుతో ఆ భూమి ప్రభుత్వపరమైంది కాబట్టి విశ్వవిద్యాలయానికి ఎలాంటి సంబంధం లేదని, వర్సిటీలో ఉన్న భూమిని తాము తీసుకోవడం లేదని ప్రభుత్వం చెబుతోంది. చంద్రబాబు హయంలో ఐఎంజీకి కేటాయించిన భూముల్ని వైఎస్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని, అదే కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని వేలం వేయడానికి చూస్తోందని విపక్షాలు విమర్శిస్తున్నాయి.

ఇప్పటికే రుణాలు తీసుకున్నారు

కంచ గచ్చిబౌలిలో ఉన్న 400 ఎకరాల భూమిని సుప్రీంకోర్టు తీర్పు తర్వాత రెవెన్యూ నుంచి టీజీ ఐఐసీకి బదిలీ చేశారు. తర్వాత ఈ భూమిని హామీగా చూపించి పారిశ్రామి కాభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడానికి టీజీఐఐసీ, రూ.10 వేల కోట్ల రుణం తీసుకుంది. మార్కెట్లో బాండ్లు విడుదల చేసి అంతర్జా తీయ, జాతీయ బ్యాంకులు, ఇతర ఆర్థికసంస్థల నుంచి రుణాలు తీసుకుని ఈ భూమిని సెక్యూరిటీగా పెట్టడంతోపాటు, గత యఏడాది డిసెంబరు నుంచి ఈ రుణా నికి వడ్డీ కూడా చెల్లిస్తున్నారు. ఈ నిధులతోనే పారిశ్రామిక మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని భావించింది.

బంధాలు బలహీనపడ్డ వేళ...

మొదటి పేజి తరువాయి

మొహమ్మద్ యూనస్ స్టాండ్ తీసుకున్నారనే ప్రచారం పెద్ద ఎత్తున సాగుతోంది. ఈ నేపథ్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీతో యూనస్ భేటీ అయ్యారు. బ్యాంకాక్ లో జరుగుతున్న బిమ్ స్టెక్ సమ్మిట్ సందర్భంగా వీరిద్దరూ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వీరితో పాటు విదేశాంగ మంత్రి జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ కూడా ఉన్నారు. బంగ్లాదేశ్ పాలనా బాధ్యతలను యూనస్ తీసుకున్న తర్వాత మోదీ-యూనస్ ల మధ్య సమావేశం జరగడం ఇదే తొలిసారి. చైనాకు బంగ్లాదేశ్ దగ్గరవుతున్న సమయంలో జరిగిన ఈ భేటీ అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. యూనస్ ఇటీవలి చైనా పర్యటన సందర్భంగా చేసిన వ్యాఖ్యలు భారత్ కు ఆగ్రహం తెప్పించాయి. భారత్ లోని ఈశాన్య రాష్ట్రాలకు సముద్ర తీరం లేదని... సముద్రానికి వారు చేరుకునే అవకాశం లేదని చెప్పారు. బంగాళాఖాతం తీర ప్రాంతం బంగ్లాదేశ్ కు ఉందని... చైనా తన కార్యకలాపాలను విస్తృత పరుచుకోవడానికి బంగ్లాదేశ్ అనువైన దేశమని అన్నారు. యూనస్ వ్యాఖ్యలపై అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఈశాన్య రాష్ట్రాలు చికెన్ నెక్ కారిడార్ ద్వారా మిగిలిన భారత్ భూభాగంతో కనెక్ట్ అయి ఉన్నాయని చెప్పారు. ఈ రాష్ట్రాలకు రైలు, రోడ్ కనెక్టివిటీని మరింత పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో రవాణా వ్యవస్థను మెరుగు పరచడం అంత ఈజీ కాదని... ఎన్నో ఇంజినీరింగ్ సమస్యలు ఉన్నాయని... కానీ, చిత్తశుద్ధితో దేన్నైనా సాధించవచ్చని చెప్పారు. యూనస్ చేసిన వ్యాఖ్యలను తేలికగా తీసుకోకూడదని... ఆయన వ్యాఖ్యల వెనుక సుదీర్ఘమైన అజెండా ఉందని అభిప్రాయపడ్డారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో మోదీతో యూనస్ సమావేశం ఆసక్తికరంగా మారింది.

తల్లిపై కేసు వేసిన కొడుకుగా, మేనల్లుడు, మేనకోడలు ఆస్తులు కాజేసిన మేనమామగా జగన్ నిలిచిపోతారు షర్మిల

మొదటి పేజి తరువాయి

విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. కన్నతల్లిపై కేసు వేసిన కొడుకుగా, మేనల్లుడు, మేనకోడలు ఆస్తులు కాజేసిన మేనమామగా జగన్ చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డివంటి వారిద్దం కుని తమపై నిందలు వేశారని విమర్శించారు. జగన్ కు పెట్టుని అఆత్మీయులకన్నా ఆస్తులే ముఖ్యమనుకుంటున్నానని చెప్పారు. జగన్ కు విశ్వసనీయత ఉందో? లేదో? వైసీపీ వాళ్లు ఆలోచించాలని సూచించారు. జగన్ ద్వంద్వ వైఖరి మరోసారి బయటపడిందని షర్మిల అన్నారు. వక్ఫ్ బిల్లులో డబుల్ స్టాండర్డ్స్ చూపించారని విమర్శించారు. ఎన్డీయేకు బలం ఉన్న లోక్ సభలో బిల్లును వ్యతిరేకించి... కీలకమైన రాజ్యసభలో మాత్రం అనుకూలంగా ఓటు వేసిందని మండిపడ్డారు. జగన్ సూచనలతో రాజ్యసభలో వైసీపీ ఎంపీలు బిల్లుకు మద్దతు తెలిపారని చెప్పారు. జగన్ తీరును జాతీయ మీడియా ఎండగడుతోందని అన్నారు.

తెలంగాణలో మళ్లీ అకాల వర్షాలు.. మంత్రి తుమ్మల కీలక ఆదేశాలు

మొదటి పేజి తరువాయి

మధ్య తెలంగాణలోని అనేక జిల్లాల్లో ఉరుములు, వడగళ్ల వాన, ఈదురుగాలులు విధ్వంసం సృష్టించాయి. వేర్వేరు సంఘటనల్లో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. గురువారం మధ్యాహ్నం ప్రారంభమైన ఈదురుగాలులు, పిడుగులతో కూడిన వర్షాలు రాత్రి వరకు కొనసాగాయి. హైదరాబాద్, పరిసర జిల్లాల్లో సాధారణ జన జీవనాన్ని ప్రభావితం చేశాయి. భారీ వర్షం లోతట్టు ప్రాంతాలు, రోడ్లను ముంచెత్తింది, వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. నగరంలోని అనేక చోట్ల ఈదురుగాలులు వీచాయి. నాగర్ కర్నూల్ జిల్లాలో పిడుగుపాటుకు ఇద్దరు వ్యవసాయ కార్మికులు మరణించారు. జోగులాంబ గద్వాల్ జిల్లాలో పిడుగుపాటుకు ఇద్దరు మరణించినట్లు సమాచారం. సిద్దిపేట జిల్లాలో గోడ కూలి ఒకరు మృతి చెందారు. మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి నీరు ప్రవేశించింది. బలమైన గాలులకు గడ్డి, తగరపు పైకప్పులు ఎగిరిపోయాయి. మహబూబాబాద్ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో మొక్కజొన్న పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. రాష్ట్ర ప్రభుత్వం తమకు సహాయం చేయాలని బాధిత రైతులు డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో మామిడి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. నిజామాబాద్ జిల్లాలోని అనేక ప్రాంతాల్లో ఉరుములతో కూడిన వర్షంతో వరి పంటలు దెబ్బతిన్నాయి. ములుగు, వికారాబాద్, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లాల్లో కూడా పంటలు దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో నెల రోజుల కంటే తక్కువ కాలంలో అకాల వర్షాలు పంటలను దెబ్బతీయడం ఇది రెండోసారి. గురువారం కురిసిన భారీ వర్షాల కారణంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని మూసీ నదికి వరదలు వచ్చాయి. భీమలింగం సమీపంలోని లో-లెవల్ వంతెనపై నీరు ప్రవహిస్తోంది. నదిపై హై-లెవల్ వంతెన నిర్మించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. వలిగొండ మండలం సంగం గ్రామానికి, భువనగిరి మండలం బొల్లేపల్లెకు వాహనాలు, ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మరోవైపు హైదరాబాద్ సహా పలు జిల్లాలకు భారత వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ ప్రకటించింది. ఇవాళ మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో.ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, జనగారెడ్డి, హైదరాబాద్, హైదరాబాద్, ఎమ్ఎడ్గారెడ్డి, కొమరం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురు గాలులు (30-40 కి.మీ.) కురిసే అవకాశం ఉంది. గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుండి 3 డిగ్రీలు తగ్గే అవకాశం ఉంది, ఆ తర్వాత రాబోయే మూడు రోజుల్లో క్రమంగా 2 నుండి 3 డిగ్రీలు పెరుగుతాయి.

పది నెలల్లోనే ఇళ్ల పట్టాల హామీని నిలబెట్టుకున్నా...

మొదటి పేజి తరువాయి

అనంతరం స్థానికులను ఉద్దేశించి మాట్లాడారు. తనను అత్యధిక మెజారిటీతో గెలిపించిన మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని పనిచేస్తానని లోకేశ్ చెప్పారు. నియోజకవర్గంలో 26 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. మంగళగిరి ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నట్లు లోకేశ్ చెప్పారు. సూపర్ సిక్స్ హామీలతో పాటు మంగళగిరి ప్రజలకు తాను ప్రత్యేకంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చే పనిలో ఉన్నట్లు తెలిపారు. ఏప్రిల్ 13న వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేసి, వచ్చే ఏడాది సరిగ్గా అదే తేదీన ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. 'ఎన్టీఆర్ సంజీవని' పేరుతో మంగళగిరి, తాడేపల్లిలో క్లినికలు ఏర్పాటు చేసిన విషయం గుర్తుచేశారు. దుగ్గిరాలలో మొబైల్ క్లినిక్ పెట్టి ఉచిత చికిత్సతో పాటు మందులు అందిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో నీటి సమస్య ఉన్న చోట ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నామని వివరించారు. నిరుపేదలకు తోపుడు బండ్లు, మహిళలకు కుట్టుమిషన్లు అందజేసినట్లు మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. బహిరంగ మార్కెట్ లో రూ.వెయ్యి కోట్ల విలువైన ఆస్తిపై పేద ప్రజలకు శాశ్వత హక్కు కల్పిస్తున్నామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మన ఇల్లు-మన లోకేష్. పేదలకు పట్టాభిషేకం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం మంగళగిరి డాన్ బాస్కో ఉన్నత పాఠశాల పక్కన ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సభలో యర్రబాలెం గ్రామానికి చెందిన 248 మంది పేద కుటుంబాలకు బట్టలు పెట్టి మంత్రి నారా లోకేశ్ శాశ్వత ఇళ్ల పట్టాలు అందజేశారు. మధ్యాహ్నం నీరుకొండ గ్రామానికి చెందిన 99

కుటుంబాలు, మంగళగిరి రత్నాలచెరువుకు చెందిన 199 మంది కుటుంబాలకు ఇళ్ల పట్టాలు అందజేయనున్నారు. నేడు మొత్తం 546 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నారు. 2019 ఎన్నికల్లో నాకు పరిచయం లేని నియోజకవర్గంలో పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నానని ఆ నియోజకవర్గం పేరే మంగళగిరి. ఆనాడు అతి తక్కువ సమయం ఉన్నందున తానేంటో ప్రజలకు తెలియదని, మీరేంటో నేను తెలుసుకోలేకపోయానని వివరించారు. పోటీ చేసిన 20 రోజులకే ఎన్నికలు ముగిశాయని 5,300 ఓట్ల తేడాతో ఆనాడు ఓడిపోయానని ఓడిపోయిన రోజు బాధకలిగిందన్నారు. రెండో రోజు నుంచి ఆ బాధ, ఆవేదన నాలో కసిపెంచిందని . కష్టపడి మంగళగిరి ప్రజల మనస్సు గెలుచుకోవాలని ఆనాడు నిర్ణయించుకున్నట్టు చెప్పారు. ఏ మెజార్టీతో ఓడిపోయానో దానిపక్కన సున్నా పెట్టుకుని గెలవాలనే లక్ష్యంతో ఓడిపోయిన మరుసటి రోజు నుంచి మీకోసం పనిచేశానని లోకేష్ చెప్పారు.

మంగళగిరి ప్రజల కోసం 26 సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం

తెలుగుదేశం పార్టీ నాయకత్వంతో మంగళగిరిలో దాదాపు 26 సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్టు వివరించారు. ఎన్టీఆర్ సంజీవని పేరుతో తాడేపల్లి, మంగళగిరితో క్లినిక్ తో పాటు దుగ్గిరాలలో మొబైల్ క్లినిక్ పెట్టి ప్రజలకు ఉచితంగా వైద్యం అందించామన్నారు. ఇప్పటికీ మందులు కూడా అందిస్తున్నామన్నారు.నీటి సమస్య ఉంటే వాటర్ ట్యాంకర్ల ద్వారా నీరు అందించామని, యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు నైపుణ్య శిక్షణ అందించినట్టు చెప్పారు. ఇంట్లో పెళ్లి జరిగితే బట్టలు పెట్టామని, నిరుపేద కుటుంబాలు సొంత కాళ్లపై నిలబడాలనే ఆలోచనతో తోపుడు బండ్లు అందించాం. మహిళల ఆర్థిక స్వాతంత్ర్యం కోసం కుట్టుమిషన్ శిక్షణ అందించడంతో పాటు వారికి కుట్టుమిషన్లు కూడా అందించామన్నారు.కోవిడ్ సమయంలో ఆక్సిజన్, మందులు సరఫరా చేశామని అమెరికా డాక్టర్ల ద్వారా ఆన్ లైన్ లో చికిత్స కూడా అందించాం. అవసరమైన మందులు ఇచ్చాం. ఈ విధంగా మంగళగిరి ప్రజల కోసం 26 సంక్షేమ కార్యక్రమాలు అమలుచేశామన్నారు.

అందరికీ దిమ్మతిరిగే విధంగా 91వేల ఓట్ల మెజార్టీతో గెలిపించారు

2024లో జరిగిన ఎన్నికల్లో అందరికీ దిమ్మతిరిగే విధంగా 91వేల ఓట్ల మెజార్టీతో నన్ను గెలిపించి శాసనసభకు పంపించారని 2024 ఎన్నికల ముందు రచ్చబండ కార్యక్రమం ద్వారా నియోజకవర్గ ప్రజలను కలుసుకున్నట్టు చెప్పారు. సులభంగా పరిష్కరించే ప్రభుత్వ భూములను మొదటి విడతగా అందిస్తామని, ఎండోమెంట్ భూములు, రైల్వే భూముల విషయంలో కొంచెం సమయం పడుతుందని చెప్పానన్నారు. అతి కష్టమైన పని కాలువ, అటవీ భూముల్లో నివసిస్తున్న వారికి పట్టాలు ఇవ్వడం అందరితో చర్చించేందుకు రెండు, మూడేళ్ల సమయం పడుతుందని, కానీ నేను చేసి తీరతానని ఆనాడు హామీ ఇచ్చా అని లోకేష్ వివరించారు.

శ్రీ శ్రీ టెక్నో పాఠశాల 14 వ వార్షికోత్సవ వేడుకలు

విస్సన్నపేట :నేటిశుభోదయ(ప్రతినిధి కమలాకర్) : విస్సన్నపేట మండలానికి చదువులలో తలమానికంగా పనిచేస్తున్న శ్రీ శ్రీ విద్యా సంస్థ ఆధ్వర్యంలో చిన్నారులకు సాంస్కృతిక సాంప్రదాయాల నృత్యాలు రకరకాల నృత్యాలతో అలరించారు, శ్రీ శ్రీ విద్యా సంస్థ స్థాపించి 14 వసంతాల వేడుకలు జరుపుకుంటూ విద్యార్థులలో ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తూ చదువులపై మక్కువ కలిగించే విధంగా విద్యా బోధన అందిస్తూ దేదీప్యమానంగా ఎందరినో ఉన్నత విద్యావంతులుగా తీర్చి దిద్దిన శ్రీ శ్రీ విద్యా

సంస్థల యాజమాన్యం ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి బంగారు భవిష్యత్తుకు నిరంతరం కృషి చేస్తున్న సంస్థ ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించిన వ్యక్తుగా వేల సంఖ్యలో అభ్యున్నతికి అందిస్తున్న యాజమాన్యం వ్యవస్థాపకులకు ఈ పరిసర ప్రాంతాలలో విద్యార్థులకు తల్లిదండ్రులకు ఇది అదృష్టంగా భావించాలి ఈ సందర్భంగా చిన్నారులతో శ్రీ శ్రీ టెక్నో పాఠశాల విద్యార్థులతో ఆలయంగా ఫోటోలు దిగి చిన్నారులను సంతోషపరచిన శ్రీ శ్రీ టెక్నో పాఠశాల ప్రిన్సిపాల్ నెక్కళ్ళపు వెంకటేశ్వరరావు(వెంకట్),శ్రీ శ్రీ విద్యా సంస్థల యాజమాన్యం సాంస్కృతిక వేడుకలలో పాల్గొన్న చిన్నారులను నెక్కళ్ళపు వెంకటేశ్వరరావు(వెంకట్),మద్దిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి,భీమిరెడ్డి రాజేశ్వరరెడ్డి,చిగురుబత్తుల రాజేంద్ర ప్రసాద్,భీమిరెడ్డి కృష్ణా రెడ్డి మొదలగు వారు ప్రశంసించారు.

జన్మదిన శుభాకాంక్షలు

నేటి శుభోదయ దినపత్రిక ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో కరుణాకర్ కి జన్మదిన శుభాకాంక్షలు

(నేటి శుభోదయ): 5 ఏప్రిల్ పల్నాడు జిల్లా కారంపూడి: పల్నాడు జిల్లా కారంపూడి మండ కేంద్ర లోని నేటి శుభోదయ దినపత్రికలో పనిచేస్తున్న అల్లి కరుణాకర్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని దేవుడు మంచి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖశాంతులతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని మీడియా రంగంలో ముందుకు వెళ్తున్న మా మిత్రునికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము

పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ మరణం పై న్యాయపరమైన విచారణ జరపాలని వినుకొండలో ర్యాలీ

(నేటి శుభోదయ): ఏప్రిల్ పల్నాడు జిల్లా వినుకొండ: వినుకొండ :- పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ మరణానికి సంతాపం తెలియజేస్తూ శాంతియుత ర్యాలీ ని క్రిస్టియన్ జాయింట్

యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుత్వం, పోలీసు వారు దర్యాప్తు జరిపించి మరణానికి

గల కారణాలు నిగ్గు తేల్చి న్యాయమైన విచారణ జరిపి తీర్పు ఇవ్వాలని కోరుకుంటున్నామని తెలిపారు. "వి వాంట్ జస్టిస్" అంటూ నినాదాలు చేస్తూ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపాన గల జీవాలయం వద్ద నుండి శివయ్య స్తూపం మీదుగా ఎమ్మార్వో ఆఫీస్ వద్దకు ర్యాలీగా వచ్చి నిరసన తెలిపి డిప్యూటీ తహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు. అనంతరం పలువురు క్రైస్తవ పెద్దలు మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పాస్టర్లు, క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

తలకొండపల్లి**(నేటి శుభోదయ):** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం మాదాయ పల్లి గ్రామానికి చెందిన కడ్తాల లక్ష్మయ్య గురువారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి 3000 రూపాయలు శతాబ్ది టౌన్ షీప్ అధినేత కాసు శ్రీనివాస్ రెడ్డి 4000 అందజేశారు వారు మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మొత్తం 7000 ఏడు వేల రూపాయలు ఆర్థిక సహాయం స్థానిక నాయకుల ద్వారా అందజేశారు.ఈ కార్యక్రమంలో తుడుం భాస్కర్, ముదిగొండ ఎల్లయ్య, ముదిగొండ రవి, ముదిగొండ శ్రీశైలం, ముదిగొండ పరుశరాములు, ముదిగొండ లక్ష్మయ్య, కడ్తాల రామస్వామి, బోయిన్పల్లి కుమార్, ముదిగొండ పరశరాములు, ముదిగొండ పరుశరాములు, ముదిగొండ పరశరాములు, తుడుం మైసయ్య, ముదిగొండ అశోక్, ముదిగొండ రమేష్, కొత్తూరు నవీన్, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు..

విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మంత్రి తుమ్మల

దమ్మపేట ప్రతినిధి **(నేటి శుభోదయ):** దమ్మపేట మండల పరిధిలో గల గొర్రెగుట్ట గ్రామంలో నూతనంగా నిర్మించిన కోదండ రామాలయం నందు శ్రీ సీతా రామాంజనేయ స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా పండితులు మంత్రి తుమ్మలకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు వారి వెంట స్థానిక శాసనసభ్యులు ఆదినారాయణ, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు,ఎర్ర వసంతరావు, కాసాని నాగప్రసాద్, అచ్యుతరావు సుశీల తదితరులు పాల్గొన్నారు

వర్తక సంఘం ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు

దమ్మపేట ప్రతి నిధి దొడ్డా వినోద్ **(నేటి శుభోదయ):** దమ్మపేట మండల కేంద్రంలో బాలాజీ సెంటర్ నందు వర్తక సంఘం ఆధ్వర్యంలో రేపు శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి వార్ల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడతుంది అని ప్రతి ఒక్కరూ ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని వర్తక సంఘ సభ్యులు తెలియజేశారు

రాముడి కళ్యాణానికి దేశ విదేశాల నుంచి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉంది

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం, ఏప్రిల్ 04, (నేటి శుభోదయ), అయోధ్యలో వెలసిన రాముడు కంటే దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో రాముడు నడయాడిన ప్రాంతం భారతదేశానికి తలమానికమని అటువంటి రాముడి కళ్యాణానికి దేశ విదేశాల నుంచి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు ఆదేశించారు. శుక్రవారం భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ

మందిరంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం, పట్టాభిషేకం మహోత్సవాల నిర్వహణపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాముల వారి కళ్యాణానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు అందజేయడాని కి వస్తున్నందున జిల్లా యంత్రాంగం సమన్వయంతో వారికి అప్పగించిన బాధ్యతలే కాకుండా తోటి అధికారుల బాధ్యతలు కూడా తీసుకొని వివిఐపీలకు, వీఐపీలకు,రామ భక్తులకు గాని, ప్రజలకు గాని ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మర్యాదపూర్వకంగా ప్రవర్తించి అందరూ తనివి తీర కళ్యాణం తిలకించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. స్వామి వారి కళ్యాణం వైభవపేతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, భక్తుల రాకను దృష్టిలో పెట్టుకొని అందుకు తగ్గట్లు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఈనెల 06 వ తేదీన స్వామివారి కళ్యాణం ఉదయం 10:30 నుండి 12 గంటల 30 నిమిషాల వరకు జరుగుతుందని అలాగే ఏడవ తేదీన జరిగే మహా పట్టాభిషేకం ఉదయం 10:30 గంటల నుండి 12:30 గంటల వరకు జరుగుతుందని అన్నారు. భక్తుల సౌకర్యార్థం స్వామి వారి కళ్యాణం టికెట్లు దేవస్థానం సి ఆర్ ఓ కార్యాలయం, భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలో అందుబాటులో ఉంచామని, అలాగే ఆన్లైన్లో కొనుగోలు చేసుకోవడానికి ప్రత్యేకమైన యాప్ ద్వారా అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు. స్వామివారి తలంబ్రాలు, ప్రసాదాలు పంపిణీకి ప్రత్యేక కౌంటర్లు, అత్యవసర చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో 50 బెడ్లు, ప్రత్యేక వార్డు మరియు పర్ణశాలతో కలుపుకొని 13 మెడికల్ క్యాంపులు, మెడికల్ ఆఫీసర్లు సిబ్బంది సరిపడా మందులు అందుబాటులో ఉంచుకున్నామని అన్నారు. కళ్యాణం తిలకించడాని కి మండపాన్ని 26 సెక్టార్లుగా ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి సెక్టార్కు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, భక్తులకు మంచినీరు, మజ్జిగ పాకెట్లు, వివిపి సెక్టర్ మొదలుకొని భక్తులకు మంచినీళ్ల టాప్స్ ఏర్పాటు చేశామని మరియు పార్కింగ్ ప్రదేశాలతో పాటు ఏడు చోట్ల మరియు భద్రాచలం పట్టణంలో డ్రమ్ములు ఏర్పాటు చేసి గ్రామ పంచాయతీ ద్వారా మంచినీటి సౌకర్యం కల్పిస్తున్నామని, అన్ని శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని, కరకట్ట ప్రదేశం నుండి కళ్యాణం జరుగు స్టేడియం, భద్రాచలం పట్టణం, దేవాలయం పరిసరాలలో ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విధంగా 35 చోట్ల 350 మంది గ్రామపంచాయతీ లేబర్ ను అందుబాటులో ఉంచామని అన్నారు. స్వామివారి తలంబ్రాలు పంపిణీకి 80 కౌంటర్లు, లడ్డూలు సరఫరాకు 19 కౌంటర్లు, ప్రతిరోజు లక్షన్నర లడ్డు, భక్తులకు అందించేలా చర్యలు తీసుకున్నామని, ఈ సంవత్సరం భక్తులకు తలంబ్రాలు కొరత కాకుండా 200 క్వింటాళ్లు తయారుచేసి సిద్ధంగా ఉంచామని అన్నారు. కళ్యాణానికి తెలంగాణ సీఎం వస్తున్నందున బిపిఎల్ లో మూడు చోట్ల హెలిపాడ్లతోపాటు అదనంగా టొబాకో బోర్డులో కూడా హెలిప్యాడ్ సిద్ధంగా ఉంచుకోవాలని, భారీ కేడింగ్ తో పాటు సారపాక నుండి కళ్యాణ మండపం వరకు రోడ్డుకి ఏమైనా మరమ్మతులు ఉంటే వెంటనే చేయించుకోవాలని, గ్రామపంచాయతీ వారి సహకారంతో రోడ్డు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించారు. కళ్యాణము మరియు పట్టాభిషేకం అయిపోయే వరకు విద్యుత్ సమస్య రాకుండా చూసుకోవాలని, అవసరమైతే 500 కెపాసిటీ గల కెవి టు జనరేటర్ అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. భక్తులు గోదావరి లోకి వెళ్లకుండా భారీ కేడింగ్ ఏర్పాటు చేయాలని, రిస్క్ బోట్లు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలని, స్త్రీలు బట్టలు మార్చుకునే షెల్టర్లు ఏర్పాటు చేయాలని, పర్ణశాలలో కూడా భద్రాచలంలో చేసిన విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని ఇరిగేషన్ శాఖ వారికి ఆదేశించారు. టిఎస్ఆర్టిసి ద్వారా భక్తులకు ఉదయం నుంచే కళ్యాణమండపం వచ్చే విధంగా బస్సులు నడిపించాలని అన్నారు. కళ్యాణము పట్టాభిషేకం అయిపోయే వరకు భద్రాచలంతో పాటు సారపాక ఏటపాకలలో ఉన్న బార్ షాపులు అన్ని మూయించాలని, భద్రాచలం కు వచ్చే ప్రతి వాహనమును క్షుణ్ణంగా పరిశీలించాలని ఎక్సైజ్ శాఖ వారికి ఆదేశించారు. భద్రాచలంకు వచ్చే భక్తులు హోటల్లో కానీ రోడ్ల పైన గాని దొరికే తినుబండారాలు నాసిరకంగా ఉండకుండా చూడవలసిన బాధ్యత ఫుడ్ ఇన్ స్పెక్టర్ పై ఉన్నందున ప్రతిరోజు చెక్ చేస్తూ ఉండాలని అన్నారు. అగ్నిమాపక శాఖ ద్వారా ఫైర్ ఇంజన్లు కళ్యాణ మండపం మొదలుకొని ముఖ్యమైన కూడళ్లలో అందుబాటులో ఉంచి పట్టణం మొత్తం పహారా కాస్తూ ఉండాలని అన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సరైన సమాచారం తెలిసే విధంగా సమాచార కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అధికారులందరూ తమకు అప్పగించిన బాధ్యతలను కళ్యాణం తిలకించడానికి వచ్చే భక్తులు మన బంధువుల మాదిరిగా భావించి వారికి ఎటువంటి లోటుపాట్లు జరగకుండా శ్రద్ధ తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అటవీ అభివృద్ధి సహకార సంస్థ చైర్మన్ పోదాం వీరయ్య, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి, రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీవో దామోదర్ రావు, ఈవో రమాదేవి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్ ని ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి వంశీకృష్ణ,ఇంచార్జ్ అందే బాబన్న

కేశంపేట(నేటి శుభోదయ):: యువత క్రీడల కు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,రాష్ట్ర కార్యదర్శి వంశీకృష్ణ అన్నారు.శుక్రవారం మండలంలోని లింగం ధన గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అందె బాబన్న మాట్లాడుతూ,,యువత క్రీడల కు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని క్రీడలు మానసిక ఉల్లాసం మరియు దేహదారుడ్యానికి మంచి ఉపయోగకరంగా ఉంటాయని యువత వల్లే దేశం ముందు వరసలో ఉంటుందని కులమతాల బేదం లేకుండా అందరూ కలిసి ఉండడానికి క్రీడలు ఒక మంచి అవకాశమని అన్నారు.అందరికీ ముందస్తుగా శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.కార్యక్రమంలో రొల్లు రఘురాం గౌడ్,కంచుకోట నరసింహ,మున్నూరు యుగేందర్,రొయ్యల శేఖర్,కమలేకర్ వెంకటేశ్వర్ జి, తంగెళ్ల పల్లి శివ చారి, బూత్ అధ్యక్షులు లాలమోని యాదగిరి,మొగిలి అశోక్ తదితరులు పాల్గొనటం జరిగింది..

మహాభారత యజ్ఞంలో భాగంగా అర్జున తపస్సూన్

పులిచెర్ల,ఏప్రిల్ 04 ,(నేటి శుభోదయ)- పులిచెర్ల మండలం కల్లూరు లో జరుగుతున్న మహాభారత యజ్ఞంలో భాగంగా శుక్రవారం అర్జున్ తపస్సూన్ కార్యక్రమాన్నిఅత్యంత ఘనంగా నిర్వహించారు. మహాభారత యజ్ఞంలో అర్జున్ తపస్సూన్ ఘట్టం కీలకమైనది. నాటక పాత్రధారులు అర్జున్ తపస్సూన్ ఘట్టాన్ని అత్యంత సమర్థవంతంగా నిర్వహించి ప్రేక్షకులకు కనువిందు చేశారు అర్జున్ తపస్సూన్ తిలకించడానికి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



పులిచెర్ల,ఏప్రిల్ 04 ,(నేటి శుభోదయ)- పీలేరు పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 118వ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఒక రోజు ముందుగా శుక్రవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు వి.జి. నటరాజన్ అధ్యక్షత వహించారు. బాబు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నటరాజన్ మాట్లాడుతూ, బాబు జగజ్జీవన్ రామ్ గారు భారత స్వాతంత్ర్య ఉద్యమంలో స్ఫూర్తిదాయక పాత్ర పోషించిన మహోన్నత వ్యక్తిగా, సమానత్వానికి, సామాజిక న్యాయానికి నిండు నూరేళ్ళ జీవించిన యోధుడిగా గుర్తించారు.ఆయన భారత రాజకీయాల్లో కీలక నాయకుడిగా నాలుగు దశాబ్దాల పాటు పార్లమెంటులో కొనసాగారు. వివిధ మంత్రివర్గ హోదాలలో, ముఖ్యంగా ఉపప్రధానిగా దేశానికి అసమాన సేవలు అందించారు. 1935లో 'ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్' అనే సంస్థను స్థాపించి అంటరానితన నిర్మూలన కోసం విశేష కృషి చేశారు. 1937లో బీహార్ శాసనసభకు తొలిసారిగా ఎన్నికై, అనంతరం గ్రామీణ కార్మిక ఉద్యమానికి బలంగా నిలిచారు.ఆయన తొలితరం కార్మిక శాఖ మంత్రిగా, సమాచార శాఖ, రవాణా, రైల్వే, ఆహార, వ్యవసాయ, నీటిపారుదల, రక్షణ శాఖల మంత్రిగా భారత ప్రభుత్వంలో విశేష పాత్ర పోషించారు. 1979లో జనతా పార్టీ తరపున దేశ ఉపప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించారు. అంతేగాక, ఆయన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. ఈ విధంగా బాబు జగజ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు మరపురానివి. ఆయన జీవితం కొత్త తరం యువతకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శిరీష, లీలావతి, రమణారెడ్డి, మురళీ, బాలాజీ, మునిరామయ్య, ఎర్రయ్య, జనార్దన్ రెడ్డి, సురేష్ రెడ్డి, కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు అత్యంత శోభాయమానంగా నిర్వహించినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ, ప్రధానోపాధ్యాయులు నటరాజన్ ముగింపులో అభినందనలు తెలిపారు.

గర్భిణీ స్త్రీలకు అవగాహన సదస్సు

పులిచెర్ల,ఏప్రిల్ 04 ,(నేటి శుభోదయ)- గర్భిణీ స్త్రీలకు సాధారణ ప్రసవాలు (నార్మల్ డెలివరీలు) అనేక రకాల లాభాలను అందిస్తాయని, అవే శ్రేయస్కరమైనవని ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ వై. పవన్ కుమార్ మరియు గైనకాలజిస్టు డాక్టర్ ఆశాలత వెల్లడించారు. శుక్రవారం రోజున కలికిరి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొని విలువైన సూచనలు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నార్మల్ డెలివరీ జరిగితే తల్లి శరీరానికి త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రసవం తర్వాత గరిష్టంగా ఒక రోజు లేదా రెండు రోజుల్లోనే తల్లులు ఇంటికి వెళ్లవచ్చని చెప్పారు. మరోవైపు సిజేరియన్ డెలివరీ జరిగితే ఆసుపత్రిలో వారం రోజులపాటు ఉండాల్సి వచ్చి, కోలుకునేందుకు ఎక్కువ సమయం పడుతుందని వివరించారు.అంతేకాకుండా, సాధారణ ప్రసవం వల్ల పుట్టే శిశువులలో రోగ నిరోధక శక్తి మెరుగ్గా ఉండే అవకాశముందని, అందువల్ల శిశువు ఆరోగ్యంగా ఎదుగుతాడని వైద్యులు వివరించారు. గర్భిణీ స్త్రీలు ప్రతి నెల గైనకాలజిస్టును సంప్రదించి, అవసరమైన పరీక్షలు చేయించుకొని, సూచనలను పాటించాలన్నారు.గత నెలలో కలికిరి ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన ప్రసవాల్లో అన్నీ నార్మల్ డెలివరీలుగా జరిగినందుకు గర్వంగా ఉందని డాక్టర్లు తెలిపారు. ఈ విజయానికి వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయడం వల్లే సాధ్యమైందన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో అనేక గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు. వారికి నర్సులు, ఆరోగ్య సిబ్బంది సహకరించి పూర్తి వివరాలు అందజేశారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసిన తరువాత గర్భిణులు తమ సందేహాలు నివృత్తి చేసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు.

పులిచెర్లలో తేలికపాటి వర్షం

పులిచెర్ల,ఏప్రిల్ 04 ,(నేటి శుభోదయ)- పులిచెర్ల పరిసర ప్రాంతాల్లో శుక్రవారం మధ్యాహ్నం తేలికపాటి వర్షం కురిసింది. గత 20 రోజులుగా ఎండలు తీవ్రత ఎక్కువగా ఉంటూ ప్రజలు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అయితే మండువేసవిలో అకాల వర్షం 20 నిమిషాలు ఏకధాటిగా పడటంతో రోడ్లపైన నీరు దొర్లి తేలికపాటి ప్రశాంత వాతావరణం ఉపశమనము కలిగింది.

అక్రమ కేసులను ఎత్తివేయాలి

బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం, ఏప్రిల్ 04, (నేటి శుభోదయ), భద్రాచలం పట్టణంలోని శ్రీ కుంజా ధర్మా ఇంటి వద్ద జరిగిన ప్రెస్ మీట్ లో భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వెంకటాపురం బీజేపీ మండల అధ్యక్షులు రాజశేఖర్ పై నాటకీయంగా జరిగిన కుట్ర పరిణామాలు, కేసు నమోదు సంఘటనలను తీవ్రంగా ఖండించారు. అలాగే బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, ఆదివాసీ నాయకులు కుంజా ధర్మా మాట్లాడుతూ ఈ నెల 30న వెంకటాపురం మండలం, చిరుతపల్లి గ్రామంలో రైతుల ఆత్మహత్యలతో మొదలయిన, నకిలీ విత్తనాలకు వ్యతిరేఖంగా జరుగుతున్న పోరాటాన్ని ప్రక్కదారి పట్టించేలా, ఆ పోరాటాన్ని ముందుండి నడిపిస్తున్న మా బీజేపీ నాయకుని మీద అవినీతి కాంగ్రెస్ నాయకుల అండతో, పోలీసులు కనీస విచారణ జరపకుండా, అక్రమంగా ఫోక్సో చట్టం కేసు నమోదు చేసి పోరాటాన్ని అణగ తొక్కే ప్రయత్నాలను మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన

తెలిపారు. ఈ సందర్భంగా ఆదివాసీ రైతుల ఆత్మహత్యల సంఘటనపై విచారణకు జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ విచ్చేస్తున్న సందర్భంగా ముందే సదరు నాయకులు పోరాటాన్ని నీరు కార్చి, నకిలీ విత్తనాలను అమ్మే వ్యాపారులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కావునా జరిగిన సంఘటనపై పోలీసులు మరియు ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి, రాజశేఖర్ పై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని, రైతులకు ఎక్స్-గ్రేషియా చెల్లించాలని, నాసిరకం విత్తనాలను అమ్మే వ్యాపారులపై, కంపెనీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బాలు నాయక్, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి భూక్యా రవి నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెర్వు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ మరియు బీజేపీ నాయకులు కన్నెధార వరప్రసాద్, ములిశెట్టి రామ్మోహన్ రావు, చెల్లుబోయిన వెంకన్న, అల్లాడి వెంకటేశ్వర్లు, పిసి కేశవ్, శ్రీనివాస్ గౌడ్, కె ముక్తేశ్వరరావు, నిఖిల్, కె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను పెంచడం ఎలా? అది ఒక కళ అనే అంశంపై సెయింట్ మార్క్స్ విద్యాసంస్థల అధినేత ఎం జయ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమం

నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి/ పామూరు) పిల్లలను పెంచడం ఎలా? అది ఒక కళ అను అంశంపై విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మోటివేషనల్ తరగతి సెయింట్ మార్క్స్ విద్యా సంస్థ అధినేత ఎం జయ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బి సైరస్ కుమార్ (హైదరాబాద్) మోటివేటర్ ద్వారా పిల్లలు ఎలా ప్రవర్తిస్తారు.వారిని తల్లిదండ్రులు ఎలా పెంచాలి, సెల్ భూతం నుండి ఎలా కాపాడుకోవాలి అనే అంశంపై అవగాహన కల్పించారు.పిల్లలు సున్నిత మనస్కులని, వారిని ఇతరులతో పోల్చ కూడదని ,వారి భవిష్యత్ కోసం ప్రణాళికలు రచించుకునేలా సలహాలు ఇవ్వాలని తెలియజేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో ఎలా ప్రవర్తించాలి,వారి భవిష్యత్ లక్ష్యాలను ఉన్నతంగా తీర్చిదిద్దాలని తెలియజేశారు. ఈ ప్రోగ్రాం నందు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ,మరియు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆదాయం ఆరోగ్యం

పులిచెర్ల,ఏప్రిల్ 04 ,(నేటి శుభోదయ)- ప్రకృతి వ్యవసాయంతో ఆదాయం ఆరోగ్యం సమకూరుతుందని ఎన్ ఎఫ్ ఏ నాంచారమ్మ అన్నారు చిత్తూరు జిల్లా ఎస్ఆర్పురం లో శుక్రవారం ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రార్థనాగీతం, ప్రతిజ్ఞ నిర్వహించి సమావేశాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎన్ ఎఫ్ ఏ నాంచారమ్మ, కే ఏ.పీ పై అవగాహన కల్పించారు ప్రకృతి వ్యవసాయం వలన కలిగే లాభాలు ఆరోగ్యం పెరటి తోటల పెంపకం. కెమికల్స్ వాడటం వల్ల భూమికి జరిగే నష్టాలు తదితరు వాటిపై ఎం. టి ప్రతాప్ సమగ్రంగా వివరించారు . ఏవో నర్మద మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతంగా చేపట్టే విధంగా ముందుండాలని అన్నారు ఈ కార్యక్రమంలో డిఎం ఎంటి ధనలక్ష్మి, రైతు భరోసా కేంద్ర సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ధ్వజస్తంభం స్థాపన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా జనసేన కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు

పిఠాపురం, ఏప్రియల్ 04 (నేటి శుభోదయ ప్రతినిధి) : కాకినాడ జిల్లా పత్తిపాడు నియోజవర్గం రౌతులపూడి మండలం మల్లంపేట గ్రామంలో గల సీనియార్కట్ రెడ్డి నారాయణమూర్తి కుటుంబ సభ్యులచే నిర్మించిన శ్రీశ్రీశ్రీ సీతరామ సమేత లక్ష్మణ ఆంజనేయస్వామివారి ధ్వజ స్తంభ దివ్య ప్రతిష్టాత్మక మహోత్సవం కార్యక్రమానికి ఆలయాభివృద్ధి కమిటి సభ్యులు రెడ్డి బుల్లబ్బాయి,రెడ్డి రామకృష్ణ ఆహ్వానం మేరకు శుక్రవారం ఉదయం జనసేన జిల్లా కార్యదర్శి %ఽ% సాయిప్రియ సేవసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జ్యోతుల శ్రీనివాసు మల్లంపేట గ్రామంలో గల సీతరామ సమేత లక్ష్మణ ఆంజనేయస్వామివారి ఆలయానికి వెళ్ళి స్వామి వారి దర్శనం చేసుకుని ఆనంతరం ధ్వజస్తంభ స్థాపన నిమిత్తం జరిగే హోమిత్యాది కార్యక్రమాలలో పాల్గొని వేదపండితుల ఆశీస్సులు తీసుకొన్నారు. జ్యోతుల శ్రీనివాసు వెంట జిల్లా టెలీకమ్యూనికేషన్స్ సలహామండలి సభ్యులు మేకల కృష్ణ, దుర్గాడ గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్ చైర్మన్ శాఖ నాగేశ్వరరావు (నాగు), మాజీ చైర్మన్ కందా శ్రీనివాస్, మొగిలి శ్రీను, కాపారపు వెంకటరమణ, మేడిబోయిన శ్రీను, కొప్పుల చక్రధర్, మంతిన గణేష్, కొలా నాని, సఖినాల లచ్చబాబు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ జిల్లా ఆర్యవైశ్య మహాసభ

నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

పిఠాపురం, ఏప్రియల్ 04 (నేటి శుభోదయ ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నూతన కాకినాడ జిల్లా ఆవిర్భావం, ప్రమాణ స్వీకార కార్యక్రమం కాకినాడ వెంకీ రెసిడెన్సిలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చిన్ని శ్రీరామ సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన జిల్లా కార్యవర్గం సభ్యులు చే ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షులుగా పులవర్తి కుమార్, పిఠాపురం ఉపాధ్యక్ష అడ్మినిస్ట్రేటివ్ గా వెలగా వెంకట నగేష్ బాధ్యతలు స్వీకరించారు. కార్యదర్శిగా యక్కల ప్రసాదు, కోశాధికారిగా గ్రంధి దిలీప్ తదితర నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. వారిలో జోన్ చైర్మన్గా ఇమ్మిడిశెట్టి నాగేంద్ర కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బోడ సతీష్ , అడిషనల్ కోశాధికారిగా కే.తాతాజీ, జోన్ కన్వీనర్ గా కుసుమంచి సురేష్, ఒలంట్రీ కమిటీ వైస్ చైర్మన్ కొత్త దేవ జగన్మోహన్రావు, వాణిజ్య విభాగం సెక్రటరీగా చెక్క శోభనాద్రి రావు, యువజన సంఘం వైస్ చైర్మన్ గా రేపాక రమేష్, సోషల్ మీడియా కన్వీనర్ గా దంగేటి సాయి, పబ్లిక్ రిలేషన్స్ ప్రతినిధిగా పైడా వి.వి.రమణ (రాజా), వాలంటరీ కమిటీ వైస్ చైర్మన్ గా కంచర్ల నగేష్ గుప్తా, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్గా కడంచర్ల శంకర్, పిఠాపురం నాయకులచే ముఖ్యమైన పదవుల్లో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పిఠాపురం మండల ఆర్యవైశ్య సంఘ నాయకులు యావన్మంది హర్షం వ్యక్తం చేశారు.

చోడవరం పర్యటనకు రావాలని నాగేంద్ర బాబుకు రాజు ఆహ్వానం

పిఠాపురం, ఏప్రియల్ 04 (నేటి శుభోదయ ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్ విధానమండలి సభ్యులుగా (ఎమ్మెల్సీ) ప్రమాణ స్వీకారం చేసి తొలిసారి పిఠాపురం పర్యటనకు విచ్చేసిన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబుని చోడవరం జనసేన పార్టీ ఇంచార్జ్ పి.వి.ఎస్.ఎన్.రాజు పిఠాపురంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నాగబాబుకి శుభాకాంక్షలు తెలియజేస్తూ తొందరలోనే చోడవరం నియోజవర్గం పర్యటనకు రమ్మని కోరడం జరిగింది. ఈ ఆహ్వానానికి స్పందించిన నాగబాబు అతి త్వరలోనే విశాఖపట్నం పర్యటనలో భాగంగా చోడవరం విచ్చేస్తానని, జనసైనికులను, వీర మహిళలను కలుస్తానన్నారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సంక్షేమానికి కలిసి పని చేద్దామన్నారు. ఈ సందర్భంగా చోడవరం నియోజకవర్గం లో ప్రజలకోసం, పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్న పి.వి.ఎస్.ఎన్.రాజుని నాగబాబు అభినందించారు.

సన్న బియ్యం పథకాన్ని ఏలాంటి అవకతవకలు జరగకుండా చూసుకోవాలి

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 04, (నేటి శుభోదయ), రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా అందిస్తున్న సన్న బియ్యం పథకాన్ని ఏలాంటి అవకతవకలు లేకుండా పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో కలిసి సన్న బియ్యం పంపిణీ పై అన్ని జిల్లాల కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు భద్రాచలం ఆర్డీవో కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ కాన్ఫరెన్స్ లో మంత్రి



ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రభుత్వం పేద ప్రజల కోసం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ పథకాన్ని జిల్లా కలెక్టర్ లు వారి వారి జిల్లాలలోని అన్ని మండలాల్లో వైభవంగా ప్రారంభోత్సవాలు చేయాలని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రులు, ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు. ఇట్టి కార్యక్రమానికి పత్రికలు, ఛానళ్లలో పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని సూచించారు. సన్న బియ్యం తరలింపు రవాణాలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తెలిపారు. చౌక ధరల దుకాణాల వద్ద మహిళలకు, పురుషులకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని అన్నారు. మంచి నీటి, నీడ సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం 40 రూపాయలకు కిలో బియ్యం కొనుగోలు చేసి ఒక్కొక్క వ్యక్తికి 6 కిలోల చొప్పున అందించడం జరుగుతున్నదని, సన్న బియ్యానికి మంచి డిమాండ్ ఉన్నందున బియ్యం పంపిణీలో అవకతవకలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని, బియ్యం పక్కదారి పట్టకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజాపాలన గ్రామసభలలో నూతన రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల విచారణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి త్వరిత గతిన విచారణ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ వల్ల రేషన్ కార్డులు జారీ చేయాల్సి ఉన్నదని అందువల్ల విచారణ ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించి అనర్హులను గుర్తించి కార్డులను మంజూరు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ ఇప్పటికే అన్ని జిల్లాలలో కలెక్టర్లు సన్న బియ్యం పథకాన్ని చాలా చక్కగా అమలు చేస్తున్నారని అభినందించారు. ప్రణాళిక బద్దంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని క్షేత్ర స్థాయిలో అమలు చేయాలని సూచించారు. ప్రతి మండలంలో చౌక ధరల దుకాణం వద్ద లబ్ధిదారులు బారులు తీరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బియ్యం రవాణాలో లోపాలు లేకుండా ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ విషయంలో ఎక్కడైనా లోపాలు తలెత్తితే వెంటనే ప్రభుత్వానికి తెలియచేయాలని తెలిపారు. ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రచారం కల్పించి ప్రజల్లో అవగాహన తీసుకు రావాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా చౌక ధరల దుకాణాల కు సన్న బియ్యం తరలించామని తెలిపారు. ఇప్పటికే ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించామని ఎక్కడా కూడా అవకతవకలు లేకుండా సక్రమంగా నిర్ణీత సమయంలో రవాణా చేసేలా తగు జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్, పౌరసరఫరాల అధికారులు, చౌక ధరల దుకాణ యజమానులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలోని అన్ని మండలాల్లో, మున్సిపాల్టీల్లో నూతన రేషన్ కార్డుల దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో విచారిస్తున్నామని తెలిపారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురం నియోజకవర్గంలో అభివృద్ధి పండుగ

నూతన తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించిన శాసన మండలి సభ్యులు నాగబాబు

గొల్లప్రోలు తాగునీటి సరఫరా కేంద్రంలో పూర్తయిన అభివృద్ధి పనులు

గొల్లప్రోలులో అన్న క్యాంటీన్ ప్రారంభం

పిఠాపురం, ఏప్రియల్ 04 (నేటి శుభోదయ ప్రతినిధి) : పిఠాపురం నియోజకవర్గంలో కోలాహలంగా అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు జరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారం

చేపట్టిన వెంటనే తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనపై ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టి సారించారు. పవన్ కళ్యాణ్ చొరవతో చేపట్టిన పలు అభివృద్ధి పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. పిఠాపురం నియోజకవర్గ పర్యటనలో భాగంగా శాసన మండలి సభ్యుడు కొణిదల నాగబాబు పూర్తయిన పనులను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నారు. అందులో భాగంగా రూ.28.5 లక్షల సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన గొల్లప్రోలు మండల నూతన తహసీల్దార్ కార్యాలయాన్ని శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ తో కలసి ప్రారంభించారు. అనంతరం గొల్లప్రోలు హెడ్ వాటర్ వర్క్స్ లో రూ. 65.24 లక్షలతో మంచినీటి సరఫరా కేంద్రంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. పంప్ హౌస్ లో మోటార్ల పని తీరుని పరిశీలించారు. అనంతరం గొల్లప్రోలు పట్టణంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటిన్ ని ప్రారంభించారు. క్యాంటిన్ లో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనాన్ని వడ్డించారు. నాగబాబుతో పాటు ఏపీ టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ కుమార్, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, జనసేన పార్టీ పిఠాపురం నియోజకవర్గం సమన్వయకర్త మర్రెడ్డి శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

నాగబాబుకి జనసేన శ్రేణుల ఘనస్వాగతం

శాసన మండలి సభ్యులుగా పిఠాపురం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు వచ్చిన కొణిదల నాగబాబుకి నియోజకవర్గ పార్టీ శ్రేణులు, ప్రజలు

అడుగడుగునా ఘనస్వాగతం పలికారు. పిఠాపురం, గొల్లప్రోలు మధ్య భారీ ర్యాలీ నిర్వహించారు. దారి పొడవునా బాణసంచా పేలుస్తూ, పూల వర్షం కురిపిస్తూ, జేజేలు పలుకుతూ స్వాగతం పలికారు.

ఘనంగా బేతేలు చర్చి ప్రారంభోత్సవం



రెడ్డిగూడెం,ఏప్రిల్ 04:**(నేటి శుభోదయ):** ఎన్టీఆర్ జిల్లా, రెడ్డిగూడెం మండలం కేంద్రంలో బేతేలు చర్చి ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. గాస్పెల్ అసోషియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు, బిషప్ బి. ఏసుపాదం ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కత్తిరించి మందిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీర్తిశేషులు ప్రత్తిపాటి ఇస్సాకు, ఎలిజబెత్ దంపతులు వారిచే స్థాపించిన సంఘానికి వారి కుమారుడు ప్రత్తిపాటి పాల్ఇమ్మానుయేలు, సుష్మా షారోను దంపతుల చే ఒక శాశ్వత మందిరం నిర్మాణం పూర్తి కావడం దైవ సంకల్పం అని అన్నారు. ఈ మందిరం అనేక ఆత్మల రక్షణ కోసం ఏర్పాటు చేసిన ప్రార్థనా మందిరం ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కె రత్నాకర్, కె ఎహెస్టేల్, ఆదాంఎలీషా, రెవ జి. విశ్వనాథ్, బెతెల్ చర్చ్ సంఘస్తులు, విశ్వాసులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారే

(నేటి శుభోదయ): దమ్మపేట మండల పరిధిలో గల గండుగులపల్లి గ్రామం లో గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు విక్రయించాలి అన్నారు ఈ కార్యక్రమం లో జీసీసీ మేనేజర్ పాపారావు, జీసీసీ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు

భద్రాచలం పాదయాత్ర గా వెళ్లే భక్తులకు అల్పాహారం ఏర్పాటు

దమ్మపేట ప్రతినిధి దొడ్డా వినోద్ **(నేటి శుభోదయ):** శ్రీరామనవమి సందర్భంగా రాముల వారి కళ్యాణ మహోత్సవానికి ఏలూరు నుంచి భద్రాచలం వరుకు పాదయాత్ర గా వెళ్తున్న భక్తులకు వాసవి క్లబ్ గ్రేటర్ మరియు పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అల్పాహారం ఏర్పాటు చేసారు ఈ కార్యక్రమం లో వాసవి క్లబ్ ఇంటర్ నేషనల్ కో ఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు, వాసవి క్లబ్ అధ్యక్షులు మండవల్లి సురేష్, పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు దారా ప్రసాద్, సభ్యులు ప్రదీప్, పోసి, వినోద్ తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ పాలనలో సన్న బియ్యం

మల్రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు చింతపట్లలో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 4**(నేటి శుభోదయ):** కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం పంపిణీ చింతపట్ల గ్రామంలో గ్రామ అధ్యక్షుడు పెండాల యాదగిరి మాట్లాడుతూ ఇన్ని రోజులుగా ఎదురుచూస్తున్న సన్న బియ్యం కల నెరవేరింది అన్నారు కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిన ప్రకారం ఇచ్చిన పథకాలన్నీ అమలు చేస్తామన్నారు అలాగేచింతపట్లగ్రామంలో ప్రభుత్వంనుంచి వచ్చే ప్రతి పథకాన్నిపేదప్రజలకు చేరేంతవరకు కృషి చేస్తాం కార్యక్రమంలో మాజీ సింగిల్ విండ్ వైస్ చైర్మన్ లిక్కి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పక్షపాతి పేద ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు కృషిచేస్తూనే ఉంది అన్నారు అదేవిధంగా పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ షాహిన్ ఇబ్రహీం మాజీ ఉపసర్పంచ్ సుధాకర్ రెడ్డి గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు ఎనుముల శ్రీనివాస్ రెడ్డి అదేవిధంగా మచ్చ జంగయ్య అనంతపురం వేణు లింగంపల్లి రమేష్ బండ పర్వతాలు నరేష్ బండి బుచ్చయ్య బుచ్చిరెడ్డి కాంగ్రెస్ పార్టీ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

రాచకొండ కమిషనర్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 4 (నేటి శుభోదయ): రాచకొండ పోలీస్ కమీషనర్ సుధీర్ బాబుని కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. నగరంలోని కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం ఆయన్ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ నెల 14వ తేదీన కుంట్లూరులో తమ కార్యాలయం ప్రారంభోత్సవానికి హాజరు కావాలని ఆహ్వానం పలికారు. రాచకొండ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం సిపి సుధీర్ బాబు చూపుతున్న చొరవను కొనియాడారు. రాచకొండ కమిషనర్ ను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బర్రె రాజ్ కుమార్, పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ ఆర్మె నగర్ 17వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ మండల కోటేశ్వర్ రావు, కాంగ్రెస్ ఎస్సీ సెల్ పెద్ద అంబర్ పేట అధ్యక్షులు బొర్ర శ్రీకాంత్, ఎల్బి నగర్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ రాజశేఖర్ లు ఉన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల మొదటి వార్షికోత్సవంలో

పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్ ప్రతినిధి.ఏప్రిల్4(నేటి శుభోదయ): శంషాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ ప్రగాణంలో ఏర్పాటు చేసిన డిగ్రీ కాలేజ్ మొదటి వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... రాజేంద్రనగర్

నియోజకవర్గంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు ప్రాముఖ్యతను ప్రస్తావించారు. ప్రతి విద్యార్థి ఆర్థిక పరిస్థితులు ఎంతగానో ప్రభావితం చేస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో, ఉచిత విద్య అందించడం ద్వారా సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతోనే ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థాపనతో ప్రాంతీయ విద్యార్జులకు మెరుగైన విద్యను అందించడమే కాకుండా, విద్యార్థతలను అభివృద్ధి చేయడానికి ఇది గొప్ప అవకాశం అని పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయిలో విజయం సాధించేందుకు ఈ కళాశాల మరింత తోడ్పడాలని ఆకాంక్షించారు. కార్యక్రమం లో మాజీ మున్సిపాలిటీ చైర్మెన్ కోలన్ సుష్మ మహేందర్ రెడ్డి,నార్సింగి మార్కెట్ మాజీ చైర్మెన్ డి,వెంకటేష్ గౌడ్, మాజీ కాన్సిలర్ మేకల వెంకటేష్, కళాశాల ప్రిన్సిపాల్ హీమ బిందు, స్టాఫ్ మరియు స్థానిక నాయకులు ఉన్నారు.

చిరు వీధి వ్యాపారుల జీవనోపాధికి

ప్రభుత్వం సహకరించాలి.అందె లక్ష్మణ్

గండిపేట ప్రతినిధి.ఏప్రిల్ 4(నేటి శుభోదయ): వీధి వ్యాపారులకు ఎలాంటి ప్రభుత్వం కల్పించకుండా చూడాలని మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అందె లక్ష్మణ్ రావు అన్నారు.రక్షణార్తం వారి జీవనోపాధి సరళంగా సాగడానికి అనుకూలముగా భారత పార్లమెంట్ యాక్ట్ 2014 లో అమలు పర్చడం జరిగినదనీ అట్టి చట్టానికి పూర్తి మద్దతుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా 2020 సంవత్సరంలో జూన్ నెల 10 వ తేదీన గవర్నమెంట్ ఆర్డర్ 89 విడుదల చేయడం జరిగినదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ది సిటిజన్స్ కౌన్సిల్ ముఖ్య కార్యదర్శి షేక్ ఆరీఫ్ మొహమ్మద్,కార్యదర్శి ఉపెందర్నాథ్ రెడ్డి, కోశాధికారి దిలీప్ కక్కడ్, కమిటీ సభ్యులు బొడ్డు శ్రీధర్, సుమనళిని తది తరులు మునిసిపల్ కమిషనర్ ను కలసి మణికొండ మున్సిపాలిటీ వారు తలపెట్టిన తాయి బజార్ వసూళ్లు చట్ట విరుద్ధమని, వీధి వ్యాపారుల రక్షణ పేరుతో వారిని భక్షణ కావిస్తున్నారని కావున మణికొండ మున్సిపాలిటీ యాక్షన్ ను కాన్సల్ చేయమని డిమాండ్ చేస్తూ వినతి పత్రం సమర్పించడం జరిగినది.

శంకర్ పల్లి మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను

పరిశీలించిన శంకర్ పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు

శంకర్ పల్లి : ఏప్రిల్ 4 (నేటి శుభోదయ): శంకర్ పల్లి మండలం లోని రైతులు వాళ్లు పండించినటువంటి ఉల్లిగడ్డ అందరు తీసుకొచ్చి మార్కెట్లో బీట్లకు పెడితే వారికి గిట్టుబాటు ధరలతో పాటు. మార్కెట్ యార్డ్ కూడా విక్రయాలు జరగడం ద్వారా లాభాలు ఉండే అవకాశం ఉంటుంది. మార్కెట్ యార్డులో రైతులకు కావలసినటువంటి త్రాగే నీరు వసతి లేక గతం లో వున్న ఫిల్టర్ కూడా పని చేయడం లేదని తెలుసుకోవడం జరిగింది. దీనితోపాటు సేంద్రియ ఎరువులు తయారుచేసి వ్యవసాయదారులకు. సేంద్రియ ఎరువులు ఎలా తయారు చేయాలి అనే పరికరాలను కూడా పరిశీలించడం జరిగింది. ..గోదాంలో. రైతులు పండించిన పంటలు లేక ఖాళీగా పడి ఉన్న . గోదామును కూడా పరిశీలించడం జరిగింది.

శంకర్ పల్లి మండలం మార్కెట్ కు సంబంధించినటువంటి రైతులు వాళ్లు పండించినటువంటి పంటలను హైదరాబాదు పటాన్చెరు సంగారెడ్డి చేవెళ్ల పంపించి అక్కడ అమ్మకాలు అమ్ముకోవడం జరుగుతుంది. పై విషయాలపై గ్రామాలలో ఉన్న రైతులను గ్రామ గ్రామముగా చైతన్యపరిచే కార్యక్రమాలు కూడా చేపట్టాలని .అతి తొందరలో మార్కెట్ కమిటీ మీటింగ్ పెట్టి తదుపరి ప్రణాళికను తయారు చేద్దామని. చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు. రవీందర్ రెడ్డి, ప్రశాంత్ కుమార్, యాదిరెడ్డి, సుధాకర్ రెడ్డి, సుశీల శంకర్. కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ ముదిరాజ్, మార్కెట్ ఆఫీసు సిబ్బంది. పాల్గొనడం జరిగింది.

మణికొండ మున్సిపాలిటీలో

ఘనంగా మాజీ కౌన్సిలర్ శైలజ జన్మదిన వేడుక



గండిపేట ప్రతినిధి.ఏప్రిల్ 4(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ శైలజ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి.మైలర్ దేవ్ పల్లి లోని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో శైలజ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో శైలజ చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శైలజకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు రామకృష్ణ రెడ్డి, బుద్దోళ్లు కావ్య శ్రీరాములు, నార్సింగి మాజీ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బుద్దోళ్లు శ్రీరాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఏర్పుల కుమార్ లక్ష్మి, శ్రీ నాయకులు శ్రవణ్ కుమార్ తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా శైలజ గారు మాట్లాడుతూ, తన జన్మదిన వేడుకలకు విచ్చేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

ప్రధాని మోదీ పోకడలతో దేశం లో కులమతాల వ్యత్యాసంతో

విష బీజాలు నాటుకుంటున్నాయి. కె ఎల్ ఆర్

జల్ పల్లి ప్రతినిధి.ఏప్రిల్ 4(నేటి శుభోదయ): దేశ ప్రధానిగా అధికారం చేపట్టిన నరేంద్ర మోడీ కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కులమతాలను రెచ్చగొట్టి పాలిస్తున్న పాలన బడుగు బలహీన వర్గాలను విచ్ఛిన్నం చేస్తుందని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే కించన్ కిచెన్ అన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని మరాటి భవన్ లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" కార్యక్రమం – కాంగ్రెస్ నాయకుల నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.... భారత దేశం హిందువుల దేశమని ప్రధాని మోదీ ప్రతి సందర్భంలో కుల మతాలను ముఖ్యంగా మతాన్ని హిందూ మతాన్ని అడ్డుపెట్టుకుని రాజ్యమేలుతూ సెక్యులర్ పార్టీలుగా ఉన్న వాటిపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. మతాలను పక్కకు పెట్టి అందరూ ఐక్యతక ఉండకపోతే

రాబోయే రోజులు మరింత ప్రమాదకరంగా మార్చే యోచనలో మోడీ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన తీవ్రంగా విమర్శించారు. భారతదేశం ఒక్క హిందువులదే కాదని అసలు భారతదేశంలో హిందువులదే కాదన్నారు. కుల మతాలకు భిన్నంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్లను ప్రతి ఒక్కరూ చదవాలని ఆయన పిలుపునిచ్చారు. మతాలను రెచ్చగొట్టి అధికారంలోకి వస్తున్న బిజెపి ప్రభుత్వానికి దేశ ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రధానంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజా రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని అందుకు వ్యతిరేకంగా పనిచేస్తున్న బిజెపి నేతల వ్యవహార శైలిని ఎప్పటికప్పుడు ఎండగట్టాలని ఆయన కార్యకర్తలను సూచించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాలతో అధికారంలో ఉన్న ప్రాంతాలలో ప్రజలంతా సుఖ సంతోషంగా ఉన్నారని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సందర్భంగా ప్రతి ఒక్కరూ కిచెన్ నగర్ లక్ష్మారెడ్డి సందేశం మేరకు అందరూ సమానమైనని ప్రతిజ్ఞ చేశారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి లోతుగా తీసుకెళ్లే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తీసుకువెళ్లి ప్రజలను చైతన్యవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు బాపూజీ, అంబేద్కర్ మరియు భారత రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమం ప్రజలలో చైతన్యాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మేయర్ చిరిగింత పారిజాత నర్సింహారెడ్డి , జలపల్లి మున్సిపాలిటీ కో ఆర్డినేటర్ షేక్ జహంగీర్, హైమద్ బాం అబ్దుల్ ప్రసంగించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె తీయిస్తే తప్ప దేశ ప్రజలకు సుఖసంతోషాలు ఉండవని వారు వ్యాఖ్యానించారు. ప్రధానంగా సెక్యులరిజం పాటించే ప్రభుత్వాలే మేలని వారి అభిప్రాయపడ్డారు.ఈకార్యక్రమంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ఇంచార్జ్ వినోద్ కుమార్, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు టిపిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి,బడంగ్ పేట్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహా రెడ్డి,మాజీ కౌన్సిలర్ బుడమాల యాదగిరి,షేక్ జహంగీర్, జల్ పల్లి 16వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి యంజాల శ్రీనివాస్, బారి, మస్తాన్, .రవికుమార్, కంచె లక్ష్మీనారాయణ, ఎంజాల శ్రీనివాస్,షేక్ జహిరుద్దీన్, సయ్యద్ నవాజ్, నవీన్ గౌడ్, మహేందర్ గౌడ్ ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

యాచారం సబ్ ఇన్స్పెక్టర్ ఉయ్యాల మధు

మాల్ లో అర్బన్ బ్రాండ్స్ మెన్స్ వేర్ షాప్ ఓపెనింగ్

ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 04 (నేటి శుభోదయ): యాచారం మండల యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని యాచారం సబ్ ఇన్స్పెక్టర్ ఉయ్యాల మధు అన్నారు.శుక్రవారం యాచారం మండలం మాల్ గ్రామంలో సిద్ధగొని రామకృష్ణ,గొల్లపల్లి వరుణ్ ఏర్పాటు చేసిన అర్బన్ బ్రాండ్స్ మెన్స్ వేర్ షాప్ ని అయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో యువత సమయాన్ని వృధా చేయకుండా ఆర్థికంగా ఎదగడానికి స్వయం ఉపాధి రంగాలను ఎంచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో రైటర్ మురళీ,తెలంగాణ పత్రిక రిపోర్టర్ పల్లపు విజయ్,చిన్నోళ్ళ శ్రీకాంత్,సీకిలమెట్ల కిరణ్,మించ రాజు తదితరులు పాల్గొన్నారు.

ధ్వజస్తంభ ప్రతిష్ఠలో పాల్గొన్న పిన్నెల్లి

(నేటి శుభోదయ): 4 ఏప్రిల్ పల్నాడు జిల్లా కారంపూడి: కారంపూడి మండలం రెడ్డిపాలెం గ్రామంలో శుక్రవారం కోదండరామ స్వామి దేవాలయంలో ధ్వజస్తంభన ప్రతిష్ఠాపన కార్యక్రమం రంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాచర్ల మాజీ ఎమ్మెల్యే, వైసీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్థులు పిన్నెల్లికి స్వాగతం పలికి, పూజల అనంతరం సత్కరించారు. అనంతరం స్వామి వారికి పట్టు వస్త్రము సమర్పించారు. యనుముల, మురళీధర్ రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్ గా యారవ రమాదేవి ఎన్నికతో

పామూరు పట్టణంలో మిన్నంటిన సంబరాలు

యారవ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేసిన అభిమానులు



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు): కనిగిరి ఏఎంసీ చైర్మన్ గా టిడిపి యువ నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త, ట్రబుల్ షూటర్ యారవ శ్రీనివాసులు సతీమణి యారవ రమాదేవి ఎన్నిక కావడంతో పట్టణంలో సంబరాలు మిన్నంటాయి. పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, 12వ వార్డు మస్తాన్, పలువురు ముస్లిం నాయకుల ఆధ్వర్యంలో టపాకాయలు పేల్చి,స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వందలాదిమంది యారవ అభిమానులు ఫోన్ ద్వారా, సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలిపారు

అనాధ శవానికి అంతక్రియలు..

మానవత్వం చాటుకున్న మానవ సేవా సమితి

(నేటి శుభోదయ): 4 ఏప్రిల్ పలనాడు జిల్లా వినుకొండ : వినుకొండ: ఓ అనాధ శవానికి అంతక్రియలు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు మానవ సేవా సమితి సభ్యులు. వినుకొండ పట్టణం ప్రభుత్వ ఆసుపత్రిలో అనాధ శవానికి అంతక్రియలు చేసేందుకు సీనియర్ కౌన్సిలర్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత, మానవ సేవా సమితి అధ్యక్షులు పివి సురేష్ బాబు ఆధ్వర్యంలో హెల్పింగ్ హార్డ్ సమస్త యువకులు ముందుకొచ్చారు. అనారోగ్యంతో ప్రభుత్వ ఆసుపత్రి నందు మరణించిన అనాధ శవానికి వారు అంతక్రియలు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పివి సురేష్ బాబు మాట్లాడుతూ కరోనా సమయంలో మానవ సేవాసమితి, హెల్పింగ్ హార్ట్ సమస్త సభ్యులు ఎంతోమంది అనాధ శవాలకు అంతక్రియలు జరిపి మానవత్వాన్ని చాటుకుందని అన్నారు. అనాధలకు అభాగ్యులకు సమస్త సభ్యులు అండగా నిలిచి చేతనైన సహాయ సహకారాలు అందిస్తూ స్వచ్ఛంద సేవలు అందిస్తున్నారని తెలిపారు. అనాధ శవం అంతక్రియలో సమస్త సభ్యులు పువ్వాడ కృష్ణ, షేక్. సర్కార్ నాగూర్, సయ్యద్ జాబీర్, వట్టి కోటి ప్రసాద్, షేక్. యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

మంథని, ఏప్రిల్ -04 (నేటిశుభోదయ): మంథని మండలం గుంజపడుగు గ్రామంలో ఇటీవల అకాల మరణం చెందిన పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షుడు అరిశనపెల్లి శ్రీనివాస్ కుటుంబానికి స్నేహితులు శుక్రవారం రూ.2 లక్షల ఆర్థిక సాయం అందజేశారు.మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన అరిశనపెల్లి శ్రీనివాస్ కొద్ది రోజుల క్రితం అకాల మరణం చెందాడు. విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు కుటుంబానికి అండగా నిలవడానికి నగదు సేకరించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం సంతాప సభకు హాజరైన స్నేహితులు మాట్లాడుతూ... అందరితో మమేకమై కలివిడిగా కష్టసుఖాలను పంచుకునే ఆప్తమిత్రుడు దూరమవ్వడం చాలా బాధాకరమన్నారు. భౌతికంగా మా మధ్య లేకపోయినా మిత్రునితో గడిపిన క్షణాలు, మాపై చూపించిన ఆదరాభిమానాలు ఏనాటికి చెరగని స్మృతులుగా మా మధ్య మెదలాడుతూనే ఉంటాయన్నారు. శ్రీనివాస్ కుటుంబానికి భవిష్యత్తులో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఢిల్లీ (ఆర్మెస్టా కళాకారుల బృందం) వారి ఆత్మీయ అభిమానంతో చేసిన కార్యక్రమంలో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వర్షం వచ్చిన వేళ.....

పులిచెర్ల,ఏప్రిల్ 04 ,(నేటి శుభోదయ : యశ్వంత్ రెడ్డి)-

పులిచర్ల తలుపు తట్టిన మేఘాల గానం.
కల్లూరు కోనల్లో కలలే రేకెత్తినై,
ప్రజల ముఖాల్లో పూలు పూస్తున్నాయి.
రైతు కన్నుల్లో ఆశల మెరుపు,
తడి భూమిలో జీవం చెరిగిన శబ్దం.
పిల్లల ఆటలే జలజల గీతం,
వాన చినుకుల పాటకు నృత్యం.
ఎండెల్లి పొలాల్లో నిండిన ఆనందం,
తల్లిగా కురిసిన వరుణుడి వరదానం.
ఈ క్షణాలే మమతల కిరణం,
మన పల్లెకు వర్షంతో వచ్చిన ప్రాణం.

రామం భజే ఆడియో సీడి నీ ఆవిష్కరించిన

కలెక్టర్ జితేష్ వి పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 04, (నేటి శుభోదయ), దేశ విదేశాల నుండి శ్రీ సీతారామచంద్ర స్వామిని దర్శించుకునే భక్త జనానికి వినుల విందైన సంగీతంతో పాటు, మైమరిపించే గానామృతంతో భక్తజనం పులకించడానికి ఎన్నిసార్లు విన్న తనివి తీరని రామాయణ గాధ భద్రాచల సీతారామ చంద్ర స్వామిదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏ ఆర్ మ్యూజికల్స్ సంస్థ వారు రూపొందించిన రామం భజే ఆడియో పాట సిడిని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి చరిత్ర ఎన్ని సార్లు చదివినా, పాటలు విన్న తనివి తీరదని, అటువంటి సీతారామచంద్ర స్వామి కొలుస్తూ ఆయన చరిత్రను పాట రూపంలో రూపొందించి భక్తుల దరికి చేరడంలో కృషిచేసిన ఏఆర్ మ్యూజికల్స్ సంస్థ సభ్యులకు ఈ సందర్భంగా అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ మ్యూజిక్ అధ్యక్షులు శ్రీరామ్, రమేష్, హరినాథ్, సభ్యులు రచయిత మూర్తి, గాత్రం అరుణ రామ్, సంగీతం దేవి ప్రేమ్, వీరభద్రరావు లక్ష్మి శివరాంజీ, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

అధికారం కోసం అడ్డదారులొద్దు

సమావేశంలో మాట్లాడుతున్న కేసీఆర్. చిత్రంలో కేటీఆర్, సబిత, మాగంటి గోపీనాథ్

మోదీ సర్కారు ఎన్ని ప్రభుత్వాలను కూల్చిందో తెలుసు

బీజేపీ అసలు స్వరూపాన్ని జనం అర్థం చేసుకుంటున్నారు

ఎర్రవల్లిలో హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నేతలతో మాజీ సీఎం కేసీఆర్

హైదరాబాద్: ప్రజలు మెచ్చి అధికారం ఇవ్వాల్సిందే తప్ప..దాని కోసం అడ్డదారులు తొక్కాల్సిన అవసరం తమకు లేదని బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. రాజకీయంగా నైతిక విలువలు పాటిస్తూ ప్రజలతో మమేకమైతే మరో మూడేళ్లలో అధికారం మళ్లీ బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఏప్రిల్ 27న వరంగల్‌లో నిర్వహించే రజతోత్సవ మహాసభ ఏర్పాట్లకు సంబంధించి శుక్రవారం ఎర్రవల్లి నివాసంలో కీలక సమావేశం నిర్వహించారు. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ ముఖ్యనేతలతో జరిగిన ఈ భేటీలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా పాల్గొన్నారు. 'బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలతోపాటు కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌ను సంప్రదిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. కానీ ప్రజలు ఓట్లు వేసి ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కూల్చే ఉద్దేశం లేదు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అడ్డదారిలో ఎన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూల్చి అధికారంలోకి వచ్చారో చాట్ జీపీటీ, గూగుల్‌లో వెతికినా తెలుస్తుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో విఫలమైంది. కొందరు అవగాహన రాహిత్యంతో బీజేపీ మెరుగవుతుందని అనుకుంటున్నారు. కానీ ఆ పార్టీ క్రమంగా బలహీనమవుతోంది. అబద్ధాలను ప్రచారం చేసి ఎక్కువ కాలం అధికారంలో కొనసాగుతానని బీజేపీ భ్రమపడింది. వాపును చూసి బలుపు అనుకున్న బీజేపీ అసలు స్వరూపాన్ని ప్రజలు అర్థం చేసుకుంటున్నారు'అని కేసీఆర్ వ్యాఖ్యానించారు.

ప్రతిష్టాత్మకంగా జన సమీకరణ

ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగే బహిరంగ సభకు దూరాభారాన్ని దృష్టిలో పెట్టుకుంటూ జన సమీకరణపై దృష్టి పెట్టాలని పార్టీ నేతలను కేసీఆర్ ఆదేశించారు. సమావేశంలో మాజీ మంత్రులు సబితాఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్సీ లు శంభీపూర్ రాజు, నవీన్‌రావు, వాణిదేవి, దా సోజు శ్రవణ్, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, మాగంటి గోపీనాథ్, బండారి లక్ష్మారెడ్డి, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, ముఠా గోపాల్, మర్రి రాజశేఖర్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్‌లతో పాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు పాల్గొన్నారు. మాజీ ఎంపీ జోగినపల్లి సంతోశ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, పార్టీ నేత కల్వకుంట్ల వంశీధర్‌రావు ఎర్రవల్లిలో జరుగుతున్న సమావేశాలను సమన్వయం చేస్తున్నారు.

డిఎంకెకు ఎదురుదెబ్బ.. నీట్ అభ్యర్థనను తిరస్కరించిన రాష్ట్రపతి

న్యూఢిల్లీ : వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే నీట్ పరీక్ష విషయంలో డిఎంకె ప్రభుత్వానికి ఎదురు దెబ్బ తగిలింది. నీట్ పరీక్ష నుంచి తమ రాష్ట్రాన్ని మినహాయించాలని తమిళనాడు చేసిన అభ్యర్థనను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరస్కరించారు. ఈ విషయాన్ని తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ శుక్రవారం జరిగిన అసెంబ్లీలో ప్రకటించారు. నీట్ నగర విద్యార్థులకు, ధనవంతులకు మాత్రమేనని.. పేద విద్యార్థుల కలలకు దూరమని, సామాజిక న్యాయానికి విరుద్ధమని స్టాలిన్ ఈ సందర్భంగా అన్నారు. ఈ విషయంపై కేంద్రం తమ అభ్యర్థనను తిరస్కరించినా.. తమ పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి దీనిపై చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. కాగా, నీట్‌పై స్టాలిన్ అసెంబ్లీలో మాట్లాడుతూ.. నీట్ పరీక్ష అమల్లోకి వచ్చిన తర్వాత పేద విద్యార్థులు వైద్య విద్యనభ్యసించాలనే కలలు నెరవేరవు. వారు కోచింగ్‌కి వెళ్లలేరు. ఈ నీట్ పరీక్ష గ్రామాల్లోని వైద్య సేవను ప్రభావితం చేస్తుంది. ఈ నీట్ పరీక్ష కేవలం నగర విద్యార్థులకు, ధనవంతులకు మాత్రమే ఉపయోగకరంగా ఉంటుంది. ఇది సామాజిక న్యాయానికి విరుద్ధం. ఈ పరీక్షపై తమిళనాడు ప్రజలు, రాజకీయ పార్టీలు, విద్యార్థులు అందరూ ఏకాభిప్రాయంతోనే ఉన్నారు. ఈ అంశంపై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి.. ఈ పరీక్షకు వ్యతిరేకంగా తీర్మానాన్ని ఆమోదించి కేంద్రానికి పంపితే.. అన్ని అభ్యర్థనలను కేంద్రం రద్దు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. నీట్ పరీక్ష వల్ల వైద్యవిద్యను చదవలేక చాలా మంది విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. ఈ నేపథ్యంలోనే తమిళనాడు నీట్‌ను రద్దు చేసి.. ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల ఆధారంగా విద్యార్థులను వైద్యవైద్యకు అనుమతించాలని తమిళనాడు తీర్మానించింది. ఈ సమస్యపై సమీక్షించడానికి ప్రభుత్వం ఎ.కె రాజన్ నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ సిఫార్సుల మేరకు అసెంబ్లీ నీట్‌కు వ్యతిరేకంగా ఓ తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించిన తర్వాత ఈ అభ్యర్థనను కేంద్రానికి పంపింది. అయితే 2022 ఫిబ్రవరి 5న కేంద్రం ఈ అభ్యర్థనను తిరస్కరించింది. మరోసారి ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి.. నీట్‌కి వ్యతిరేకంగా ఫిబ్రవరి 8 20022న అసెంబ్లీలోని బిల్లును ఆమోదించింది. 2002 నుంచి కేంద్రం అమలు చేస్తున్న ఈ పరీక్షా విధానంపై తమిళనాడు వ్యతిరేకిస్తూనే వస్తోంది. తమిళనాడు అభ్యర్థనను రాష్ట్రపతి ఆమోదించకపోవడం పట్ల స్టాలిన్ కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ఈ చర్యను ప్రజాస్వామ్య సమాఖ్య వ్యవస్థలో నల్లని పేజీగా ఆయన అభివర్ణించారు. బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తమిళనాడు ప్రజల్ని అగౌరవపరిచిందని ఆయన ఆరోపించారు. అసెంబ్లీ తీర్మానాలను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోదు. ఈ చర్యలను ప్రజలను గమనిస్తున్నారు. కేంద్రం తమ అభ్యర్థనను తిరస్కరించి ఉండవచ్చు కానీ.. నీట్ పరీక్షపై తమ పోరాటం ఆగదు అని స్టాలిన్ చెప్పారు. నీట్‌పై న్యాయ నిపుణులను సంప్రదించి కోర్టులో దీనిపై సవాల్ చేస్తామని ఆయన ప్రకటించారు. దీనిపై ఏప్రిల్ 9న సచివాలయంలో రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి రాజకీయ పార్టీల నేతలు హాజరుకావాలని ఆయన కోరారు. తల్లిదండ్రులు, విద్యార్థుల కోరికల్ని నెరవేర్చేందుకు తమిళనాడు ప్రభుత్వం అన్నివిధాల ప్రయత్నాలు చేస్తుందని స్టాలిన్ అన్నారు.

కోల్‌కతా, అహ్మదాబాద్, చెన్నైల్లో హోరెత్తిన నిరసనలు

న్యూఢిల్లీ : పార్లమెంట్ ఆమోదించిన వివాదాస్పద వక్ఫ్ సవరణ బిల్లుని వ్యతిరేకిస్తూ నిరసనలు హోరెత్తాయి. కోల్‌కతా, చెన్నై, అహ్మదాబాద్‌లలో శుక్రవారం ప్రార్థనలు ముగిసిన అనంతరం ముస్లింలు ఆందోళనలు చేపట్టారు. ఆందోళనలో భాగంగా పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో వేలాది ముస్లింలు జాతీయ జెండాను చేబూని రోడ్డెక్కారు. 'వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తున్నాం', 'మేము వక్ఫ్ సరవణలను వ్యతిరేకిస్తున్నాం' అనే ప్లకార్డులను ప్రదర్శించారు. 'జాయింట్ ఫోరమ్ ఫర్ వక్ఫ్ ప్రొటెక్షన్' ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టారు. అహ్మదాబాద్‌లో శాంతియుతంగా నిరసన చేపడుతున్న ముస్లింలపై పోలీసులు విరుచుకుపడ్డారు. రోడ్డుపై కూర్చున్న ముస్లింలను పోలీసులు అక్కడి నుండి బలవంతంగా తరుముతున్న దృశ్యాలు స్థానిక మీడియాలో వైరల్‌గా మారాయి. చెన్నైలోనూ ఉద్రిక్త పరిస్థితులు కనిపిస్తున్నాయి. నటుడు విజరు పార్టీ తమిళగ వెట్రి కజగం (టివికె) రాష్ట్ర వ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. చెన్నైతో పాటు ముఖ్య పట్టణాలైన కోయంబత్తూర్, తిరుచిరాపల్లిలో టివికె కార్యకర్తలు నిరసనలు చేపట్టారు. 'వక్ఫ్ బిల్లుని వ్యతిరేకించండి', 'ముస్లింల హక్కులను హరించవద్దు' అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ బిల్లు ప్రజాస్వామ్య వ్యతిరేకమని విజరు పేర్కొన్నారు. ఈ బిల్లును ఆమోదించడం భారతదేశ లౌకిక పునాదిపై దాడిగా అభివర్ణించారు.

విశాఖ రుషికొండ భవనాలను సైన్స్ అండ్ టెక్నాలజీ మ్యూజియంగా మార్చాలి

విజయవాడ : విశాఖపట్నం రుషికొండ భవనాలను సైన్సు అండ్ టెక్నాలజీ మ్యూజియంగా మార్చాలని కోరుతూ. ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబుకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు శుక్రవారం లేఖ రాశారు. విశాఖపట్నం నగరంలోని రుషికొండపై గత ప్రభుత్వం నూతనంగా నిర్మించిన అతిథి గృహం నిర్వహణపై రాష్ట్ర కేబినేట్ చర్చల్లో డిస్టినేషన్ వెడ్డింగ్‌లకు ఇవ్వాలని, సుప్రీం కోర్టు బెంచ్ పెట్టడానికి కేంద్రాన్ని కోరాలని రకరకాల ఆలోచనలు చేస్తున్నట్లు పత్రికలలో వచ్చిందని తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సందర్శించి ఏం చేయాలో చెబితే మంత్రి మండలి నిర్ణయించబోతున్నట్లు తెలిసిందన్నారు. ఈ అంశంపై తాను గత సంవత్సరం నవంబర్ 16న సిఎంకు ఒక ఉత్తరం రాసినట్లు శ్రీనివాసరావు గుర్తు చేశారు. గత ప్రభుత్వం విలాసవంతమైన ఈ భవనాన్ని నిర్మించడానికి సుమారు రూ.500 కోట్ల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిందని వివరించారు. ప్రజాధనంతో నిర్మించిన ఈ భవనం ప్రజలకే ఉపయోగపడాలని, ఆ రీత్యా పిల్లలు మొదలుకొని పెద్దల వరకు స్వేచ్ఛగా భవనంలోకి అడుగుపెట్టి చూడడానికి అవకాశం కల్పించాలని కోరారు. రాష్ట్ర విభజన తరువాత హైదరాబాదు, బెంగళూరు తరహాలో విజ్ఞానవంతమైన సైన్సు మ్యూజియం ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడా లేదు అని స్పష్టం చేశారు. ఆధునిక ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించాలన్న ప్రభుత్వ లక్ష్యానికనుగుణంగా సైన్సు అండ్ టెక్నాలజీ మ్యూజియంను ఈ భవనంలో ఏర్పాటు చేస్తే విద్యార్థులకు, యువతకు స్ఫూర్తివంతంగా ఉంటుందని, ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందని సూచించారు. ఇందుకవసరమైన నిధులను ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలని అన్నారు. తద్విరుద్ధంగా సంపన్నుల విలాసాలకు దీన్ని వినియోగిస్తే అది ప్రజాతీర్పును ఉల్లంఘించడమే అవుతుందని చెప్పారు. పై సూచనను గమనంలో ఉంచుకొని గత ప్రభుత్వ హయాంలో అత్యంత వివాదాస్పదమైన ఈ భవనాన్ని ప్రస్తుత ప్రభుత్వ హయాంలో అర్థవంతంగా మార్చగలరని సిఎం చంద్రబాబును వి.శ్రీనివాసరావు కోరారు.

ప్రతీకారం తప్పదు

ట్రంప్ సుంకాలపై దేశాల ధ్వజం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన తాజా టారిఫ్‌లపై ప్రపంచ దేశాలన్నీ మండిపడుతున్నాయి. ప్రపంచ వాణిజ్య యుద్ధానికి తెర తీశారంటూ దుయ్యబడుతున్నాయి. ప్రతీకారం తప్పదని ఆయా దేశాల అధినేతలు స్పష్టం చేశారు. వాణిజ్య యుద్ధాలు ఇరు పక్షాలను దెబ్బతీస్తాయని జర్మనీ హెచ్చరించింది. తమపై ట్రంప్ విధించిన 10 శాతం సుంకాన్ని ఎదుర్కోవడానికి లాటిన్ అమెరికాలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన బ్రెజిల్ బుధవారం ఒక చట్టాన్ని ఆమోదించింది.

దెబ్బకు దెబ్బ: ఈయూ

యూరోపియన్ యూనియన్‌పై 20 శాతం సుంకాలను యూరప్ దేశాలన్నీ తీవ్రంగా ఖండించాయి. ఇది పూర్తిగా అన్యాయమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశాయి. "అమెరికా వస్తువులకు ఈయూ అతి పెద్ద మార్కెటని ట్రంప్ మర్చిపోయినట్టున్నారు. యూఎస్‌పై ప్రతీకార సుంకాలు విధిస్తాం"అని హెచ్చరించాయి. "ఈయూ ఉక్కుపై అమెరికా సుంకాలకు ప్రతిస్పందనగా ప్రతీకార ప్యాకేజీని ఖరారు చేస్తున్నట్టు ఈయూ అధ్యక్షురాలు ఉర్సులా వాండర్ లెయన్ ప్రకటించారు. చర్చలు విఫలమైతే తమ ప్రయోజనాలను, వ్యాపారాలను రక్షించుకోవడానికి మరిన్ని ప్రతీకార సుంకాలు తప్పవని స్పష్టం చేశారు. అయితే ఈ సుంకాల యుద్ధంతో అంతిమంగా నష్టపోయేది ప్రపంచ ఆర్థిక వ్యవస్థేనంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

సమరమే: కెనడా

ప్రపంచ వాణిజ్య వ్యవస్థనే అతలాకుతలం చేసే ట్రంప్ సుంకాలపై పోరాడతామని కెనడా ప్రధాని మార్క్ కార్నీ ప్రతిజ్ఞ చేశారు. ఇతర దేశాలతో పోలిస్తే కెనడాపై తాజా టారిఫ్‌ల ప్రభావం పరిమితమే. అయినా ఉక్కు, అల్యూమినియం, ఆటోమొబైల్స్‌పై అమెరికా సుంకాలు లక్షలాది కెనడియన్లను నేరుగా ప్రభావితం చేస్తాయని కార్నీ ఆక్షేపించారు. ఈ సుంకాలను ప్రతిదాడులతో ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.

మంచిది కాదు: బ్రిటన్

వాణిజ్య యుద్ధం ఎవరికీ మంచిది కాదని బ్రిటన్ ప్రధాని కియిర్ స్టార్మర్ వ్యాఖ్యానించారు. "అన్ని పరిస్థితులకూ మేం సిద్ధంగా ఉన్నాం. ప్రతిస్పందనగా మావైపు నుంచి ఏ చర్యలనూ తోసిపుచ్చలేం"అని పార్లమెంటుకు చెప్పారు.

విచారకరం: జపాన్

ఈ దిగుమతి సుంకాలు చాలా విచారకరమని జపాన్ వ్యాఖ్యానించింది. అవి ప్రపంచ వాణిజ్య సంస్థ, యూఎస్%-%జపాన్ ఒప్పందాలను ఉల్లంఘించడమేనని పేర్కొంది. అమెరికా తమపై విధించిన 36 శాతం సుంకంపై చర్చలు జరుపుతామని అయితే థాయిలాండ్ తెలిపింది. సుంకాల ప్రకటనకు ఒక రోజు ముందే.. అమెరికా దిగుమతులపై ఇజ్రాయెల్ అన్ని సుంకాలను రద్దు చేసినా.. ఫలితం లేకపోయింది. ఇజ్రాయెల్ వస్తువులపై ట్రంప్ 17 శాతం సుంకాలను విధించడంపై ఆ దేశం దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది.

భారీ మూల్యం తప్పదు: ఆస్ట్రేలియా

ఆస్ట్రేలియా గొడ్డు మాంసంపై ట్రంప్ కఠిన ఆంక్షలు దారుణమని ప్రధాని ఆంటోనీ అల్బనీస్ విమర్శించారు. ఇందుకు అమెరికా ప్రజలు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. అయితే, "మేం పరస్పర సుంకాలకు దిగబోం. అధిక ధరలకు, ఆర్థిక మందగమనానికి దారితీసే రేసులో చేరబోం"అని స్పష్టం చేశారు.

కంపెనీలను కాపాడుకుంటాం: స్పెయిన్

దేశీయ కంపెనీలను, పరిశ్రమలను, మొత్తంగా ఆర్థిక రంగాన్ని ఈ సుంకాల ప్రభావం బారినుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ కాపాడుకుని తీరతామని స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంచెజ్ ప్రకటించారు. స్వేచ్ఛా వాణిజ్య ప్రపంచమే తమ లక్ష్యమన్నారు.

గొడవలొద్దు: స్వీడన్

వాణిజ్య అడ్డంకులను కోరుకోవడం లేదని స్వీడన్ ప్రధాని ఉల్ఫ్ క్రిస్టెర్సన్ అన్నారు. "మాకు వాణిజ్య యుద్ధం వద్దు. అమెరికాతో కలిసి వాణిజ్యం, సహకార మార్గంలో పయనించాలని, తద్వారా ఇరు దేశాల ప్రజలు మెరుగైన జీవితాన్ని ఆస్వాదించాలని కోరుకుంటున్నాం"అని చెప్పారు.

హానికరమైన సుంకాలు: ఇటలీ

ట్రంప్ సుంకాలను ఆయన మిత్రులారా, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని ఘాటుగా విమర్శించారు. ఈ సుంకాలు హానికరమని హెచ్చరించారు, "వాణిజ్య యుద్ధాన్ని నివారించాలి. అది తీవ్రతరం కాకముందే పరిష్కారం కోసం అమెరికా ప్రయత్నించాలి"అని సూచించారు.

ఆర్థిక సంక్షోభం: ఫ్రాన్స్

ట్రంప్ సుంకాలు అతి పెద్ద ఆర్థిక సంక్షోభానికి దారి తీస్తాయని ఫ్రాన్స్ ఆందోళన వెలిబుచ్చింది. ఫ్రెంచ్ వైన్, స్పిరిట్స్ ఎగుమతులపై ఇవి గణనీయ ప్రభావం చూపుతాయని ప్రభుత్వ ప్రతినిధి సోఫీ ప్రైమాస్ వ్యాఖ్యానించారు.

తక్షణం రద్దు చేయాలి: చైనా

ఏకపక్ష టారిఫ్‌లను అమెరికా తక్షణం రద్దు చేయాలని చైనా డిమాండ్ చేసింది. ప్రపంచ ఆర్థికాభివృద్ధికి ఇవి గొడ్డలి పెట్టని అభిప్రాయపడింది. అమెరికా ప్రయోజనాలతో పాటు అంతర్జాతీయ సరఫరా గొలు సులను కూడా దెబ్బతీస్తాయని హెచ్చరించింది. విభేదాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని అమెరికాకు సూచించింది.

చర్చలే మార్గం: దక్షిణ కొరియా

ఈ సమస్యకు చర్చలే మార్గమని ద క్షిణ కొరియా అభిప్రాయపడింది. ప్రపంచ వాణిజ్య యుద్ధం వాస్తవ రూపం దాల్చిందని తాత్కాలిక అధ్యక్షుడు హాన్ డక్ సూ అన్నారు. ఆర్థిక మంత్రి, ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్ష జరిపారు. ఈ సంక్షోభాన్ని అధిగమించడానికి శక్తి సామ ర్థ్యాలన్నింటినీ ధారపోద్దామని చెప్పారు.

బియ్యం గింజ కంటే చిన్నది సిరంజీ సూది మొనపై ఉంచొచ్చు అమెరికా పరిశోధకుల ఘనత

బుల్లి పేస్ మేకర్



ప్రపంచంలోనే అత్యంత సూక్ష్మమైన, బియ్యం గింజ కంటే కూడా బుల్లి పేస్ మేకర్‌ను అమెరికా పరిశోధకులు అభివృద్ధి పరిచారు. నార్త్‌వెస్ట్రర్న్ యూ నివర్సిటీకి చెందిన ఇంజనీర్లు గుండెను కృత్రిమంగా పనిచేయించే ఈ చిన్న పరికరాన్ని రూపొందించారు. ఉపయో గం తీరాక శరీరంలోనే కలిసిపోవడం దీని మరో ప్రత్యేకత. శరీరంపై గాటు పెట్టాల్సిన అవసరమేమీ లేకుండా ఇంజెక్షన్ ద్వారానే దీనిని లోపలికి పంపించేయొచ్చు. జర్నల్ నేచర్‌లో ఈ వివరాలు తాజాగా ప్రచురితమయ్యాయి. తాత్కాలిక అవసరాలు కలిగిన శిశువులకు ఇది ఎంతో ఉపయోగకరమని నిపుణులు అంటున్నారు. 'మేం రూపకల్పన చేసిన ఈ డివైజ్ ప్రపంచంలోనే అత్యంత చిన్నదైన పేస్ మేకర్‌గా భావిస్తున్నాం'అని నార్త్‌వెస్టర్న్ బయో ఎలక్ట్రానిక్స్ నిపుణుడు, బృంద సారథి జాన్ ఎ.రోజెర్స్ చెప్పారు. 'ముఖ్యంగా పీడియాట్రిక్ గుండె సర్జరీలకు సూక్ష్మంగా ఉండటం ఎంతో కీలకం. పేస్ మేకర్ ఎంత చిన్నగా ఉంటే అంత మంచిది'అని ఆయన చెప్పారు. చిన్నారులను దృష్టిలో ఉంచుకునే ఈ డివైజ్‌ను రూపొందించామని నార్త్‌వెస్ట్రర్న్ కార్డియాలజిస్ట్ ఇగోర్ ఎఫిమోవ్ చెప్పారు. 'దాదాపు ఒక శాతం శిశువులు పుట్టుకతోనే గుండె సంబంధ లోపాలతో ఉంటున్నా రు. సర్జరీ తర్వాత వీరికి తాత్కాలిక పేస్ మేకర్ అవసరమవుతుంది. దాదాపు వారం పాటు వీరి గుండెలు సొంతంగా రిపేర్ చేసుకుంటాయి. ఆ కీలకమైన సమయంలో ఈ చిన్న పేస్ మేకర్ వారికి సహాయకరిగా ఉంటుంది. ఆ తర్వాత అది శరీరంలో కలిసిపోతుంది. దీనిని తొలగించడానికి మరో సర్జరీ చేయాల్సిన అవసరం కూడా ఉండదు'అని ఎఫిమోవ్ వివరించారు.

ఇదెలా పని చేస్తుందంటే..?

ఛాతీపైన అమర్చే చాలా చిన్నగా ఉండే ఫ్లెక్సిబుల్, వైర్‌లెస్ ప్యాచ్‌లో ఈ పేస్ మేకర్ ఉంటుంది. గుండె స్పందనలు క్రమం తప్పినట్లు గుర్తించిన వెంటనే పేస్ మేకర్‌కు ఈ ప్యాచ్ సిగ్నల్ పంపించి, దానిని యాక్టివేట్ చేస్తుంది. ఇది ఇచ్చే సున్నితమైన స్పందనలు శరీరం, కండరాల ద్వారా అంది గుండె లయను క్రమబద్ధం చేస్తాయి. ఇందులోని అత్యంత సూక్ష్మమైన బ్యాటరీ శరీరంలోని ఫ్లూయిడ్లను ఉపయోగించుకుని విద్యుత్ శక్తిని తయారు చేస్తుంది. దీనికి సాధారణంగా ఉండే ఎలాంటి వైర్లు అవసరం లేదు. దీని వల్ల ఇది చాలా సురక్షితంగా ఉంటుంది. సులభంగా పనిచేస్తుంది. ఇప్పటి వరకు తయారైన పేస్ మేకర్లు రేడియో సిగ్నళ్లపై ఆధారపడగా, ఈ కొత్త డివైజ్ కేవలం కాంతిని ఉపయోగించుకుని గుండె లయను నియంత్రించ గలుగుతుందని రోజెర్స్ చెప్పారు. జంతువులపైన, దాతల ద్వారా అందిన గుండెలపైన చేసిన ప్రయోగాలు సత్ఫలితాలనిచ్చాయని చెప్పారు.

వ్యక్తిగత వివరాలు ఇవ్వటం ఎప్పటికైనా ప్రమాదమే ఆర్థిక, వైద్య, న్యాయపరమైన సమాచారం ఇవ్వొద్దు మన డేటాతోనే లార్జ్ లాంగ్వేజ్ మోడళ్ల ట్రైనింగ్ చాటింగ్ టైంలో సెట్టింగ్ మార్చుకోవటం మేలు

ఏఐకి అంతా చెప్పేస్తున్నారా?



స్పెషల్ డెస్క్: కొత్త వస్తువైనా, టెక్నాలజీ అయినా కంటపడితే దాని అంతుచూడందే కొందరికి నిద్ర పట్టదు. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) విషయంలోనూ చాలామంది పరిస్థితి ఇలాగే ఉంది. చాట్‌జీపీటీ, జెమినీ, గ్రోక్ వంటి ఏఐ టూల్స్‌తోనే ఎక్కువ సమయం గడుపుతున్నవాళ్లు చాలామందే ఉన్నారు. పనులు చక్కబెట్టుకోవటం కోసం, నాలెడ్జ్ కోసం వీటిని వాడుకోవటం మంచిదే. కానీ, విచక్షణ లేకుండా వీటిని మన వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఏఐ టూల్స్‌కు ఏ సమాచారం ఇవ్వచ్చో.. ఏది మన సమాచారంతోనే ఎల్ఎల్ఎం ట్రైనింగ్ టీచర్ల బోధన, పాఠ్యపుస్తకంలోని పాఠాలు, గైడ్లు, నిజ జీవిత అనుభవాలన్నింటి సాయంతో ఎలాగైతే విద్యార్థులు నేర్చుకుంటారో.. లార్జ్ లాంగ్వేజ్ మోడళ్లు (ఎల్ఎల్ఎం) కూడా అందుబాటులో ఉన్న సమాచారం, మనం వేసే ప్రశ్నల సాయంతో కొత్త విషయాలు నేర్చుకుంటాయి. దీన్నే ట్రైనింగ్ అని పిలుస్తుంటారు. చాట్‌జీపీటీ వంటివాటికి నిత్యవ్యవహారాల తాలూకు సమాచారం అందుబాటులో ఉంటే.. దాలీవంటి ఇమేజ్ జనరేటర్లకు వేల, లక్షల ఫొటోలు అందించి శిక్షణ ఇస్తుంటారు. ఈ శిక్షణ ఎంత ఎక్కువ ఉంటే, వచ్చే ఫలితాలు అంత కచ్చితంగా ఉంటాయి. అయితే, ఈ శిక్షణ సందర్భంగా వ్యక్తుల వ్యక్తిగత సమాచారం కూడా లభిస్తే దాన్ని కూడా అవి ఎక్కడో ఒకచోట వాడుకుంటాయి. కాబట్టి భవిష్యత్తులో మనకు ఇబ్బందులు వచ్చే ప్రమాదం ఉంటుంది. అందుకే చాట్‌జీపీటీ, జెమినీ లాంటి ఎల్ఎల్ఎంలు 'మీ సంభాషణల్లో సున్నితమైన సమాచారం లేకుండా చూసుకోండి'అని, 'మీకు మాత్రమే తెలిసిన సమచారాన్ని పంచుకోవద్దు'అని చెబుతుంటాయి. 1, మీ ఇంటి అడ్రస్ లేదా ఫోన్ నంబర్, ఆధార్, ఓటర్ ఐడీ, బ్యాంక్ అకౌంట్ వివరాలు ఎల్ఎల్ఎంలతో అస్సలు పంచుకోవద్దు. 2023లో చాట్‌జీపీటీ కోడ్‌లో చిన్న పొరబాటు దొర్లింది. ఫలితంగా ఇతరులు అడుగుతున్న ప్రశ్నలు అందరికి కనిపించడం మొదలైంది. హ్యాకర్లు ఈ సమాచారం చూస్తే ఇక అంతే సంగతులు. 2, పాస్‌వర్డ్‌లు, లాగిన్ వివరాలను ఎల్ఎల్ఎంలతో పంచుకోవడం ఏమంత మంచిది కాదు. పడకూడని వారి చేతుల్లో పడితే ఈ సమాచారంతో మీ జేబులు ఖాళీ కావచ్చు. పాస్‌వర్డ్ మేనేజ్‌మెంట్ టూల్స్ మాదిరిగా ఎల్ఎల్ఎంలలో ఈ వివరాలు సంకేత భాషలో స్టోర్ కావు. మోడల్‌ను రివ్యూ చేసేవారికి అందుబాటులో ఉంటాయి. లేదా ఇతరులతో మాట్లాడేటప్పుడు ఎల్ఎల్ఎంలు పొరపాటుగానైనా ఈ సమాచారాన్ని పంచుకునే అవకాశం ఉంది. 3, ఎల్ఎల్ఎంలతో పంచుకోకూడని మరో అంశం వృత్తిపరమైన సమాచారం. దీనివల్ల మనం పనిచేసే సంస్థలకు నష్టం జరగవచ్చు. 4, వైద్యులు, లాయర్ల వద్ద ఏదీ దాచకూడదని చెబుతారు. కానీ, ఎల్ఎల్ఎంల వద్ద మాత్రం వైద్య సమాచారం అస్సలు పంచుకోకూడదు. ఎల్ఎల్ఎంలకు వైద్యపరమైన సమాచారాన్ని భద్రపరిచే చట్టాలు వర్తించకపోవచ్చు. ఫలితంగా మనం ఇచ్చే సమాచారం దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉంటుంది.



విరుగుడు మంత్రాలు ఎల్ఎల్ఎంలలో మన సంభాషణలు రికార్డు కాకుండా కొన్ని చిట్కాలున్నాయి.

చాట్‌జీపీటీ 4.0లో సంభాషణలను టెంపరరీ మోడ్‌లో ఉంచుకోవచ్చు. డక్.ఏఐని వాడుకుంటే మన పేరు వివరాలు లేకుండా చేస్తుంది. మైక్రోసాఫ్ట్ కో-పైలట్, గూగుల్ జెమినీలోసంభాషణలను రికార్డు చేస్తారు కానీ సెట్టింగ్స్‌లో మార్పులు చేసుకుని దాన్ని గోప్యంగా ఉంచుకోవచ్చు. మన సంభాషణలను అప్పుడప్పుడూ డిలీట్ చేస్తుండటం ద్వారా సమాచార దుర్వినియోగాన్ని నివారించవచ్చు. చైనీస్ ఏఐ డీప్‌సీక్ మాత్రం మీ సంభాషణలన్నీ రికార్డు చేసి ట్రెయినింగ్ కోసం వాడుకుంటుంది. మార్పులు చేసుకునే, తప్పించుకునే అవకాశాల్లేవు.

ఆర్ఎస్ఎస్-బీజేపీల ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడదాం

ఏప్రిల్ 8న కలెక్టరేట్ ముందు ధర్నాను జయప్రదం చేయండి.

దిసీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పిలుపు.

నేటి శుభోదయ నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్: బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాద విధానాలను నిరసిస్తూ ఈనెల 8న దేశవ్యాప్త నిరసనల్లో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ నిజామాబాద్ అర్బన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శ్రామిక భవన్, కోటగల్లీలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ దేశంలో అన్ని వర్గాలు మోడీ ప్రభుత్వ పాలనపై తీవ్ర అసంతృప్తి ఉన్నారన్నారు. భారత కార్మిక వర్గం ఉద్యోగ భద్రతకోసం, కార్మిక చట్టాల కోసం, రైతులు ఎంఎస్పీ కోసం, గిట్టుబాటు ధరల చట్టపరమైన హామీ, రుణమాఫీ కోసం, నిరుపేద రైతులు భూమికోసం పోరాడుతున్నారన్నారు. అదివాసీలు, అటవీ హక్కుల చట్టం 2006 అమలు కోసం జల్ జంగల్-జమీన్' రక్షణ కోసం పోరాడుతన్నారన్నారు. యువత సురక్షితమైన ఉపాధి కోసం, విద్యార్థులు, సార్వత్రిక, ఉచిత, లౌకిక, శాస్త్రీయ విద్య కోసం మహిళలు, భద్రత, సమానత్వం కోసం ఆందోళనలు నిర్వహిస్తున్నారన్నారు. మైనారిటీలు ముఖ్యంగా ముస్లింలు జీవన భద్రత, జీవనోపాధి కోసం, రాష్ట్రాలు సమాఖ్యవాదం కోసం, చిన్న, మధ్యతరహా వ్యాపారులు వారి అభివృద్ధి కోసం పోరాడుతున్నారన్నారు. కానీ మోడీ ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించకుండా, ప్రజల్లో కుల, మతోన్మాదాలను రెచ్చగొట్టి, తన కాషాయ, కార్పొరేట్ విధానాలను అమలు చేస్తుందన్నారు. ఆర్ఎస్ఎస్ బీజేపీ మతత ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం, రైతులు, విద్యార్థులు, యువత, మహిళలు, మేధావులు, ఆదివాసీలు, దళితులు, మైనారిటీలు బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించాలన్నారు. ఈనెల 8న దేశవ్యాప్త ఆందోళనలకు సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జాతీయ కమిటీ పిలుపునిచ్చిందన్నారు. ఈనెల 8న నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నామని, ఈ ధర్నా ను జయప్రదం చేయాలని జిల్లాలోని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ ప్రెస్ మీట్ లో పార్టీ రాష్ట్ర నాయకులు ఎం.నరేందర్ బోధన్ డివిజన్ కార్యదర్శి డి.రాజేశ్వర్ నిజామాబాద్ డివిజన్ కార్యదర్శి ఎం.వెంకన్న, నగర కార్యదర్శి ఎం.సుధాకర్ జిల్లా నాయకులు సీ.హెచ్ సాయన్న, పి.సాయన్న పాల్గొన్నారు.

ఆర్టీసీ రిటైర్డ్ కార్మికుల సమస్య పరిష్కరించాలి

మంథని,ఏప్రిల్-04 (నేటిశుభోదయ): మంథని ఆర్టీసీ డిపో గేటు ముందు శుక్రవారం ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి డీ ఎం కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ... ఆర్టీసీలో రిటైర్డ్ అయిన కార్మికులు దాదాపు 24వేల మంది ఉన్నారని వీరి సమస్యలను పరిష్కరించడంలో ఆర్టిసి యజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు.రిటైర్డ్ అయిన కార్మికులకు హయ్యార్ పెన్షన్ అమలు చేయాలని 2017 ఒప్పందం ప్రకారం ఏరియల్స్ చెల్లించాలని రిటైర్డ్ అయిన కార్మికులకు సూపర్ లగ్జరీ బస్సులో భార్యా,భర్తలకు అవకాశం కల్పించాలని ఇంకా అనేక రకాల సమస్యలు ఉన్నాయని వీటన్నింటిని ఆర్టీసీ యజమాన్యంతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉన్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఆర్ల సందీప్ ,వేల్పుల సురేష్, ఆర్టీసీ ఎస్ డబ్ల్యుఎస్ మంథని డీపో అధ్యక్షులు వల్లెర్ల ఆంజనేయులు పాల్గొన్నారు.

ఇందూర్ పట్టణ అభివృద్ధికి సానుకూలంగా స్పందించిన - ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ ఐఏఎస్

నేటి శుభోదయ నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్: ఢిల్లీ నిర్మాణ్ భవన్ లోని కేంద్ర గృహనిర్మాణ – పట్టణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రధాన కార్యదర్శి కటికితల శ్రీనివాస్ ఐఏఎస్ ని ఇందూర్ లిఅర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా లి ఎంపీ అరవింద్ ధర్మపురి సమక్షంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఇందూర్ అర్బన్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా నగర సుందరికరణ, రోడ్స్, పార్క్స్ వంటి నిర్మాణాల అంశాలను చర్చించినట్లు తెలియజేసారు. దీనికి సానుకూలంగా స్పందించిన ప్రధానకార్యదర్శి కటికితల శ్రీనివాస్ ఐఏఎస్ ఇందూర్ జిల్లా అభివృద్ధికి కావలిసిన సహాయాసహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని తెలియజేసారన్నారు. ఇందూర్ అర్బన్ నియోజకవర్గన్ని స్మార్ట్ సిటీ మాదిరిగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యంగా పని చేయడం జరుగుతుందని ఎంపీ అరవింద్ ధర్మపురి సహకారంతో ఇందూర్ అర్బన్ అభివృద్ధికి కేంద్రం నుండి నిధులు వచ్చేల కృషి చేస్తానని అని తెలియజేసారు చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మొరెపల్లి సత్యనారాయణ,జ్యోతి – లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం

దరఖాస్తుల గడువు పొడగింపు..

ఆఫ్ లైన్ లో ఎంపిడిఓ లేదా మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.

పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్,ఏప్రిల్ 04 (నేటి శుభోదయ దినపత్రిక): రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 14 వరకు గడువు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తులను ఆఫ్ లైన్ లో సంబంధిత మండల పరిషత్ కార్యాలయం లేదా మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని, ఈ కార్యాలయాల్లో ప్రజాపాలన కౌంటర్ నందు దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.నిరుద్యోగ యువతపై పెద్ద మొత్తంలో ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తూ రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ యువకులకు సంబంధిత కార్పొరేషన్ల ద్వారా 100 శాతం సబ్సిడీ పై 50 వేల యూనిట్, 90 శాతం సబ్సిడీ పై లక్ష రూపాయల యూనిట్, 80 శాతం సబ్సిడీతో 2 లక్షల రూపాయల యూనిట్, 70 శాతం సబ్సిడీతో 4 లక్షల వరకు యూనిట్ యువకులు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వ సహకారం అందిస్తుందని అన్నారు.

మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.

గండిపేట ప్రతినిధి.ఏప్రిల్ 4(నేటి శుభోదయ): నేటి బాలలే రేపటి పౌరులని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.శుక్రవారం మణికొండ మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవనికి ముఖ్యఅతిథిగా ప్రకాష్ గౌడ్ హాజరయ్యారు. పాఠశాల వార్షికోత్సవంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నేటి బాలలే రేపటి పౌరులని ఈరోజు చదువుకున్న చదివే రేపటి మన భవిష్యత్తుకు బాటలు వేస్తుందని విద్యార్థులందరూ బాగా చదువుకొని ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో రాజకీయాల్లో రాణించాలని ఆయన ఆశిస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలకు ఆదరణ పెరిగిందని ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు కూడా విద్యాబోధన ఉందని అన్నారు. కార్యక్రమంలో గుడిమల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ గారు,నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్ గారు, మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్ గారు, మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి గారు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దశరథ్ గారు, సిబ్బంది ఉన్నారు.

యాప్ లు మా వాళ్ళ కాదు మహా ప్రభో : అంగన్వాడీలు

నేటి శుభోదయ4 ఏప్రిల్ ఉమ్మడి గుంటూరు జిల్లా : తాజాగా ప్రవేశపెట్టిన పలు యాప్‌లు తమకు ఇచ్చిన మొబైల్ ఫోన్‌లలో ఇన్‌స్టాల్ కాక నరక యాతన పడుతున్నామని, సాంకేతిక సమస్యలు పరిష్కరించకుండా యాప్‌ల ద్వారానే సరుకులు పంపిణీ చేయాలంటూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం పట్ల అంగన్‌వాడీ వర్కర్లు ఆవేదన, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పోషణ ట్రాకర్, ఎఫ్ఆర్ఎస్, యాప్ ద్వారా లబ్ధిదారులకు పోషకాహారం పంపిణీ చేస్తున్నారు. లబ్ధిదారుల ఫొటో క్యాప్చర్ చేసి సరుకులు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఫోన్‌లో సాంకేతిక సమస్య తలెత్తినా, నెట్‌వర్క్ లేకపోయినా లబ్ధిదారు ఫొటో క్యాప్చర్ కాక సరుకులు ఇవ్వడానికి వీలు పడడం లేదన్నారు. తమకు ఇచ్చిన ఫోన్‌లలో కొన్ని యాప్‌లు ఇన్‌స్టాల్ కావడం లేదని తెలిపారు. ఈ సమస్యలు పరిష్కరించకుండా తాజాగా బాల సంజీవని 2.0 వెర్షన్‌తో కొత్త యాప్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చిందన్నారు. ఈ యాప్‌లో వర్కర్, హెల్పర్, ఫొటో క్యాప్చర్ చేసి లబ్ధిదారు గర్భిణి, బాలింత, 7-3 వయసు కలిగిన, అలాగే 3-6 సంవత్సరాలు వయసు కలిగిన పిల్లల ఫొటోలు కూడా క్యాప్చర్ చేసి బాలసంజీవని పంపిణీ చేయాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే పలు సాంకేతిక సమస్యలతో పోషకాహారం పంపిణీకి నానా ఇబ్బందులు పడుతున్న తమపై కొత్త యాప్‌లు తీసుకువచ్చి ఇబ్బంది పెట్టడం ఎంతవరకు సమంజసమని వర్కర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరుకుల పంపిణీ అంతా ఆన్‌లైన్ విధానంలోనే చేయాల్సి ఉంటుంది. ఒక పనిని 3 యాప్‌లలో అప్లోడ్ చేయాల్సి వస్తోంది. యాప్‌లతో ఇబ్బంది పడుతూనే ప్రీ స్కూలు విద్యార్థులకు బోధన, పోషకాహారం తయారు చేసి పెట్టడం వంటి విధులు నిర్వహించాల్సి వస్తుందన్నారు. ఒకటో తేదీ నుంచి ఐదో తేదీ వరకు పిల్లల బరువును పరిశీలించాలని, రికార్డ్స్ రాయడం, టేక్ హోమ్ రేషన్ పంపిణీ, యాప్‌ల ద్వారా ప్రభుత్వం కోరిన సమాచారం ఇవ్వడం వంటి విధులు నిర్వహిస్తున్నామని, పెన్షన్ల పంపిణీ కార్యక్రమం కూడా తమపైనే రుద్దుతున్నారని అలానే హెల్పర్లు కేంద్రాన్ని శుభ్రం చేయడం, పోషకాహారాన్ని వండి పెట్టడం, గిన్నెలు శుభ్రం చేయడం, పిల్లల వాహ్‌రూములు శుభ్రపరచడం వంటి పనులు చేస్తున్నారని, వీరికి కేవలం రూ. 7వేల వేతనం మాత్రమే ఇస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజంతా పనిభారంతో ఒత్తిడికి గురవుతున్న వర్కర్లకు రూ.11,500 మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు చేసే పని తమతో చేయిస్తున్నప్పటికీ వేతనాలు మాత్రం సమానంగా ఇవ్వడం లేదని వర్కర్లు వాపోతున్నారు. బాలసంజీవని యాప్‌ను సవరణ చేయాలని, సమాన వేతనాలు అమలు చేయాలని, పనిభారం తగ్గించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కొత్త టెక్నాలజీతో కూడిన మొబైల్ ఫోన్లు అందజేయాలనీ కోరుతున్నారు.

రాజేంద్రనగర్ లో కార్మికుడి ఆత్మహత్య. కలకలం



రాజేంద్రనగర్ ప్రతినిధి.ఏప్రిల్ 4(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ లోని పీవీ నరసింహారావు వెటర్నరీ కాలేజీలో కార్మికుడిగా పని చేస్తున్న మహమ్మద్ యూసఫ్ అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో కాలేజీ ఆవరణలో ఉన్న ఓ గేటుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.ఈసంఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టిచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.స్థానిక బుద్వేల్ బస్తీలో ఉంటున్న మహమ్మద్ యూసఫ్ కొన్నేళ్ళుగా వెటర్నరీ కాలేజీలో వాచ్మెన్ గా పని చేస్తున్నాడు. శుక్రవారం రోజు మాదిరిగానే ఈరోజు విధులకు వచ్చిన యూసుఫ్ సాయంత్రం కాలేజీ ఆవరణలో ఉన్న గేటుకు ఉరి వేసుకొని ఆత్మహత్య కు పాల్పడ్డాడు.సమాచారం తెలుసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు....

రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి

నేటి శుభోదయ నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్: రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం రైతులకు మద్దతు ధర కల్పిస్తుందని సన్న రకాలకు రూ. 500 రూపాయల బోనస్ అందజేస్తుందని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. శుక్రవారం సిరికొండ మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు విచ్చేసిన ఆయన ముందుగా ముషీర్ నగర్ గ్రామంలో ఐడిసిఎంఎస్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..రైతులు తాము కష్టపడి పండించిన పంటను దళారులు, మధ్య వర్తులకు అమ్మి మోస పోవద్దని అన్నారు. దళారులు తక్కువ ధరలకు ధాన్యాన్ని కొని సొమ్ము చేసుకుంటున్నారని రైతులు వారిని నమ్మి మోసపోవద్దని సూచించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకి ఇచ్చిన మాట ప్రకారం రూ.500 రూపాయల బోనస్ అందజేస్తుందన్నారు. అనంతరం గురువారం కురిసిన అకాల వర్షంతో తడిసి ముద్దయిన ధాన్యాన్ని పరిశీలించారు. ధాన్యం తడిసిన రైతులు బాధ పడవద్దని తడిసిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఈ మేరకు రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి సంయుక్త కార్యదర్శి గొల్ల ఎర్రన్న మండల అధ్యక్షులు బాకారం రవి, జిల్లా యువ నాయకులు ఉమ్మాజి నరేష్, నిజామాబాద్ రూరల్ విభాగం యూత్ అధ్యక్షులు తూంపల్లి మహేందర్, నిజామాబాద్ జిల్లా ఎస్టీసెల్ యువ నాయకులు సంతోష్ నాయక్ యువజన విభాగం కార్యదర్శి భూపతి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గజన్ లాల్ నాయక్, గ్రామ రైతులు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు వివిధ గ్రామాల నుండి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ప్రయోగ దీపిక రచన వర్క్ షాప్ లో

పాల్గొన్న నిజామాబాద్ ఉపాధ్యాయుడు

నేటి శుభోదయ నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్: రాష్ట్ర స్థాయి ప్రయోగ దీపిక రచన వర్క్ షాప్ లో నిజామాబాద్ దుబ్బ ప్రభుత్వ ఉన్నత పాఠశాల భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు చల్లా ముద్దుకృష్ణ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ హైదరాబాద్ వారు నిర్వహించిన రెండు రోజుల ప్రయోగ దీపికల కార్యశాల హైదరాబాద్ లో ఏప్రిల్ 3, 4 తేదీలలో నిర్వహించారు. 6వ తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండే భౌతిక రసాయన శాస్త్రాల ప్రయోగ దీపికలు వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వం అందజేస్తున్నదని తెలిపారు. ఈ ప్రయోగ దీపిక లో విద్యార్థులు ఆయా తరగతుల ప్రయోగాలు అవి చేసే విధానం ప్రయోగానికి అవసరమైన పరికరాలు స్పష్టం గా వివరించబడి ఉంటుందని, ప్రయోగదీపికల తయారీ కి మార్చి18 న ఒకరోజు కార్యశాల లో ప్రయోగదీపిక రచనలో పాటించాల్సిన నియమాలు గురించి అధికారులు మార్గదర్శనం చేశారన్నారు. ఈ నెల 3, 4వ తేదీ రెండు రోజుల కర్యశాలలో పూర్తి కాబడిన ప్రయోగశాల కృత్యాలను ఎడిటింగ్ చేసి తరువాతి ప్రక్రియకి పంపించినట్లు తెలిపారు. ఈ కార్యశాల రాష్ట్ర స్థాయి లో పాల్గొన్న ఉపాధ్యాయులలో నిజామాబాద్ జిల్లా నుంచి ఏకైక ఉపాధ్యాయుడు తాను కావడం సంతోషంగా ఉందని ముద్దుకృష్ణ తెలిపారు.

పల్నాడు జిల్లా ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ గా డాక్టర్ సురేష్ కుమార్

నేటి శుభోదయ 4పలనాడు జిల్లా నరసరావుపేట: నరసరావుపేట లోని జిల్లా ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ గా డాక్టర్ ఎన్ సురేష్ కుమార్ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈయన నేత్ర వైద్య నిపుణులుగా పనిచేస్తూ సూపరిండెంట్ గా నియమితులయ్యారు . ఇప్పటివరకు ఇక్కడ ఇన్చార్జి సూపరిండెంట్ గా, మరియు పల్నాడు జిల్లా ప్రభుత్వ వైద్యశాల పర్యవేక్షణ (డీసీహెచ్ఎస్) ఇంచార్జి అధికారిగా బాధ్యతలు నిర్వహించిన డాక్టర్ బీవీ రంగారావు గుంటూరు జిల్లా డీసీహెచ్ఎస్ గా బదిలీ అయ్యారు.

వినోదాత్మకంగా, ఉత్తేజకరంగా మారినా ఐపీఎల్ టోర్నీ

రోజు రోజుకి ఐపీఎల్ టోర్నీకి క్రీడ ఆదరణ పెరుగుతుంది

నేటి శుభోదయ నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్: టాటా ఐపీఎల్ గతంలో కంటే ఎంతో పెద్దదిగా, వినోదాత్మకంగా, ఉత్తేజకరంగా మారిందని, రోజు రోజుకి క్రికెట్ క్రీడ వీక్షకులు పెరుగుతున్నారని బీసీసీఐ ప్రతినిధి గాజుల మోహన్, నిజామాబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రెటరీ వెంకట్ రెడ్డి లు అన్నారు. ఈ మేరకు నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐపీఎల్ టోర్నీ గురించి మాట్లాడుతూ.. నిజామాబాద్ క్రికెట్ ప్రేమికుల కోసం నగరంలోని ఉమెన్స్ కాలేజ్ గ్రౌండ్ లో శని, ఆదివారలు ఫ్యాన్స్ పార్క్ ఏర్పాటు చేస్తున్నామని క్రీడా ప్రేమికులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలన్నారు.ఈలలు, చీర్స్, ఫేస్ పెయింట్, అరుపులు, వెర్రి విన్యాసాలు, ఈసారి అంతా అభిమానుల గురించేనని, క్రికెట్, క్రీడలు, ఇష్టమైన జట్లు మరిన్నింటిపై అభిమానులు తమ ప్రేమను వ్యక్తం చేయడంతో ఐపీఎల్ 2025 అభిమానులను ఫ్యాన్ పార్క్‌లతో తీసుకువస్తున్నదని గుర్తు చేశారు. దేశంలోని 50 నగరాల్లో అభిమానులను తాకుతూ, ఫ్యాన్ పార్క్ దేశవ్యాప్తంగా ఐపీఎల్ ఫీవర్‌ను ఆక్రమించుకోనున్నాయన్నారు. ప్రతి వేదిక కూడా ఈ యాక్షన్‌ను ప్రత్యక్ష ప్రసారం చేస్తుందని, ప్రతి ఉత్కంఠభరితమైన క్షణాన్ని పెద్ద తెరలపై బంధించి, అభిమానులకు స్టేడియం లాంటి అనుభవాన్ని అందిస్తుందన్నారు ప్రవేశం పూర్తిగా ఉచితమని ఐపీఎల్ అధికారిక స్పాన్సర్ల సంగీతం, వస్తువులు, ఆహార దుకాణాలు, పానీయాలతో పాటు వినోద కార్యక్రమాలతో ఆనందం ఉత్సాహం రెట్టింపు అవుతాయన్నారు. కాబట్టి ఏ అభిమాని కూడా దీన్ని మిస్ చేసుకోవద్దన్నారు.ఈ సరదా అంతా చూస్తుంటే, అభిమానులు స్టేడియంలో తమ జట్లను ప్రోత్సహిస్తున్నట్లు అనిపించవచన్నారు.థ్రిల్ ఉత్సాహాన్ని పెంచడానికి, ఫ్యాన్ పార్క్‌లకు వచ్చే సందర్శకులు తమ అభిమాన జట్టు, ఆటగాడు లేదా క్రికెట్ పట్ల తమ ప్రేమను వ్యక్తపరచడం ద్వారా తమ అభిమానుల క్షణాన్ని ప్రదర్శించడానికి అర్హులన్నారు.ప్రతి సీజన్ మునుపటి కంటే పెద్దదిగా మారుతున్నందున, ఈసారి 10 లక్షలకు పైగా క్రికెట్ అభిమానులు ఫ్యాన్ పార్కుల వద్ద ఈ పిచ్చిని అనుభవించే అవకాశం ఉందన్నారు. నిజామాబాద్ నగరంలోని ఫ్యాన్ పార్క్‌లో అభిమానుల సంఘాన్ని సజీవంగా తీసుకురావాలని బౌండరీలు, హ్యాట్రిక్‌లు స్పిన్ హిట్‌లను చూడండని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బీసీసీఐ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఢిల్లీ అధినేత్రి రేఖ గుప్తాను కలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

నేటి శుభోదయ నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్: ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేఖ గుప్తా ని ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా ఎంపీ అరవింద్ ధర్మపురి సమక్షంలో ఢిల్లీ సచివాలయంలో కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

బిజెపి ప్రభుత్వం మహిళలకు పెద్ద పీటా వేస్తుంది అనడానికి ఒక సాధారణ కుటుంబం నుండి వచ్చిన రేఖ గుప్తాని ముఖ్యమంత్రిగా చేయడమే అందుకు నిదర్శనం అన్నారు. బిజెపి పార్టీలో నిబద్ధతతో పని చేస్తే కార్యకర్తలను సైతం పార్టీ అందలం ఎక్కిస్తుందని అలా సంఘ్ నుండి సామాన్య కార్యకర్తగా నేడు ఢిల్లీకి అధినేత్రిగా బాధ్యతలు స్వీకరించిన రేఖ గుప్తా ఆదర్శం అన్నారు. మహిళలను రాజకీయంగా రాణించాలి అనే ఉద్దేశంతోనే బిజెపి మహిళా రిజర్వేషన్ బిల్ కూడా తీసుకురావడం జరిగింది అన్నారు. అవినీతి అప్ ప్రభుత్వాన్ని ఢిల్లీ ప్రజలు చీపురుతో ఊడ్చి చెత్త బుట్టలో వేసారన్నారు. నరేంద్రమోదీ నాయకత్వాన్ని దేశాప్రజలందరు కోరుకుంటున్నారని డబుల్ ఇంజన్ సర్కార్ తోనే రాష్ట్రాల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఢిల్లీ లో ఎగిరిన కాషాయ జెండా తెలంగాణలో గల్లీ, గల్లీలో ఎగురుతుందని ధీమా వ్యక్తం చేసారు.

మంథని నుండి భద్రాచలం కు ఆర్టీసీ స్పెషల్ బస్సు

డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్

మంథని, ఏప్రిల్-04 (నేటిశుభోదయ దినపత్రిక): శ్రీ రామనవమి కళ్యాణోత్సం సందర్భంగా మంథని నుండి భద్రాచలం వరకు ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించినట్లు మంథని డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆర్టీసీ ప్రత్యేక బస్సు శనివారం మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరి, ఆదివారం కల్యాణోత్సవం తర్వాత సాయంత్రం 4 గంటలకు తిరిగి మంథని కి బయలుదేరుందని పేర్కొన్నారు. దీనికి ఫుల్ టికెట్ ధర 450 రూపాయలు హాఫ్ టికెట్ ధర 225 రూపాయలు గా ఉంటుందని తెలియజేశారు. ఈ బస్సు ప్రయాణంలో మహిళలకు మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు ప్రయాణం వర్తిస్తుందని తెలిపారు.

జై బాపు - జై భీమ్ - జై సం విధాన్ అభియాన్ కార్యక్రమం

కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్

(చేరాలరవీందర్, మంథని ఆర్ సీ)

మంథని, ఏప్రిల్-04 (నేటి శుభోదయ): మంథని మండలం లోని గుంజపడుగు, ఉప్పట్ల, పోతారం గ్రామాలలో ఏఐసీసీ, టీపీసిసి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సూచన మేరకు మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.గ్రామ వీధుల్లో తిరుగుతూ -జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ యొక్క సందేశం ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు....మహాత్మాగాంధీ ,అంబేద్కర్,రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం అని అన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకుల, ఎస్సీ సెల్ నాయకులు,ఎస్టీ సెల్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హనుమాన్ మాల భక్తులకు నిత్య అన్నదానం ఆదర్శం.... జిల్లా జడ్జి సునీత కుంచాల

నేటి శుభోదయ నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్: శుక్రవారం నాడు హనుమాన్ జంక్షన్ లో గల 54అడుగుల అభయ ఆంజనేయ స్వామి వారి ని జిల్లా జడ్జి కుంచాల సునీత, సీనియర్ జడ్జి పద్మావతి దర్శించి పూజలు చేశారు. అనంతరం కుంచాల సునీత మాట్లాడుతూ ఇంతా ఎండలో హనుమాన్

మాలలు ధరించిన స్వాములకు ధన్యవాదములు తెలిపారు అంతేకాకుండా హనుమాన్ మాలలు వేసుకున్న స్వాములకు ప్రతిరోజు అన్నదానం చేస్తున్న అభయ ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు వీరిని శాలువాలతో కమిటీ సభ్యులు సన్మానించారు ఈ కార్యక్రమం లో హనుమాన్ దాసులు నాగ భూషణం స్వామి,దేశాయ్ గంగాధర్ స్వామి, శ్రీశైలం స్వామి, కమిటీ సభ్యులు మరియు అధిక సంఖ్యలో హనుమాన్ స్వాములు పాల్గొన్నారు

బాధిత కుటుంబాలని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని, ఏప్రిల్ -04(నేటి శుభోదయ): మంథని పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు టి.రాజు తండ్రి తాటికొండ కిష్టస్వామి, తాటి శ్రీనివాస్, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం వారి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు. మంత్రి వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ పెండ్రు రమ - సురేష్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఆయిలీ ప్రసాద్, ప్రచార కమిటీ చైర్మన్ శ్రీనివాస్,మేడగొని రాజమౌళి గౌడ్, పెంటరీ రాజు, తదితరులు ఉన్నారు.

ఊరురా జై బాపు జై భీమ్ జై సంవిధన్ కార్యక్రమాలు

నేటి శుభోదయ నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్: జాతీయ మరియు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మరియు ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు నూత్పల్లి, %++% నడుకుడా, గాదెపల్లి, మరియు చిన్నయాణం గ్రామాల లో జై బాపు జై భీమ్ జై సంవిధన్ కార్యక్రమం నిర్వహించి గ్రామ గ్రామ న పాదయాత్ర చేసి రాజ్యాంగ పరిరక్షణ కొరకు ప్రజలను చైతన్యం చేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమం లో డొంకేశ్వర్ మండల ఇంచార్జ్ పంచ రెడ్డి చరణ్ డొంకేశ్వర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిసెరం భూమేష్ రెడ్డి, సొసైటీ చైర్మన్ భరత్ రెడ్డి, లిఫ్ట్ చైర్మన్ ల అధ్యక్షులు మోర్తాడ్ భోజ రెడ్డి సీనియర్ నాయకులు దేగాం గంగారెడ్డి, చిన్న సాయన్న, చిలుక శ్రీనివాస్, బానోత్ సుమన్ మరియు ప్రజలు పాల్గొన్నారు

రామం భజే ఆడియో సీడి నీ ఆవిష్కరించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 04, (నేటి శుభోదయ): దేశ విదేశాల నుండి శ్రీ సీతారామచంద్ర స్వామిని దర్శించుకునే భక్త జనానికి వినుల విందైన సంగీతంతో పాటు, మైమరిపించే గానామృతంతో భక్తజనం పులకించడానికి ఎన్నిసార్లు విన్న తనివి తీరని రామాయణ గాధ భద్రాచల సీతారామ చంద్ర స్వామిదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏ ఆర్ మ్యూజికల్స్ సంస్థ వారు రూపొందించిన రామం భజే ఆడియో పాట సిడిని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి చరిత్ర ఎన్ని సార్లు చదివినా, పాటలు విన్న తనివి తీరదని, అటువంటి సీతారామచంద్ర స్వామి కొలుస్తూ ఆయన చరిత్రను పాట రూపంలో రూపొందించి భక్తుల దరికి చేరడంలో కృషిచేసిన ఏఆర్ మ్యూజికల్స్ సంస్థ సభ్యులకు ఈ సందర్భంగా అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ మ్యూజిక్ అధ్యక్షులు శ్రీరామ్, రమేష్, హరినాథ్, సభ్యులు రచయిత మూర్తి, గాత్రం అరుణ రామ్, సంగీతం దేవి ప్రేమ్, వీరభద్రరావు లక్ష్మి శివరాంజీ, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

యారవ కు శుభాకాంక్షలు తెలిపిన షంషూర్

నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు) : కనిగిరి ఏఎంసీ చైర్మన్ గా టిడిపి యువ నాయకులు, ట్రబుల్ షూటర్ యారవ శ్రీనివాసులు సతీమణి యారవ రమాదేవి ని డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సూచనలతో రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా పామూరు పట్టణంలో టిడిపి నాయకులు, యారవ అభిమానులు టపాకాయలు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ టిడిపి నాయకులు షేక్ షంషూర్ యారవ శ్రీనివాసులను ఫోన్ ద్వారా అభినందించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది

రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మకం

మంథని, ఏప్రిల్-04(నేటి శుభోదయ దినపత్రిక): మంథని మండల కేంద్రంలోని శివ కిరణ్ గార్డెన్ లో శుక్రవారం పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరిగిన సన్నబియ్యం ఉచిత పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రేషన్ లబ్ధిదారులకు సన్నబియ్యం అందించి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేయాలని చొరవ తీసుకున్న దేశంలోనే మొదటి రాష్ట్రం మన తెలంగాణ అని తెలిపారు. గొప్ప మానవీయ పథకాన్ని ప్రారంభించి మంత్రులు, కార్పోరేషన్ చైర్మన్లు, జిల్లా కలెక్టర్లు తినే సన్నబియ్యం నిరుపేదలకు అందిస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

రాష్ట్రం అంతటా ఏప్రిల్ 1 నుండి పిడిఎస్ లో సన్నబియ్యం పంపిణీ ప్రారంభమయ్యిందని తెలిపారు గతంలో వినియోగదారుల ప్రాధాన్యత తక్కువ ఉన్న దొడ్డుబియ్యం పంపిణీ ఫలితంగా పునఃవిక్రయం, మళ్లింపు చర్యలు జరిగేవని దాని వల్ల కోట్లాది రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం జరిగిందని తెలిపారు. ప్రజలు ఎక్కువగా సన్నబియ్యం ఇష్టపడుతారని, వినియోగం కూడా ఎక్కువగా ఉంటుంది కాబట్టి సన్నబియ్యం వినియోగాన్ని పెంచడానికి, దొడ్డు బియ్యం రీ సైక్లింగ్ ను అరికట్టడానికి చౌక దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీని ప్రభుత్వం ప్రారంభించినట్లు తెలిపారు. 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ కోసం రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం దాదాపు రూ.2858 కోట్లు అవుతుందని అయినా నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వంలో రేషన్ డీలర్లు బాగస్వాములని, ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బంది రాకుండా సక్రమంగా పంపిణీ చేయాలని, మీ సమస్యలను సానుకూలంగా పరిష్కారిస్తామని, లబ్ధిదారులకు క్రమం తప్పకుండా సన్న బియ్యం ఇవ్వాలని సూచించారు. నిరుపేదలకు సన్నబియ్యం ఇచ్చేందుకు సన్నరకం ధాన్యానికి 2 వేల కోట్ల రూపాయలు బోనస్ ఇచ్చి రైతులకు అండగా నిలిచామని తెలిపారు. ప్రతి వ్యక్తికి 6 కిలోలు చొప్పున పంపిణీ చేస్తున్నామని నలుగురున్న కుటుంబానికి నెలకు దాదాపు 1400

రూపాయలు ఆదా జరుగుతున్నట్లు తెలిపారు. మంథని నియోజకవర్గంలో 41,045 మంది కార్డుదారులున్నారని ఈ పథకం అమలుతో 1,17,069 మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరనుందని తెలిపారు. నియోజకవర్గంలో ఇల్లు లేని నిరుపేదలకు 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. రానున్న 15 రోజుల్లో ఇల్లు లేని నిరుపేదల జాబితా తయారు చేయాలని, అధికారులు అర్హులైన వారికి మంజూరు చేయాలని అన్నారు. నిలువ

నీడలేని నిరుపేదలనే ఎంపిక చేయాలని, ఎలాంటి పైరవీలకు తావులేకుండా నిష్పక్షపాతంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు స్వయం ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. ఈ పథకానికి దరఖాస్తు చేయడానికి ఈ నెల 14 చివరి తేదీ అని తెలిపారు. మంజూరు ఉత్తర్వులు జారీ తదుపరి యూనిట్లు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుని ఆదాయ వనరులు సమకూర్చుటకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిందని అయి నప్పటికి ఇచ్చిన మాట ప్రకారం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డి.వేణు, పౌర సరఫరాల అధికారి, పౌర సరఫరాల డిఎం, మండల ప్రత్యేక అధికారి, డిఆర్డీఓ, పరిశ్రమల శాఖ జిఎం, మంథని డివిజన్ మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలు. కె డి సి చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండల అధ్యక్షులు అయిలి ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ పెండ్రు రమ - సురేష్ రెడ్డి, ఆర్టీఏ మెంబెర్ మంథని సురేష్, రాష్ట్ర నాయకులు శశి భూషణ్,ప్రచార కమిటీ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, అరెల్లి కిరణ్ గౌడ్, ముత్తారం కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు బాలాజీ, జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హెడ్ కానిస్టేబుల్ డేరంగుల జంగయ్య జన్మదిన వేడుకలు

ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 04 (నేటి శుభోదయ): యాచారం మండల పరిధిలో మల్కిజ్ గూడ గ్రామానికి చెందిన, హైదరాబాదులో మీర్పేట్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్,రాచకొండ సొసైటీ కోఆపరేటివ్ డైరెక్టర్ డేరంగుల జంగయ్య జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి, శాలువాతో సన్మానించి ఘనంగా నిర్వహించారు.ఆయన స్నేహితులు,శ్రేయోభిలాషులు జన్మదిన వేడుకల సందర్భంగా పేద కుటుంబంలో జన్మించి,చిన్ననాటి నుండి కష్టపడి కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ వరకు విధులు నిర్వహిస్తున్నారు.భవిష్యత్తులో ఎస్సైగా బాధ్యతలు స్వీకరించాలని వారు ఆశీర్వదించారు.ఆయన బంధువులకు,మిత్రులకు,ఎవరికైనా ఆపద వచ్చిందంటే తన సంపాదనలో సగం ప్రజా జీవితానికి అంకితమవుతారు.అటువంటి పోలీసులు తక్కువ ఉంటారు.ఆయనలో ప్రేమ అభిమానం మంచి మనసున్న పోలీస్ విధులు నిర్వహిస్తున్నందుకు ఆ ఊరి గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తారు.ఈ యొక్క కార్యక్రమంలో టీచర్ శేఖర్,బోడ మధు,గడల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ పేద కుటుంబాలకు వరం లాంటిది.

కేశంపేట(నేటి శుభోదయ): కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆహార భద్రత కార్డు కలిగిన పేద కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేయడం వరంలాంటిదని మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పి శెట్టి కరుణాకర్ పేర్కొన్నారు.మండల పరిధిలోని కొండారెడ్డి పల్లి గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిప్పిశెట్టి సుదర్శన్ తో కలిసి నిరుపేద కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,,,రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబంలోని సభ్యులకి ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున పంపిణీ చేయడం జరుగుతుందని, గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వలన లబ్ధిదారులు ఎవరు తినేవారు కాదని అది గ్రహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై భారం పడినప్పటికీ సన్న బియ్యం పంపిణీ చేయడానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు.ఇంత మంచి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,నియోజకవర్గం ఎమ్మెల్యే శంకర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏర్పుల లింగం ముదిరాజ్,వట్టెల లింగం యాదవ్,రేషన్ డీలర్ శ్రీనివాస్,గ్రామ సెక్రెటరీ స్వరూప్ కుమార్,సూరం శీను,పల్లె ఎంకయ్య, పల్లె బాలరాజ్,కేశమొని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

తట్టి అన్నారం గ్రామంలో ప్రభుత్వ భూమిల్ని కాపాడండి..

ఇబ్రాహీం పట్నం ఏప్రిల్ 4(నేటి శుభోదయ): తట్టి అన్నారం గ్రామంలో ప్రభుత్వ భూములు సర్వే నెంబర్ 26,73,127 కబ్జాలకు గురి అవుతున్న భూములను రక్షించాలని. గ్రామంలో చెరువుకుంటలను రక్షించాలని, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్ మెట్టు తాసిల్దార్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ అబ్దుల్లాపూర్మెట్ మండల కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ. తట్టి అన్నారం గ్రామంలో సర్వేనెంబర్ 26, 73, 127, ప్రభుత్వ భూములు గత పది సంవత్సరముల నుండి రెవిన్యూ అధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసినప్పటికీ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు, రాజకీయ నాయకులు, కబ్జాలు చేస్తూ ఆక్రమించుకుంటున్నారు. కావున వెంటనే అట్టి భూమిని సర్వే చేసి కబ్జాదాల నుంచి రక్షించి ఫెన్సింగ్ వేసి ప్రభుత్వ భూమిని రక్షించాలని కోరుతున్నాం.

చెరువుకుంటలను కబ్జాదారుల నుంచి రక్షించాలి..

తట్టిఅన్నారంలో ఊర చెరువు లో ఇప్పటికి కబ్జా చేసి ప్లాట్లు చేసి ఇండ్లు కూడా నిర్మించుకున్నారు, చెరువులోకి నీళ్లు రాగానే ,అలుగు తొలగించి, తూము తీసి నీళ్లు నిలువ ఉండకుండా చేస్తున్నారు. ఇరిగేషన్ అధికారులకి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయింది. తట్టి కాన చెరువు ఎఫ్ టి ఎల్ లో మట్టి పోసి చెరువులు పూడ్చివేస్తున్నారు. జంగారెడ్డి కుంట ఇప్పటికే జై కన్వెన్షన్ వాళ్లు పూడ్చివేస్తే అనేక ఆందోళన పోరాటాల వల్ల చెరువులో నుండి మట్టిని తీయించడం జరిగింది. మల్ల చెరువులు పూర్తి చేస్తున్నారు. అదేవిధంగా గాలకుంట, కుమ్మరి కుంట పూర్తిగా ధ్వంసం చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ఇల్లు నిర్మించుకుంటున్నారు హైదరాబాద్ వచ్చిందని చెరువులు కుంటలు రక్షిస్తారని. ప్రజలు భరోస్తూ ఉన్నారు కానీ హైట్రా కూడా రాజకీయ నాయకులు బంధి గా మారింది కావున వెంటనే ఇట్టి చెరువుల, కుంటలను రక్షించి, ఎఫ్ టి ఎల్, బౌప్పర్ జోన్ గుర్తించి హద్దురాలు ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీగా కోరుతున్నాం, తట్టి అన్నారం, మత్తుగూడ సర్వే నెంబర్ 117 ప్రభుత్వ భూమిలో కొంతమంది వ్యాపారస్తులు కబ్జా చేసి కమర్షియల్ షెడ్యూల్ నిర్మిస్తున్న అధికారులు చూసి ఉన్నట్లు ఉంటున్నారు. కావున వెంటనే ప్రభుత్వ భూములను, చెరువుకుంటలని సర్వే చేసి హద్దురాళ్ళు పాతి రక్షించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబంధిత కార్యాలయలను ఆంధ్రుల పోరాటలతో ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు, గుండె శివకుమార్, వర్కాల ముత్యాలు, పారం ద శీను, ఎం శ్రీశైలం, ఆలేటి ఆటం ప్రణయ్ పాల్గొన్నారు.

చందనగర్ లో మెడికల్ షాప్ ప్రారంభోత్సవం....

చేవేళ్ల నియోజకవర్గం మొయినాబాద్ ఏప్రిల్ 04నేటి శుభోదయ ప్రతి నిధి: మొయినాబాద్ మండల పరిధిలో గల చెంద నగర్ శుక్రవారం నాడు అందరి గ్రామీణ ప్రజలకు అందుబాటులో మెడికల్ షాప్ ప్రారంభం చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్ వెల్లి శంకర్, కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయుకులు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో వైద్యసేవలు చందానగర్ చౌరస్తాలో ముఖ్య అతిథిగా హాజరై స్థానిక గ్రామస్తులు కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్ వెల్లి శంకర్, రవి ముదిరాజ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి వేగవంతమైన కాలంలో జరుగుతూ పరిణామాఆరోగ్యాన్ని జాగ్రత్తగా చేసుకుంటున్నా ప్రజలకు నాణ్యమైన మెడిసిన అందించేందుకు మెడికల్ షాప్ ని ఏర్పాటు చేయడం ఎంతో శుభ పరిణామం అని ముఖ్యంగా అనారోగ్య సమయంలో మెడికల్ మందులు ఎవరికి ఎప్పుడు అవసరం వస్తాయో తెలియదని చందనాలు చౌరస్తాలో ఏర్పాటు చేయడం మంచి నిర్ణయమని మెడికల్ షాప్ యజమానిని అభినందించారు ఈ కార్యక్రమంలో శంకర్ లింగం గ్రామస్తుల తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేర్పించండి.

ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 4 (నేటి శుభోదయ): మంథన్ గౌరెల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో 2025-2026 విద్యా సంవత్సరానికి బడిబాట కార్యక్రమంలో విద్యార్థులను ప్రవేశానికి, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి బడిబాట సంసిద్ధత కార్యక్రమానికి సంబంధించిన కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాచారం మండల విద్యాధికారి పాండురంగ రెడ్డి గారు మాట్లాడుతూ చదువుకునే రోజులు పోయి చదువుకొనే రోజులు ఇవి ధరలు ఆకాశాన్ని అంటుతున్న ఈ రోజులు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలు రోజువారీ కూలీలు, పండిన పంటలు చేతికి రాని చిన్న సన్నకారు రైతులు రెక్కాడితే డొక్కాడని నిరుపేదలు ప్రైవేట్ పాఠశాల మోజులో పడి వేల రూపాయలు పిల్లల ఫీజుల కొరకు అప్పులు చేస్తున్నారు ఇకనుండి మీ పిల్లల చదువు కొరకు ఒక్క పైసా ఖర్చు చేయకుండా గుణాత్మకమైన విద్యను అందిస్తూ పిల్లల భవిష్యత్తును ఉజ్వలమైన బంగారు భవిష్యత్తుగా మార్చడానికి సిద్ధంగా ఉన్నది మన మంథన్ గౌరెల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల అని అన్నారు. ముక్కుపచలారని చిన్నారులను ప్రైవేటు బస్సులలో ఊపిరాడని ఉక్కిరి బిక్కిరి ప్రయాణంలో సాయంత్రం ఏ రాత్రికి వచ్చే పిల్లల బస్సు కోసం ఎదురుచూపులు, అదే పిల్లలను మన ఊరి బడిలో చేర్పి మీ తోటి వారి పిల్లలను కూడా చేర్పించండి మంచి విద్యతో పాటు క్రమశిక్షణ ఆటలు పాటలు కళల పట్ల వారి అభిరుచులకు అనుగుణంగా ప్రత్యేక శ్రద్ధ వహించబడుతుంది అని అన్నారు. వీటితోపాటు ప్రతిరోజు రాగిజావ మధ్యాహ్నం మంచి పౌష్టికాహార భోజనం వారానికి మూడు సార్లు కోడిగుడ్లు అందిస్తున్నారు. అని అన్నారు. ఇట్టి బడిబాట కార్యక్రమానికి గ్రామ ప్రజాప్రతినిధులు యువజన సంఘాల నాయకులు పాఠశాల పూర్వ విద్యార్థులు ప్రత్యేకమైన శ్రద్ధ వహించి మన పాఠశాలలో విద్యార్థులను చేర్పించి పాఠశాల అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తూ తమ సంపూర్ణ నవతరాన్ని అందిస్తారని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి కిరణ్ గారు, పాఠశాల సముదాయ ఉపాధ్యాయురాలు శోభా దేవి గారు, గ్రామ మాజీ సర్పంచ్ సభావత్ విజయలక్ష్మి గారు, మాజీ ఎంపీటీసీ కే తావునాయక్, సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, కృష్ణ, మౌలాల్, భూజాత, భాస్కర్, సతీష్ కుమార్ ,రాధాకృష్ణ, ముత్యాలు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

వేసవిలో నీటి సేవ మహా గొప్ప కార్యక్రమం

మంగిరాములు మహారాజ్

నందిపేటలో చలివేంద్రం ప్రారంభం.

నేటి శుభోదయ నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్: నందిపేట్ మండల కేంద్రంలోని బస్టాండ్ మరియు పోస్టాఫీస్ ఎదురుగా సిలిండర్ లింగం ఏర్పాటు చేసిన రెండు చలివేంద్రాలను కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు మంగిరాములు మహారాజ్ శుక్రవారం ప్రారంభించారు. వేసవి కాలంలో ప్రయాణికులు, స్థానికులకు చల్లని నీరు అందించాలనే ఉద్దేశ్యంతో వీటిని ఏర్పాటు చేసినట్లు కేదారేశ్వర ఇండియన్ గ్యాస్ ఓనర్ సిలిండర్ లింగం చెప్పారు. రాములు మహారాజ్ మాట్లాడుతూ, "వేసవిలో అధిక ఉష్ణోగ్రతల నుంచి ఉపశమనం కల్పించేందుకు ప్రతి గ్రామంలో ఇటువంటి చలివేంద్రాలను ఏర్పాటు చేయడానికి దాతలు ముందుకు రావాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మజరుద్దీన్, కండక్టర్ నారాయణతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 4 (నేటి శుభోదయ): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని మంత్రి కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో సన్న బియ్యం పంపిణీ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఇప్పటికే అన్ని మండల, గ్రామ కేంద్రాల్లో నిర్వహించడం జరిగిందన్నారు. స్థానిక మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో చర్చించి కార్యాచరణ ప్రణాళిక మరింత ముందుకు తీసుకుపోవడానికి ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్లను ఆదేశించారు. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని, అందుకు తగిన విధంగా స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొని విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. బియ్యం నాణ్యత, పరిమాణానికి సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని, బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు, పొరపాట్లు జరగకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు. ఇప్పటికే రంగారెడ్డి జిల్లాలో 57 శాతానికి పైగా సన్నబియ్యం చౌక ధరల (రేషన్ షాప్) దుకాణాలకు వచ్చాయని, మిగిలిన స్టాక్‌ను రాబోయే రెండు రోజుల్లో పంపిణీ చేయాలని మంత్రి అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా ప్రత్యేకంగా శ్రద్ధ వహించి పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా పౌర సరఫరాల అధికారులు శ్రీనివాస్, గోపీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ న్యూస్

చరిత్ర సృష్టించిన సునీల్ నరైన్..

ఐపీఎల్-2025లో కోల్‌కతా నైట్‌రైడర్స్ తిరిగి విన్నింగ్ ట్రాక్‌లోకి వచ్చింది. ఈడెన్‌గార్డెన్స్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో 80 పరుగుల తేడాతో కేకేఆర్ ఘన విజయం సాధించింది. 201 పరుగుల భారీ లక్ష్య చేధనలో కేకేఆర్ చతకలపడింది. కేకేఆర్ బౌలర్ల దాటికి సన్‌రైజర్స్ 16.4 ఓవర్లలో 120 పరుగులకే ఆలౌట్ అయింది. ఎస్ఆర్‌హెచ్ బ్యాటర్లలో హెన్రిచ్ క్లాసెన్ (21 బంతుల్లో 33) టాప్ స్కోరర్‌గా నిలవగా.. కమిందు మెండిస్ (20 బంతుల్లో 27), నితీశ్ కుమార్ రెడ్డి (19) కాసేపు క్రీజులో నిలదొక్కుకున్నారు. కేకేఆర్ బౌలర్లలో పేసర్ వైభవ్ అరోరా, వరుణ్ చక్రవర్తి తలా మూడు వికెట్లు పడగొట్టి ఎస్ఆర్‌హెచ్ పతనాన్ని శాసించారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 200 పరుగులు సాధించింది.

నరైన్ అరుదైన రికార్డు..

ఈ మ్యాచ్‌లో కేకేఆర్ స్టార్ ఆల్‌రౌండర్ సునీల్ నరైన్ అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. కేకేఆర్ తరపున తన 200వ వికెట్‌ను నరైన్ అందుకున్నాడు. తద్వారా టీ20 క్రికెట్‌లో ఒకే జట్టు తరపున అత్యధిక వికెట్లు సాధించిన రెండో ప్లేయర్‌గా నరైన్ నిలిచాడు. సునీల్ నరైన్ ఐపీఎల్ ఆరంభం నుంచి కోల్‌కతా నైట్ రైడర్స్ (%ఖఖ=%)కే ఆడుతున్నారు. సునీల్ కేకేఆర్ తరుపన ఇప్పటివరకు ఐపీఎల్‌లో 182 , ఛాంపియన్స్ లీగ్ టీ20 (%జూ%20)లో 18 వికెట్లు తీశాడు. మొత్తంగా 200 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ అరుదైన ఫీట్ సాధించిన జాబితాలో ఇంగ్లండ్ క్రికెట్ క్లబ్ నాటింగ్‌హామ్‌షైర్ బౌలర్ సమిత్ పటేల్ అగ్రస్థానంలో ఉన్నాడు. ఇప్పటివరకు నాటింగ్‌హామ్‌షైర్ తరపున పటేల్ 208 వికెట్లు పడగొట్టాడు. పటేల్, నరైన్ తర్వాతి స్థానంలో హాంప్‌షైర్ బౌలర్ క్రిస్ వుడ్ 199 ఉన్నాడు. ముంబై ఇండియన్స్ మాజీ బౌలర్ లసిత్ మలింగ 195 వికెట్లతో నాలుగో స్థానంలో ఉన్నారు.

రూ. 20 లక్షలు.. రూ. 20 కోట్లు.. ఏదైనా ఒకటే..

ఎక్కువ డబ్బు ఇస్తే ప్రతి మ్యాచ్‌లో స్కోరు చేయాలా?

ఐపీఎల్ మెగా వేలం-2025లో అత్యధిక ధరకు అమ్ముడుపోయిన ఆటగాళ్లలో వెంకటేశ్ అయ్యర్ మూడోవాడు. లక్నో సూపర్ జెయింట్స్ రిషభ్ పంత్ కోసం రూ. 27 కోట్లు ఖర్చు చేస్తే.. పంజాబ్ కింగ్స్ శ్రేయస్ అయ్యర్ ను ఏకంగా రూ. 26.75 కోట్లకు కొనుగోలు చేసింది.

రూ. 23.75 కోట్లు

అయితే, కోల్‌కతా నైట్ రైడర్స్ అనూహ్య రీతిలో వెంకటేశ్ అయ్యర్‌ను దక్కించుకునేందుకు రూ. 23.75 కోట్లు కుమ్మరించింది. నిజానికి గతేడాది అతడు అంత గొప్పగా ఏమీ ఆడలేదు. పదిహేను మ్యాచ్‌లలో కలిపి 370 పరుగులు సాధించాడు. అయితే, సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో కీలకమైన ఫైనల్లో మాత్రం వెంకటేశ్ అయ్యర్ బ్యాట్ ఝులిపించాడు. కేవలం 26 బంతుల్లోనే 52 పరుగులతో అజేయంగా నిలిచి.. జట్టును చాంపియన్‌గా నిలపడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ నేపథ్యంలో కేకేఆర్ అతడిని భారీ ధరకు దక్కించుకోవడం గమనార్హం.

ఆరంభ మ్యాచ్‌లో ఆరు.. ముంబైపై మూడు

అయితే, ఐపీఎల్-2025 ఆరంభ మ్యాచ్‌లలో మాత్రం వెంకటేశ్ అయ్యర్ తేలిపోయాడు. ఆర్సీబీతో మ్యాచ్‌లో కేవలం ఆరు పరుగులే చేసిన ఈ ఆల్‌రౌండర్.. రాజస్తాన్ రాయల్స్‌తో మ్యాచ్‌లో బ్యాటింగ్‌కు దిగలేదు. ఇక ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్‌లో కేవలం మూడు పరుగులకే పెవిలియన్ చేరాడు.

మెరుపు బ్యాటింగ్

ఈ క్రమంలో వెంకటేశ్‌కు కేకేఆర్ భారీ మొత్తం చెల్లించడం వృథా అయిందని పెద్ద ఎత్తున ట్రోల్స్ వచ్చాయి. అయితే, సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో గురువారం నాటి మ్యాచ్ సందర్భంగా విమర్శకులందరికీ బ్యాట్‌తోనే సమాధానమిచ్చాడు వెంకటేశ్. ఇన్నింగ్స్ ఆరంభంలో టెస్టు మ్యాచ్ మాదిరి ఆడిన అతడు ఆఖర్లో మెరుపులు మెరిపించాడు. కేవలం 29 బంతుల్లోనే వెంకటేశ్ అయ్యర్ 60 పరుగులు చేసి

కేకేఆర్ టాప్ రన్ స్కోరర్‌గా నిలిచాడు. రైజర్స్‌పై కేకేఆర్ 80 పరుగుల తేడాతో గెలుపొందడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ నేపథ్యంలో మ్యాచ్ అనంతరం వెంకటేశ్ అయ్యర్ తన 'ప్రైస్ ట్యాగ్'పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

రూ. 20 లక్షలు.. రూ. 20 కోట్లు.. ఏదైనా ఒకటే

"ఒక్కసారి ఐపీఎల్ మొదలైందంటే.. ఓ ఆటగాడు రూ. 20 లక్షలకు అమ్ముడుపోయాడా? లేదంటే రూ. 20 కోట్లకు అమ్ముడుపోయాడా? అన్న విషయంతో సంబంధం ఉండదు. మనం ఎలా ఆడతామన్నది డబ్బు నిర్ణయించదు. మా జట్టులో అంగ్‌క్రిష్ రఘువన్షీ అనే కుర్రాడు ఉన్నాడు. అతడు ఆరంభం నుంచి అద్భుతంగా ఆడుతున్నాడు. ఆటగాడి ధరకు అనుగుణంగానే అంచనాలూ ఉంటాయని నాకు తెలుసు. కానీ జట్టు విజయానికి ఒక ఆటగాడు ఎంత మేర తోడ్పడుతున్నాడన్నదే ముఖ్యం. పరిస్థితులకు అనుగుణంగా నేను ఈరోజు బ్యాటింగ్ చేశాను.

ఎక్కువ డబ్బు ఇస్తే ప్రతి మ్యాచ్‌లో స్కోరు చేయాలా?

అంతేగానీ.. నేను అత్యధిక ధర పలికిన ఆటగాడిని గనుక ప్రతి మ్యాచ్‌లో స్కోరు చేయాలనే నిబంధన ఏమీ లేదు. జట్టు ప్రయోజనాలకు అనుగుణంగా ప్రభావం చూపానా? లేదా? అన్నదే ముఖ్యం. ప్రైస్ ట్యాగ్ వల్ల ఒత్తిడి ఉంటుందన్న మాట నిజం. ఈ విషయంలో నాకు అబద్ధం ఆడాల్సిన పనిలేదు. అయితే, ఆ ఒత్తిడి డబ్బు గురించి కాదు.. జట్టుకు నేను ఉపయోగపడుతున్నానా? లేదా? అన్న అంశం మీద ఆధారపడి ఉంటుంది" అని వెంకటేశ్ అయ్యర్ చెప్పుకొచ్చాడు. కాగా గతేడాది సత్తా చాటిన అంగ్‌క్రిష్‌ను కేకేఆర్ తిరిగి రూ. 3 కోట్లకు సొంతం చేసుకుంది. ఇప్పటికే అతడు ఈ సీజన్‌లో ఓ హాఫ్ సెంచరీ బాదేశాడు. నాలుగు మ్యాచ్‌లలో కలిపి 128 రన్స్ చేశాడు.

ఐపీఎల్-2025: కోల్‌కతా వర్సెస్ హైదరాబాద్

కోల్‌కతా స్కోరు: 200/6 (20)

హైదరాబాద్ స్కోరు: 120 (16.4)

ఫలితం: 80 పరుగుల తేడాతో సన్‌రైజర్స్‌పై కేకేఆర్ విజయం.

టీమిండియాతో టెస్టు సిరీస్.. ఇంగ్లండ్‌కు వరుస షాక్‌లు

టీమిండియాతో స్వదేశంలో జరగనున్న ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు ముందు ఇంగ్లండ్ క్రికెట్ జట్టును గాయాల బెడద వెంటాడుతోంది. ఇప్పటికే స్టార్ పేసర్ మార్క్ వుడ్ సేవలను కోల్పోయిన ఇంగ్లండ్.. తాజాగా మరో ఫాస్ట్ బౌలర్ ఈ జాబితాలో చేరాడు. ఓలీ స్టోన్ గాయం కారణంగా భారత్‌తో సిరీస్‌కు దూరమయ్యాడు. ఈ విషయాన్ని ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు ధ్రువీకరించింది. స్టోన్ ఇంగ్లండ్ తరపున ఇప్పటివరకు ఐదు టెస్టులు ఆడాడు. గత వేసవిలో ఇంగ్లండ్ జట్టులో రెగ్యూలర్‌గా స్టోన్ ఉన్నాడు. అయితే గత నెలలో అతడి కుడి మోకాలికి గాయమైంది. దీంతో రాబోయే 14 వారాల పాటు ఆటకు దూరంగా ఉండనున్నాడు. ఈ ఏడాది ఆగస్టు నాటికి స్టోన్ కోలుకుంటాడని ఈసీబీ పేర్కొంది. కానీ భారత్-ఇంగ్లండ్ మధ్య సిరీస్ ఆగస్టు 4తో ముగి యనుంది.

మరో వైపు కెప్టెన్ బెన్ స్టోక్స్ ఫిట్‌నెస్ కూడా ఇంగ్లండ్ జట్టు మెనెజ్‌మెంట్‌ను కలవర పెడుతోంది. స్టోక్స్ ప్రస్తుతం తొడకండరాల గాయంతో బాధపడు తున్నాడు. గతేడాది ఆఖరిలో తన గాయానికి శస్త్రచికిత్స చేయిం చుకు న్నాడు. అతడు ఇంకా పూర్తి ఫిట్‌నెస్ సాధించలేదు. ఈ స్టార్ ఆల్ రౌండర్ వచ్చే నెలలో కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో ఉండాల్సి ఉంది. కానీ తొలి రౌండ్ మ్యాచ్‌లకు స్టోక్స్ దూరం కానున్నాడని దర్హామ్ ప్రధాన కోచ్ ర్యాన్ కాంప్‌బెల్ వెల్లడించాడు. కనీసం భారత్‌తో సిరీస్ నాటికైనా అతడి ఫిట్‌నెస్ సాధించాలని ఇంగ్లండ్ అభిమానులు కోరు కుంటున్నారు.

భారత్, ఇంగ్లండ్ టెస్టు సిరీస్ షెడ్యూల్ ఇదే..

తొలి టెస్టు - జూన్ 20 నుంచి జూన్ 24 వరకు - హెడింగ్లీ, రెండో టెస్టు - జూలై 2 నుంచి జూలై 6 వరకు %- ఎడ్జ్‌బాస్టన్, మూడో టెస్టు - జూలై 10 నుంచి జూలై 14 వరకు - లార్డ్స్, నాలుగో టెస్టు - జూలై 24 నుంచి జూలై 27 వరకు - ఓల్డ్ ట్రాఫోర్డ్

ఐదో టెస్టు - జూలై 31 నుంచి ఆగస్టు 4 వరకు - కెన్నింగ్టన్ ఓవల్

మా ఓటమికి ప్రధాన కారణం అదే



సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆట తీరు మారలేదు. ఐపీఎల్-2025 లో తమ ఆరంభ మ్యాచ్‌లో మురిపించిన కమిన్స్ బృందం.. ఆ తర్వాత పరాజయాల పరంపర కొనసాగిస్తోంది. లక్నో సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్.. తాజాగా కోల్‌కతా నైట్ రైడర్స్ చేతిలో ఓడి హ్యాట్రిక్ ఓటములు నమోదు చేసింది. ఈడెన్ గార్డెన్స్‌లో గురువారం డిఫెండింగ్ చాంపియన్ కేకేఆర్.. ఐపీఎల్-2024 రన్నరప్ సన్‌రైజర్స్ మధ్య మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన రైజర్స్ తొలుత బౌలింగ్ ఎంచుకుని.. ఆరంభంలో బాగానే రాణించింది. కానీ మ్యాచ్ సాగుతున్న కొద్దీ కేకేఆర్ క్రమంగా పుంజుకుంది.

దుమ్ములేపిన కేకేఆర్ బ్యాటర్లు

కెప్టెన్ అజింక్య రహానే (38), అంగ్‌క్రిష్ రఘువన్షీ(32 బంతుల్లో 50), వెంకటేశ్ అయ్యర్ (29 బంతుల్లో 60), రింకూ సింగ్ (17 బంతుల్లో 32 నాటౌట్).. ధనాధన్ ఇన్నింగ్స్ కారణంగా నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 200 పరుగులు సాధించింది. రైజర్స్ బౌలర్లలో కెప్టెన్ ప్యాట్ కమిన్స్ (%ఞ్ జబఎఐఅం%), మహ్మద్ షమీ, జీషన్ అన్సారీ, హర్షల్ పటేల్, కమిందు మెండిస్ ఒక్కో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు.

మూకుమ్మడిగా విఫలం

ఇక భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన సన్‌రైజర్స్ 16.4 ఓవర్లలో కేవలం 120 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్లు ట్రవిస్ హెడ్ (4), అభిషేక్ శర్మ(2).. వన్‌డౌన్‌లో వచ్చిన ఇషాన్ కిషన్(2) మూకుమ్మడిగా విఫలమయ్యారు. నితీశ్ కుమార్ రెడ్డి (19), కమిందు మెండిస్ (27), హెన్రిచ్ క్లాసెన్ (33) కూడా నిరాశపరిచారు.ఫలితంగా కేకేఆర్ చేతిలో 80 పరుగుల భారీ తేడాతో రైజర్స్‌కు ఓటమి తప్పలేదు. ఈ నేపథ్యంలో మ్యాచ్ అనంతరం కెప్టెన్ ప్యాట్ కమిన్స్ తీవ్ర విచారం వ్యక్తం చేశాడు. "వికెట్ బాగానే ఉంది. కానీ మేమే సరిగ్గా ఆడలేకపోయాం.తొలుత క్యాచ్‌లు వదిలేశాం. ఆఖర్లో పరుగులు సమర్పించుకున్నాం. వరుసగా మూడు మ్యాచ్‌లు ఓడిపోయాం. ఇప్పటికైనా పొరపాట్లు సరిచేసుకోవాలి. సమీక్ష నిర్వహించి .. మరింత మెరుగైన ఆప్షన్ల కోసం ప్రయత్నించాలి.

ఫీల్డింగ్ తప్పిదాల వల్లే ఓటమి

మా బ్యాటర్లు అత్యుత్తమ ప్రదర్శనతో ఎన్నోసార్లు విజయాలు సాధించారు. కానీ ఈసారి మాత్రం అలా జరుగలేదు. అయితే, ఫీల్డింగ్ తప్పిదాల వల్లే మేము భారీ మూల్యం చెల్లించాం. ఓవరాల్‌గా చూస్తే బౌలింగ్ మాత్రం ఫర్వాలేదు.ఆరంభంలో క్యాచ్‌లు వదిలేయడం తీవ్ర ప్రభావం చూపింది. మేము కేవలం మూడు ఓవర్లే స్పిన్ వేశాం. బంతిపై మాకు అంతగా గ్రిప్ దొరకలేదు. అందుకే ఆడం జంపాను ఆడించలేదు. వరుస ఓటములు నిరాశపరిచాయి.అయితే, ఈ విషయాన్ని తలచుకుని కుంగిపోవాల్సిన పనిలేదు. తదుపరి సొంత మైదానంలో ఆడబోతున్నాం. అది మాకు సానుకూలాంశం" అని కమిన్స్ ఓటమికి గల కారణాలు విశ్లేషించాడు. ?కాగా సీజన్ ఆరంభంలో రాజస్తాన్ రాయల్స్‌పై 44 పరుగుల తేడాతో గెలిచిన సన్‌రైజర్స్.. ఆ తర్వాత లక్నో చేతిలో ఐదు వికెట్ల తేడాతో, ఢిల్లీ చేతిలో ఏడు వికెట్ల తేడాతో ఓటమి పాలైంది.

ఐపీఎల్-2025: కేకేఆర్ వర్సెస్ సన్‌రైజర్స్

కేకేఆర్ స్కోరు: 200/6 (20)

సన్‌రైజర్స్ స్కోరు: 120 (16.4)

ఫలితం: సన్‌రైజర్స్‌పై 80 పరుగుల తేడాతో కేకేఆర్ గెలుపు

ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్: వైభవ్ అరోరా (3/29).

అందుకే ముంబైని వీడి.. గోవాకు ఆడబోతున్నా: యశస్వి జైస్వాల్

దేశవాళీ క్రికెట్‌లో వచ్చే సీజన్‌లో టీమిండియా స్టార్ బ్యాటర్ యశస్వి జైస్వాల్ (%ఃుంష్ణుంజఌ ఝుఅంఝుశ్రీ%) కొత్త జట్టుకు ఆడబోతున్నాడు. ఇన్నాళ్లుగా తాను ప్రాతినిథ్యం వహించిన ముంబైని వీడి.. అతడు గోవా జట్టుతో జత కట్టనున్నాడు. ఈ విషయంపై గత కొన్ని రోజులుగా ఊహాగానాలు వెలువడగా.. జైస్వాల్ ఓ ఇంటర్వ్యూలో స్వయంగా వీటిని నిర్ధారించాడు.

అందుకే ముంబైని వీడి.. గోవాకు ఆడబోతున్నా

"నేను తీసుకున్న అత్యంత కఠినమైన నిర్ణయం ఇది. ఈరోజు నేను ఈ స్థాయిలో ఉన్నానంటే అందుకు ముంబై కారణం. ఈ మహానగరం నాకంటూ ఓ గుర్తింపు వచ్చేలా చేసింది. నా జీవితాంతం నేను ముంబై క్రికెట్ అసోసియేషన్ (%వీజూా%)కు రుణపడి ఉంటాను. అయితే, గోవా అసోసియేషన్ నాకు కొత్త అవకాశం కల్పిస్తామని చెప్పింది. గోవా జట్టు కెప్టెన్‌గా నాకు ఆఫర్ ఇచ్చింది. నేను ఏ జట్టుకు ఆడుతున్నా.. టీమిండియా తరపున గొప్పగా రాణించడమే నా ఏకైక లక్ష్యం. జాతీయ జట్టు విధుల్లో లేనపుడు మాత్రం తప్పక దేశీ క్రికెట్ ఆడతా. డొమెస్టిక్ టోర్నమెంట్లలో ఇకపై గోవాకు ఆడుతూ.. జట్టును ప్రగతిపథంలో నిలిపేందుకు కృషి చేస్తా. నా కెరీర్‌లో నాకు వచ్చిన ముఖ్యమైన అవకాశాల్లో ఇది ఒకటి. అందుకే వేరే ఆలోచనకు తావు లేకుండా వారి ప్రతిపాదనుకు అంగీకరించాను" అని యశస్వి జైస్వాల్ ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌తో పేర్కొన్నాడు.

రహానే కిట్ బ్యాగ్‌ను తన్నిన జైస్వాల్?!

ఈ నేపథ్యంలో ఇండియా టుడే కథనం జైస్వాల్ వ్యాఖ్యలకు భిన్నంగా ఉంది. ముంబై జట్టులోని సీనియర్ సభ్యుడితో గొడవల కారణంగానే జైసూ ఆ టీమ్‌ను వదిలేశాడని సదరు కథనం పేర్కొంది. 2022 నాటి ఓ మ్యాచ్‌లో జైస్వాల్ ప్రత్యర్థి జట్టు ఆటగాడిని స్లెడ్జ్ చేయడంతో కెప్టెన్ అజింక్య రహానే అతడిని మైదానం నుంచి బయటకు పంపాడు. అంతేకాదు.. ప్రతిసారి అతడి షాట్ సెలక్షన్ గురించి ముంబై యాజమాన్యం, రహానే ప్రశ్నించడం జైసూకు నచ్చలేదు. గత సీజన్‌లో జమ్మూ కశ్మీర్‌తో మ్యాచ్‌లో జైస్వాల్ విఫలమైనపుడు అతడిని కెప్టెన్ ప్రశ్నించగా.. అతడూ తిరిగి అదే ప్రశ్న వేశాడు. దీంతో సీనియర్ సభ్యుడికి కోపం వచ్చింది. జైస్వాల్ కూడా సీరియస్‌గానే ఉన్నాడు" అని సదరు కథనాన్ని బట్టి తెలుస్తోంది. అంతేకాదు.. జైస్వాల్ కోపంతో రహానే కిట్ బ్యాట్ తన్నినట్లు వదంతులు వస్తున్నాయి. ఈ కారణాల వల్లే జైస్వాల్ గోవాకు ఆడేందుకు సిద్ధమయ్యాడని ప్రచారం జరుగుతోంది.

వారు జట్టు మారడం లేదు

ఇదిలా ఉంటే.. టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, నయా స్టార్ తిలక్ వర్మ కూడా జైస్వాల్ బాటలోనే తమ సొంత జట్లను వీడనున్నారని వదంతులు పుట్టుకొచ్చాయి. అయితే, సూర్య ముంబైని వీడటం లేదని ఎంసీఏ.. తిలక్ వర్మ హైదరాబాద్‌తోనే ఉంటానని చెప్పాడని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఆర్. దేవరాజ్ స్పష్టం చేశారు.

సినిమా చిత్రం

దేవకన్యలా.. మిత్రవిందగా..
బేబీ లుక్కు అదిరింది..!

షార్ట్ ఫిలిమ్స్ తో కెరీర్ మొదలు పెట్టి ఆ తర్వాత సినిమాల్లో సైడ్ రోల్స్ చేస్తూ బేబీతో హీరోయిన్ గా సూపర్ హిట్ అందుకున్న భామ వైష్ణవి చైతన్య. అమ్మడు హీరోయిన్ గా నటించిన ఫస్ట్ సినిమానే సూపర్ హిట్ అందుకుంది. ఐతే సెకండ్ మూవీగా చేసిన లవ్ మీ సినిమా మాత్రం ఫెయిల్ అయ్యింది. అయినా సరే అమ్మడు ఏమాత్రం జోష్ తగ్గకుండా సినిమాలు చేస్తుంది. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ తో జాక్ సినిమా చేస్తుంది వైష్ణవి చైతన్య. / ఆ సినిమాలో సిద్ధు తో మంచి రొమాంటిక్ ఎంటర్టైనర్ గా సినిమా చేస్తున్నట్టుగా ఉంది. బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్షన్ లో వస్తున్న సినిమా కాబట్టి వైష్ణవి చైతన్య లక్కీగా ఫీల్ అవుతుంది. ఇక సినిమాలతో పాటు సోషల్ మీడియాలో తన ఫోటో షూట్స్ తో అలరిస్తుంది వైష్ణవి చైతన్య. రకరకాల ఫోటో షూట్స్ తో ఫ్యాన్స్ ని మెప్పిస్తుంది. లేటెస్ట్ గా అమ్మడు దేవకన్యగా మారి ఫోటో షూట్ చేసింది. పండగ వైబ్ ని మరింత పెంచేలా వైష్ణవి లుక్ ఉంది. ముఖ్యంగా ఒక మహారాణి లుక్ తో కనిపిస్తుంది వైష్ణవి చైతన్య. ఈ ఫోటోలు చూసిన చాలామంది మగధీరలో మిత్రవిందకు ఏమాత్రం తీసిపోదనేలా ఉందని కామెంట్స్ చేస్తున్నారు. నిజమే అమ్మడి ఫోటో షూట్ ప్లానింగ్స్ ఎవరు ఇస్తున్నారో కానీ యువరాణి గెటప్ లో వైష్ణవి నిజంగానే దేవకన్యలానే కనిపిస్తుంది. జాక్ సినిమా హిట్ పడితే అమ్మడి కెరీర్ కు కాస్త బూస్టింగ్ వస్తుంది. ఐతే సినిమాల ఫలితాలు ఎలా ఉన్నా సోషల్ మీడియా ఫోటో షూట్స్ తో హంగామా చేస్తుంది వైష్ణవి చైతన్య. సో అందుకే ఆమె ఫోటో షూట్స్ కి స్పెషల్ క్రేజ్ ఏర్పడుతుంది. అంతేకాదు తన టీం కూడా వైష్ణవిని సోషల్ మీడియాలో బాగా బూస్ట్ చేస్తుంది. తప్పకుండా వైష్ణవికి ఇదంతా కలిసి వచ్చేలా ఉందని చెప్పొచ్చు. జాక్ సినిమా రిజల్ట్ ఏదైనా సరే వైష్ణవి తన ఫోటో షూట్స్ తో ప్రత్యేకమైన క్రేజ్ తెచ్చుకోవాలని చూస్తుంది. అందుకే ఆమె ఇలా ఫోటోస్ షేర్ చేయగానే అలా వైరల్ అవుతున్నాయి. తెలుగు అమ్మాయికి ఇక్కడ మంచి అవకాశాలు వస్తే మరికొంతమంది సినిమాల్లోకి వచ్చే ఛాన్స్ ఉంటుంది. అందుకే వారిలో కాన్ఫిడెన్స్ నింపేందుకు వైష్ణవి తన కెరీర్ బిల్డ్ చేసుకుంటుంది.

బాహుబలి స్కెచ్.. ఆర్.ఆర్.ఆర్ ఎగ్జిక్యూషన్..!

భాగాలు చేసేలా జక్కన్న ప్లానింగ్ ఉందని అంతకుముందు వార్తలు వచ్చాయి. కానీ ఇప్పుడు సడెన్ గా మహేష్ సినిమా రెండు భాగాలు కాదు ఒక భాగానికే ఫిక్స్ అవుతున్నారని తెలుస్తుంది. బాహుబలి స్కెచ్ తోనే ఎస్.ఎస్.ఎం.బి 29 తెరకెక్కిస్తున్నారని తెలుస్తుండగా స్కెచ్ బాహుబలి రేంజ్ లోనే ఉన్నా ఎగ్జిక్యూషన్ మాత్రం ఆర్.ఆర్.ఆర్ తరహాలో ఉంటుందని టాక్. అంటే సినిమా రెండు భాగాలు కాదు కాస్త లెంగ్త్ ఎక్కువ ఉన్నా ఒక భాగంగానే సినిమా పూర్తి చేస్తారని టాక్. అంతేకాదు సినిమా విషయంలో రాజమౌళి చాలా పెద్ద ప్లానింగ్ తోనే ఉన్నారని తెలుస్తుంది. సినిమాలో వి.ఎఫ్.ఎక్స్ వర్క్ కూడా ఎక్కువే ఉండేలా ఉన్నట్టు తెలుస్తుంది. 2027 లో సినిమా రిలీజ్ చేసేలా జక్కన్న ప్లాన్ చేస్తున్నాడు. ఐతే మహేష్ కూడా రాజమౌళి సినిమాకు పూర్తి డేట్స్ ఇచ్చాడు. ఈ సినిమాలో తన లుక్, స్టైల్ అన్నీ కూడా కొత్తగా ఉంటాయని తెలుస్తుంది. మరి రాజమౌళి మహేష్ ఎలాంటి సినిమాతో వస్తారో కానీ ఈ మూవీపై రోజు రోజుకి పెరిగిపోతున్న అంచనాలు చూస్తే బాబోయ్ అనిపించేస్తుంది. 1000 కోట్ల బొమ్మ అది కూడా రాజమౌళి నుంచి మన సూపర్ స్టార్ మహేష్ హీరోగా కాబట్టి కచ్చితంగా సినిమా నెక్స్ట్ లెవెల్ లో ఉంటుంది అన్నది చెప్పడంలో సందేహం లేదు. త్వరలోనే చిత్రయూనిట్ తో ఒక ప్రెస్ మీట్ ఏర్పాటు చేసేలా జక్కన్న ప్లాన్ చేస్తున్నారని తెలుస్తుంది.

రాజమౌళి సినిమా సెట్స్ మీద ఉంది అంటే బ్నయట ఎన్ని ఊహాగానాలు జరుగుతాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఆయన సినిమా మొదలు పెడుతున్నారు అనే న్యూసే సెన్సేషన్ అవుతుంది. ఇక సినిమా గురించి ప్రతి క్షణం ఫ్యాన్స్ కి పిచ్చెక్కించేలా చేస్తుంది. ప్రస్తుతం రాజమౌళి సూపర్ స్టార్ మహేష్ తో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఎస్.ఎస్.ఎం.బి 29 సినిమాగా రాబోతున్న ఈ సినిమాలో ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్నారని తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ మొన్నటిదాకా ఒడిశాలో జరిగింది. ఈమధ్యనే హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కూడా షూట్ చేసినట్టు తెలుస్తుంది. త్వరలో ఫారిన్ షూటింగ్ కి రెడీ అవుతున్న ఈ మూవీ నుంచి క్రేజీ అప్డేట్ ఒకటి ఫ్యాన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుంది. రాజమౌళి మహేష్ కాంబినేషన్ లో వస్తున్న ఈ సినిమా ఫారెస్ట్ అడ్వెంచర్ బ్యాక్ డ్రాప్ తో మైథాలజీ టచ్ కూడా ఉంటుందని టాక్. శ్రీ దుర్గ ఆర్ట్స్ బ్యానర్ లో 1000 కోట్ల భారీ బడ్జెట్ తో ఈ సినిమా చేస్తున్నారు. ఐతే బాహుబలి తరహాలో మహేష్ సినిమా కూడా రెండు

'ఎల్లమ్మ' కోసం వేణు బలగం ఫార్ములా

కల్యాణ్‌రామ్, మురళీధర్‌గౌడ్ మినహా అంతా కొత్త వాళ్లతో వేణు తెరకెక్కించిన ఈ సినిమా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. వందకు పైగా ఇంటర్నేషనల్ అవార్డుల్ని దక్కించుకున్న ఈ సినిమాతో దర్శకుడిగా టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారిన - బలగం - వేణు ఈ మూవీ తరువాత మళ్లీ ఎలాంటి కథతో వస్తాడా? అని అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న వేళ వేణు అందరిని సర్‌ప్రైజ్ చేస్తూ మరోసారి మట్టికథతో ఎల్లమ్మ - సినిమాని ప్రకటించడం తెలిసిందే. ముందు ఈ ప్రాజెక్ట్‌ని నేచురల్ స్టార్ నానితో చేయాలని ప్లాన్ చేశాడు. చర్చలు కూడా జరిగాయి. కానీ ఫైనల్‌గా ఈ ప్రాజెక్ట్ నుంచి నాని తప్పుకోవడంతో ఆ స్థానంలో నితిన్‌ని ఫైనల్ చేశారు.

దిల్ రాజు అత్యంత భారీ స్థాయిలో నిర్మించడానికి రెడీ అవుతున్న ఈ ప్రాజెక్ట్ కోసం దర్శకుడు వేణు మళ్లీ -బలగం- ఫార్ములానే ఫాలోఅవుతున్నట్టుగా తెలుస్తోంది. -బలగం- సినిమా కోసం రంగస్థల కళాకారుల్ని తెరపైకి తీసుకొచ్చి శభాష్ అనిపించుకున్న వేణు -ఎల్లమ్మ - సినిమా కోసం కూడా ఇదే పంథాని అనుసరిస్తున్నట్టుగా తెలిసింది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ స్టేజ్‌లో ఉన్న ఈ ప్రాజెక్ట్ కోసం బలగం వేణు రంగస్థల కళాకారుల కోసం వేట మొదలుపెట్టినట్టుగా తెలిసిది. ఇప్పటికే తెలంగాణలోని పల్లెల్లో, నగరాల్లో పర్యటిస్తున్న వేణు సిరిసిల్ల,సిరిసిల్ల, నిజామాబాద్‌లలోనూ పర్యటించాడట. ఇప్పటికే పలువురు రంగస్థల కళాకారుల్ని ఎంపిక చేసినట్టుగా తెలిసింది. వీరిని ప్రత్యేకంగా స్టేజ్ డ్రామాలు, వారి నటనను పరిశీలించాకే వేణు ఎంపిక చేసినట్టుగా చెబుతున్నారు. ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే ప్రారంభం కాబోతోంది. రంగస్థల కళాకారులని తీసుకుని - బలగం-తో మ్యాజిక్ చేసిన వేణు మళ్లీ అదే ఫార్ములాతో -ఎల్లమ్మ - తోనూ అదే మ్యాజిక్‌ని రిపీట్ చేస్తాడా? అన్నది వేచి చూడాల్సిందే.

శ్రీవిష్ణు సింగిల్.. కలర్‌ఫుల్ మెలోడిగా 'శిల్పి ఎవరో' 'సింగిల్'

టాలీవుడ్ ఇండస్ట్రీలో డిఫరెంట్ కంటెంట్ సినిమాలతో ప్రయోగాలు చేసే అతికొద్ది మంది హీరోలలో శ్రీవిష్ణు ఒకరు. ఇప్పుడు మరోసారి ప్రేమ కథలో తనదైన ముద్ర వేసేందుకు సిద్ధమయ్యాడు. 'చసింగిల్' అనే టైటిల్‌తో వస్తున్న ఈ సినిమా ఓ డిఫరెంట్ ట్రయాంగిల్ లవ్ స్టోరీగా ఉండనుందని తెలుస్తోంది. ప్రేమకు దూరంగా ఉండమంటూ చెప్పే వ్యక్తి చివరికి ప్రేమలో పడతాడా..? అనే ఆసక్తికరమైన కథతో తెరకెక్కుతోంది ఈ సినిమా. కార్తిక్ రాజు దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి కథానాయికలుగా కేతికా శర్మ, ఇవానా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని అల్లు అరవింద్ సమర్పణలో విద్యా కొప్పినీడి, భాను ప్రతాప్, రియాజ్ చౌదరీలు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమా మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇప్పటికే పోస్టర్లతో అందర్నీ ఆకట్టుకున్న ఈ సినిమా నుంచి తాజాగా 'శిల్పి ఎవరో' అనే లిరికల్ మెలోడీ పాట విడుదలైంది. విశాల్ చంద్రశేఖర్ అందించిన ఈ మెలోడీగా హార్ట్ ను టచ్ చేసేలా ఉంది. యాజిన్ నజీర్ ఆలపించిన ఈ పాటకు శ్రీమణి సాహిత్యం అందించారు. వయలిన్ వాయిద్యం ప్రధానంగా వినిపించే ఈ పాట ఓ శాంతమైన ప్రేమ స్పర్శను కలిగిస్తుంది. పాటలో వినిపించే సంగీతం, మాటలు ప్రేమలో కొత్త హాయిని తీసుకొస్తున్నాయి. శ్రీ విష్ణు పాటలో తన నటనతో, చూపులోనూ కనిపించే నిజమైన ప్రేమతో ఆకట్టుకుంటున్నాడు. కథానాయికలతో అతని కెమిస్ట్రీ చక్కగా వర్కౌట్ అయ్యింది. కేతికా శర్మ, ఇవానా ఇద్దరూ కలర్‌ఫుల్ వేషధారణతో పాటకు అందాన్ని తక్కువేంటి.. పెంచేశారు. స్టెప్స్, లోకేషన్లు, లైటింగ్ అన్నీ ఈ మెలోడీకి ఒక మంచి ఫీల్ ను తీసుకు వచ్చాయి. ప్రస్తుతం ఈ పాటను నెట్‌లో చూసినవారు పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. సంగీత దర్శకుడు విశాల్ చంద్రశేఖర్ తనదైన మ్యూజిక్ టచ్‌ను చూపించాడనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. పాటకు వచ్చిన రెస్పాన్సినిమా మీద ఉన్న అంచనాలు మరింత పెరిగేలా స్ చూస్తుంటే, కనిపిస్తున్నాయి. మొత్తానికి 'శిల్పి ఎవరో' పాట 'సింగిల్' సినిమాకు సరైన లాంచ్‌గా నిలిచింది. మెలోడీ ప్రేమికుల మనసులు దోచే ఈ పాట... కథలోని ఎమోషన్‌ను ఎలివేట్ చేయగలదనే నమ్మకం మేకర్స్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. మే 9న సినిమా విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో, ఈ పాట మరింత హైప్‌ను తీసుకొస్తోంది. మరి ఈ పాట ఆకట్టుకున్నట్లే సినిమా కూడా ఆ స్థాయిలో అలరించగలదు గుతుందేమో చూడాలి.

మల్టీస్టారర్ స్పోర్ట్స్ డ్రామా వచ్చేసింది చూశారా..!

భాష ఏదైనా మల్టీ స్టారర్ సినిమాలకు మంచి డిమాండ్ ఉంది. స్క్రీన్ పై ఒక్క హీరోను లేదా హీరోయిన్‌ను చూస్తేనే ప్రేక్షకులు కేరింతలు కొడతారు. అలాంటిది ఇద్దరు పెద్ద హీరోలు ఒకే సినిమాలో కనిపిస్తే కచ్చితంగా ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారు అనడంలో సందేహం లేదు. అందుకే అన్ని భాషల్లోనూ మల్టీ స్టారర్ సినిమాలకు మంచి డిమాండ్ ఉంది. హీరోల స్టార్‌డం, క్రేజ్‌ను బట్టి ఆయా మల్టీస్టారర్ సినిమాల క్రేజ్ పెరుగుతూ ఉంటుంది. తాజాగా తమిళ్‌లో సీనియర్ స్టార్ హీరోలు మాధవన్, సిద్దార్థ్‌లు కలిసి నటించిన 'టెస్ట్' పై అందరి దృష్టి ఉంది. ఈ సినిమాలో హీరోయిన్స్‌గా నయనతార, మీరా జాస్మిన్ నటించడం విశేషం. ఈ అరుదైన కలయికలో రూపొందిన 'టెస్ట్' ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. ఎస్ శశికాంత్ దర్శకత్వంలో రూపొందిన ఈ స్పోర్ట్స్ డ్రామాపై మొదటి నుంచి తమిళ ప్రేక్షకుల్లో అంచనాలు, ఆసక్తి నెలకొంది. సినిమాను థియేట్రికల్ రిలీజ్ చేయాలని భావించినప్పటికీ కొన్ని కారణాల వల్ల సాధ్యం కాలేదు. భారీ అంచనాల నడుమ రూపొందిన ఈ సినిమాను థియేట్రికల్ రిలీజ్ స్కిప్ చేసి నేరుగా ఓటీటీ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చారు. ప్రముఖ ఓటీటీ నెట్ ఫ్లిక్స్ ఈ భారీ మల్టీస్టారర్ స్పోర్ట్స్ డ్రామాను స్ట్రీమింగ్ చేసింది. సినిమాలో క్రికెట్‌కు సంబంధించిన సన్నివేశాలు క్రికెట్ అభిమానులను అలరిస్తాయని రివ్యూలు వస్తున్నాయి. నయనతార నటించిన సినిమా కావడంతో ఆమె ఫ్యాన్స్ సైతం ఓటీటీ ముందు క్యూ కట్టారు. చెన్నైలో జరిగిన ఒక ఇంటర్నేషనల్ టెస్ట్ క్రికెట్ మ్యాచ్ ముగ్గురు జీవితాలను ఎలాంటి మలుపులు తిప్పింది, ఆ ఆటకి ఆ ముగ్గురికి సంబంధం ఏంటి అనే విషయాలను ఆసక్తికర స్క్రీన్‌ప్లేతో దర్శకుడు శశికాంత్ నడిపిన తీరు బాగుందని కొందరు కామెంట్ చేస్తున్నారు. లేడీ సూపర్ స్టార్ ట్యాగ్ దక్కించుకున్న నయనతార ఈ సినిమాలో నటించడంతో పాటు మాధవన్, సిద్దార్థ్ వంటి ఒకప్పటి స్టార్స్ నటించడంతో టెస్ట్ సినిమా స్థాయి అమాంతం పెరిగింది. ఈ సినిమా డైరెక్ట్ ఓటీటీ స్ట్రీమింగ్ అంటూ ప్రకటించినప్పటి నుంచి ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూశారు. వైనాట్ స్టూడియోస్ బ్యానర్‌పై చక్రవర్తి రామచంద్ర, శశికాంత్ నిర్మించిన ఈ సినిమాలో నాజర్, కాళి వెంకట్, వినయ్ వర్మలు కీలక పాత్రలో నటించారు. శక్తి శ్రీ గోపాలన్ ఈ సినిమాకు సంగీతాన్ని అందించాడు. నయనతార గతంలో నటించిన కొన్ని సినిమాలు కూడా థియేట్రికల్ రిలీజ్ ను స్కిప్ చేసుకుని డైరెక్ట్ ఓటీటీ స్ట్రీమింగ్ అయిన విషయం తెల్సిందే. ఆ సినిమాలకు మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో ఈ సినిమాకు సెంటిమెంట్ వర్కౌట్ అయి మంచి స్పందన వస్తుందని అంతా భావించారు. తమిళ్‌తో పాటు తెలుగు, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో నెట్‌ఫ్లిక్స్ స్ట్రీమింగ్ చేస్తోంది. మరి ఈ మల్టీస్టారర్ స్పోర్ట్స్ డ్రామాను నెట్‌ఫ్లిక్స్‌లో మీరు చూశారా? లేదా చూడబోతున్నారా?

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620